


వేదాంగాలు
వ్యాకరణం
ఆంధ్ర శబ్ద తత్వము-2



సదాశివ సమారంభాం
గురు దక్షిణామూర్తి
గురు వేదవ్యాస మహర్షి
గురు శుక మహర్షి
గురు నారద మహర్షి
గురు వాల్మీకి మహర్షి
గురు శ్రీకృష్ణ
శంకరాచార్య మధ్యమాం
గురు దత్తాత్రేయ
గురు బాబాజీ
గురు గౌతమ బుద్ధ
గురు ఆదిశంకరాచార్య
గురు రామానుజాచార్యులు
గురు జ్ఞానేశ్వర్
గురు రవిదాస్
గురు కబీర్ దాస్
గురు చైతన్య మహా ప్రభువు
గురు నానక్
గురు రాఘవేంద్ర స్వామి
గురు వీరబ్రహ్మేంద్ర స్వామి
యోగి వేమన
అస్మదాచార్య పర్యంతాం
గురు త్రైలింగ స్వామి
గురు లాహిరి మహాశయ
గురు రామకృష్ణ పరమహంస, అమ్మ శారదాదేవి
గురు వివేకానంద
గురు సాయి బాబా
గురు అరబిందో
గురు రమణ మహర్షి
గురు యోగానంద
గురు భక్తివేదాంత ప్రభుపాద
గురు మళయాళస్వామి
గురు విద్యాప్రకాశానందగిరి
గురు చంద్రశేఖర పరమాచార్య
వందే గురుపరంపరాం..

నన్ను "నేను" తెలుసుకోవటానికి

నన్ను "నేను" మార్చుకోవటానికి

"నేను" గా ఉండటానికి

మరియు అత్యుత్తమ జీవన విధానానికి

కావలసిన భక్తి,జ్ఞాన,కర్మ,ధర్మ సమాచారం ఒకేచోట తెలుగులో ఉచితంగా!

సాధారణంగా వేదాంతం తెలుసుకోవాలనే కోరిక వుంటుంది, కాని గ్రంధాలు అందుబాటులో లేవు. ఇంకొకరి దగ్గర గ్రంధాలు వుంటాయి, కాని జిజ్ఞాసువులకి ఎక్కడ ఉన్నవో తెలియదు. అలాగే కొన్ని లైబ్రరీ లో కొన్ని రకాల పుస్తకాలు మాత్రమే లభ్యం అవుతున్నాయి, అంతేగాక విలువైన గ్రంధాలు సరైన సంరక్షణ లేక కనుమరుగైపోతున్నాయి, కనుక మన అందరి కోసం భారత ప్రభుత్వం పురాతన ఆధ్యాత్మిక గ్రంధాలను సంరక్షించే నిమిత్తం ఎంతో శ్రమతో కంప్యూటరీకరణ ద్వారా ఒక చోట చేర్చుతూ ఆన్ లైన్ చేయటం జరిగింది. ఇటువంటి విలువైన జ్ఞాన సంపదను మరింత సులభంగా అందుబాటులోకి తీసుకురావటానికి సాయి రామ్ సేవక బృందం ఉడతా భక్తి గా ఇప్పటివరకి దాదాపు **5000** పుస్తకాలను వివిధ వర్గాలుగా విభజించి PDF(eBOOK) రూపంలో ఆన్ లైన్ లో ఉచితంగా అందించటం జరిగింది. కనుక ప్రతి ఒక్కరు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరు. ఇందుకు సహాయం అందించిన భారత ప్రభుత్వపు వెబ్ సైట్(డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా http://www.new.dli.ernet.in), ఆర్కైవ్ వెబ్ సైట్(https://archive.org), గూగుల్ వెబ్ సైట్(https://www.google.co.in), మైక్రోసాఫ్ట్ వెబ్ సైట్(http://www.microsoft.com) కు మేము ఋణపడివున్నాము.అలాగే ఇటువంటి బృహత్తర కార్యక్రమానికి పెద్ద మొత్తం లో గ్రంధాలను అందించిన తిరుమల తిరుపతి దేవస్థానమునకు కూడా మనం ఋణపడివున్నాము. సాయి రామ్ సేవక బృందం కోరుకొనేది ఒక్కటే, ప్రతి ఇల్లు ఆధ్యాత్మిక జ్ఞాన గ్రంధాలతో నిండిపోవాలన్నదే మా కోరిక.

ఈ గ్రంధాలను ఉచితంగా ఆన్ లైన్ లో చదువుటకు, దిగుమతి(డౌన్లోడ్) చేసుకొనుటకు గల మార్గాలు:

1) భారత ప్రభుత్వపు వెబ్ సైట్: http://www.new.dli.ernet.in లేక http://www.dli.ernet.in
2) సాయి రామ్ వెబ్ సైట్: http://www.sairealattitudemanagement.org
3) సాయి రామ్ గూగుల్ సైట్: https://sites.google.com/site/sairealattitudemanagement
4) ఆర్కైవ్ వెబ్ సైట్: https://archive.org/details/SaiRealAttitudeManagement

ఈ జ్ఞాన యజ్ఞం పై గల సలహాలు,సూచనలకు సేవక బృందాన్ని సంప్రదించుటకు: sairealattitudemgt@gmail.com

సాయి రామ్ భక్తి,జ్ఞాన సమాచారం: https://www.facebook.com/SaiRealAttitudeManagement

సాయి రామ్ భక్తి,జ్ఞాన సంబంద వీడియోలు: https://www.youtube.com/user/sairealattitudemgt

ఈ జ్ఞాన యజ్ఞంలో ప్రతి ఒక్కరు పాల్గొని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని,మీరు సంతృప్తులైతే మరొక సాధకునికి, జిజ్ఞాసువులకు మార్గం చూపించగలరని ఆశిస్తున్నాము. మీరు చదువుకోవటంలో ఏమైనా ఇబ్బంది కలిగితే సేవక బృందంను సంప్రదించగలరు. ఒకవేళ మా సేవలో ఏమైన పొరపాటు వస్తే మన్నించగలరు.

ఈ గ్రంధపు భారత ప్రభుత్వ డిజిటల్ లైబ్రరీ గుర్తింపు సంఖ్య: 5010010086085


గమనిక: భక్తి,జ్ఞాన ప్రచారార్ధం **ఉచితంగా eBook** రూపంలో భారత ప్రభుత్వపు సహాయంతో ఇవ్వడం జరిగింది. ఈ గ్రంధముపై వ్యాపార,ముద్రణ హక్కులు రచయిత,పబ్లిషర్స్ కి గలవు, కనుక వారిని సంప్రదించగలరని మనవి చేసుకొంటున్నాము.

Sai**R**eal**A**ttitude**M**anagement(SAI RAM) - సాయి నిజ వ్యక్తిత్వ నిర్వహణ(సాయి రామ్)

* సర్వం శ్రీ సాయినాధ పాద సమర్పణమస్తు *

భారత ప్రభుత్వపు వెబ్ సైట్ - డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా

http://www.new.dli.ernet.in



అతి విశిష్టం ఈ దానం!

స్వామి వివేకానంద

"దానాలలోకెల్లా ఆధ్యాత్మిక విద్యాదానం చాలా శ్రేష్ఠమైంది! దాని తరువాతిది లౌకిక జ్ఞానదానం, ప్రాణదానం, అన్నదానం" అని వ్యాసమహర్షి చెప్పారు.

మన ఆధ్యాత్మిక జ్ఞానం భారతదేశ హద్దులలో నిలిచి పోకూడదు. లోకమంతటినీ ఆవరించాలి! ఇలా లోకవ్యాప్తమైన ధర్మప్రచారాన్ని మన పూర్వులు చేశారు. హైందవ వేదాంతం ఎన్నడూ ఈ దేశం దాటి పోలేదని చెప్పేవారూ, మతప్రచారార్థం తొలిసారిగా, పరదేశాలకు వెళ్ళిన సన్న్యాసిని నేనే అని చెప్పేవారూ, తమ జాతిచరిత్ర నెరుగని వారే! ఇలాంటి సంఘటనలు ఎన్నోసార్లు జరిగాయి. అవసరమైనప్పుడల్లా, భారతీయ ఆధ్యాత్మిక జ్ఞానప్రవాహం వెల్లువలా లోకాన్ని ముంచెత్తుతూ వచ్చింది.



రాజకీయ ప్రచారాన్ని రణగొణధ్వనులతో, యోధులతో సాగించవచ్చు. అగ్నిని కురిపించి, కత్తిని ఝళిపించి, లౌకిక జ్ఞానాన్నీ, సంఘనిర్మాణ విజ్ఞానాన్నీ విరివిగా ప్రచారం చేయవచ్చు. కానీ ఆధ్యాత్మిక జ్ఞానదానం కళ్ళకు కనిపించకుండా, చెవులకు వినిపించకుండా కురుస్తూ, రోజా పువ్వుల రాసుల్ని వికసింపజేసే మంచులాగా నిశ్శబ్దంగా జరగవలసి ఉంది. భారతదేశం నిరాడంబరంగా, లోకానికి మళ్ళీ మళ్ళీ చేస్తూ వచ్చిన దానమిదే!

మిత్రులారా! నేను అవలంబించే విధానాన్ని తెలియజేస్తాను వినండి. భారతదేశంలోనూ, ఇతర దేశాల్లోనూ మన పారమార్థిక ధర్మాలను బోధించడానికి తగినవారుగా మన యువకుల్ని తయారు చేయడానికై భారతదేశంలో కొన్ని సంస్థలను నెలకొల్పాలి! ఇప్పుడు మనకు కావలసింది బలిష్ఠులు, జవసంపన్నులు, ఋజువర్తనులు, ఆత్మ విశ్వాసపరులు అయిన యువకులు. అలాంటి వారు నూరుమంది దొరికినా, ప్రపంచం పూర్తిగా పరివర్తన చెందగలుగుతుంది!!

ఇచ్ఛాశక్తి తక్కిన శక్తులన్నిటి కన్నా బలవత్తరమైంది. అది సాక్షాత్తూ భగవంతుని దగ్గరి నుండి వచ్చేదే కాబట్టి దాని ముందు తక్కినదంతా లొంగిపోవలసిందే. నిర్మలం, బలిష్ఠం అయిన 'ఇచ్ఛ' (సంకల్పం) సర్వశక్తిమంతమైంది. దానిలో మీకు విశ్వాసం లేదా? ఉంటే మీ మతంలోని మహోన్నత ధర్మాలను ప్రపంచానికి బోధించడానికై కంకణం కట్టుకోండి. ప్రపంచం ఆ ధర్మాల కోసమై ఎదురుచూస్తోంది. అనేక శతాబ్దాలుగా ప్రజలకు క్షుద్రసిద్ధాంతాలు నేర్పడం జరిగింది. వారు వ్యర్థులని ప్రపంచమంతటా బోధలు జరిగాయి. ఎన్నో శతాబ్దాల నుండి వారు ఈ బోధనల వల్ల భయభ్రాంతులై, పశుప్రాయులైపోతున్నారు. తాము ఆత్మస్వరూపులమనే మాటను వినడానికైనా వారెన్నడూ నోచుకోలేదు. "నీచాతినీచుడిలో కూడా ఆత్మ ఉంది. అది అమృతం, పరమ పవిత్రం, సర్వశక్తిమంతం, సర్వవ్యాపకమైనది" అని వారికి ఆత్మను గురించి చెప్పండి. వారికి ఆత్మవిశ్వాసాన్ని ప్రసాదించండి. ❖

మూలం: శ్రీ రామకృష్ణ ప్రభ - ఫిబ్రవరి 2014

శ్రీ

ఆంధ్ర శబ్దతత్త్వము.

అక్షర ప్రకరణము

——:o:——

వర్ణ సంజ్ఞ.

1. సంస్కృతభాషకు వర్ణంబులు నలువదితొమ్మిది.

అచ్చులు - ౧౬.

అ ఆ ఇ ఈ ఉ ఊ ఋ ౠ ఌ ౡ ఏ ఐ ఓ ఔ అం అః.

అం, అః—వీనియందు అకారము ఉచ్చారణార్థము.

ం అనునది అనుస్వారము, బిందువు;

ః అనునది విసర్గము.

అందు హ్రస్వములు-౫.

అ ఇ ఉ ఋ ఌ.

దీర్ఘములు - ౯.

ఆ ఈ ఊ ౠ ౡ ఏ ఐ ఓ ఔ

* ఇది సంస్కృతమందుఁగూడ వ్యవహారములో లేదు. మంత్రశాస్త్రములందుమాత్రము ఉపయుక్తమయియున్నది.

హల్లులు - ౩౩.

క ఖ గ ఘ ఙ; చ ఛ జ ఝ ఞ; ట ఠ డ ఢ ణ; త థ ద ధ న; ప ఫ బ భ మ; య ర ల వ శ ష స హ.

2. ప్రాకృతమునకు వర్ణములు నలుబది.

అచ్చులు - ౧౦.

అ ఆ ఇ ఈ ఉ ఊ ఏ ఓ అం అః.

హల్లులు - ౩౦.

క ఖ గ ఘ చ ఛ జ ఝ ట ఠ డ ఢ ణ త థ ద ధ న ప ఫ బ భ మ య ర ల వ స హ ళ.

3. ప్రాకృతంబునందు లేని వర్ణంబులు - ౧౦.

ఋ ౠ ఌ ౡ ఐ ఔ ఙ ఞ శ ష.

4. దేశ్యతద్భవరూపమయిన ఆంధ్రమునందు మృష్టాది యాఱు వర్ణంబులు.

అచ్చులు - ౧౪.

అ ఆ ఇ ఈ ఉ ఊ ఎ ఏ ఐ ఒ ఓ ఔ ం ఁ.

హల్లులు - ౨౨.

క గ చ చె జ జె ట డ ణ త ద న ప బ మ య ర ల వ స హ ళ.

5. ఋ ౠ ఌ ౡ ః ఖ ఘ ఙ ఛ ఝ ఞ ఠ ఢ థ ధ ఫ భ శ ష ఇవి తత్సమాన్యదేశ్యంబులంగలసి యాంధ్రంబునం జేరుచున్నవి.

6 కకారము మొదలు మకారమువఱకుంగల వర్ణములు అయిదువర్గములుగా భాగింపఁబడియున్నవి.

వర్గము = సమూహము.

క ఖ గ ఘ ఙ	...	...	క వర్గము.
చ ఛ జ ఝ ఞ	...	...	చ వర్గము.
ట ఠ డ ఢ ణ	...	...	ట వర్గము.
త థ ద ధ న	...	...	త వర్గము.
ప ఫ బ భ మ	...	...	ప వర్గము.
య ర ల వ	...	...	ఇవి అంతస్థములు.
శ ష స హ	...	...	ఇవి ఊష్మములు.

అ ఆ క ఖ గ ఘ ఙ హ	ఏనికి నుత్పత్తిస్థానము కంఠము.		
ఇ ఈ చ ఛ జ ఝ ఞ య శ	,,	,,	తాలువులు.
ఋ ౠ ట ఠ డ ఢ ణ ర ష	,,	,,	మూర్ధము.
ఌ ౡ త థ ద ధ న ల స చె జె	,,	,,	దన్తములు.
ఉ ఊ ప ఫ బ భ మ	,,	,,	ఓష్ఠములు.
ఙ ఞ ణ న మ	,,	,,	నాసిక

ఏ ఐ	వీనికినుత్పత్తిస్థానము		కంఠతాలువు.
ఓ ఔ	,,	,,	కంఠోష్ఠము.
వ	,,	,,	దంతోష్ఠము.
ం ఁ	,,	,,	నాసిక.

వర్ణధర్మము.

7. అనుస్వారము.—హ్రస్వమునకు వెనుక వచ్చెడు పూర్ణానుస్వారము ఖండముగా మాఱును. సంస్కృత పదము నందు పూర్ణము ఖండముకాదు.

ఉ. అడంగు ... అడఁగు.
కడంగు ... కడఁగు.
మడంగు ... మడఁగు.
తొలంగు ... తొలఁగు.

8. దీర్ఘముమీఁద వచ్చెడు అనుస్వారము తఱుచుగా ఖండముగానే యుండును.

ఉ. వాఁడు ... (అవండు). ఇచ్చట పదాదియందుండు అకారము వకారమునకు వెనుకనుండు అకారస్థానములోఁ ఆదేశముగావచ్చి ఆకారము కాఁగా, వాండు అని సిద్ధించును. ఈవిధిచే వాఁడు అనియగును.

వీఁడు ... అ. ఇవన్=వీండు=వీఁడు.
వేఁడు ... అ. ఎవన్=ఎవండు=వేండు=వేఁడు.
పూఁట ... అ. పొఱుదు=పూండు=పూఁట.

పూఁబోఁడి=పూవునుపోలినది=పూన్‌పోనిది=పూన్‌పోన్‌ది. లివర్ణలోపము. నకారములతోఁజేరిన అచ్చులకు లోపము. వులోపము. రెండునకారములకును అర్ధానుస్వారాదేశము. దకారమునకు డకారాదేశము. పకారమునకు బత్వము.

9. బిందువు తత్సమవ్యతిరిక్తములయిన యాంధ్రశబ్దములయందుఁ బరుషసరళంబులకు ముందుగా నుండుఁగాని తక్కిన వర్ణంబులకు ముందుగా నుండదు.

తెండు తేరుండు.
రండు ర్వా+ఉండు=ర్వండు, రేఫకు పరమయిన ఆకారమునకును దానికి పరమయిన ఉకారమునకును అకారాదేశము, ధాత్వాది వకారమునకు లోపము.
పొండు= పో+ఉండు.
రెండు= అ. ఇరండు.

కొంగు, వంగు, గంటు, గండి, వండు, ఇందు, కంప,
క్రంగు, కొంచెము, తంట, గుండు, వంత, ఎందు, చెంప,
కుంగు, కంచము, పంట, చెండు, సంత, మందు, కంబు,
బ్రుంగు, అంటు, ఉండు, మండు, అందు, సందు, చెంబు.

10. పదాదిలఘువుకు పరమైన అనుస్వారమునకు ఖండాదేశమురాదు. ఇంకాదులయందు మాత్రము పాక్షికముగా వచ్చును.

ఉ. ఇంక, ఇఁక	...	ఇని + కాఁ.
అఁట, అంట	...	అంటారు. అంత్యవర్ణలోపము. ఆకారమునకు హ్రాస్వము.
చుండు, చుఁడు	...	చూదుండు అనుదానికి పాక్షికమైన సంక్షిప్తరూపములు. (క్రియా. ౪౭ పుట చూ.)

11. పదాంతమునందుండు నకారము ఇకారోకారములతోఁ జేరివచ్చును. ఆ ఇకారోకారములు సంధియందు పాక్షికముగను గుర్వక్షరముతో ముగియుపద్యముతుదను లోపించును.

ఉ. వచ్చెను+కృష్ణుఁడు=వచ్చెను గృష్ణుఁడు - వచ్చెన్గృష్ణుఁడు.
వాఁడు వచ్చెను- వచ్చెఁ - వచ్చె.

ఉ. 'మఱివకనుష్ఠించునది సమంజసబుద్ధిన్':—భారతము.

12. అర్ధానుస్వారము తఱుచుగా లోపించిన హల్లునకు మాఱుగా వచ్చును.

ఉ. దాఁటు	అ.	తాండు(లుప్తాక్షరముఅనుస్వారము).
ఈఁదు	,,	నీందు.
తోఁడు	,,	తోండు.

దాఁగు	అ.	తంగు.
అడఁగు	,,	అడంగు.
తెలుఁగు	,,	తెలుంగు.
పరఁగు	,,	పఱంగు.
మ్రోఁగు	,,	ముఱంగు.
ఏఁవు	,,	ఎఱుంబు (ఉకారలోపము).
మూఁడు	,,	మూన్ఱు నకారలోపము, దకారమునకు డత్వము.
ఎఱఁగు	,,	ఇఱంగు.
దాఁక(తాఁక)	,,	తన్నైక్కుమ్, క. తనక, తె. తనుక, దనుక, దాఁక, తకారమునకు దత్వము.
ఈఁక	,,	ఇఱక్కై (ఱకారలోపము), ఇకారమునకు దీర్ఘము.
మోఁకాలు	,,	ముఱంగాల్, క. మొణగాలు; ణకారలోపము, పూర్వాచ్చునకు దీర్ఘము.
వేఁత		వేయు+త.
మేఁత		మేయు+త.

ఇట్లు యుకారాంతధాతువులకు భావార్థక ప్రత్యయమయిన తకారము పరముకాఁగా, యు లోపమును దానిచోట నర్ధానుస్వారమును అగును.

కొన్ని పదంబులలో కారణము లేకయే అదివచ్చును.

ఉ. పోఁక	సం.	పూగ.
ఏఁడికోల	,,	ఈషా.

ఎలుఁగు	అ.	ఎణ్గు.
(ఒసఁగు)	,,	ఉదవు.
పీఁట	సం.	పీఠమ్.
తోఁక	అ.	తోకై
పులుఁగులు	,,	పుళ్గళ్
వాఁడి	,,	వడి.

కొన్ని పదంబులలో నుండవలసినది లుప్తమయియున్నది.

ఉ. ఎలదోఁట. అర. ఇళన్‌దోట్టమ్.

ఇళన్ అనుపదముయొక్క తుది నకారస్థానములో నర్ధానుస్వార ముండవలయు.

ఆకు ,, అడగు = పత్రము.

ఈ పదమునందు డకారమునకు లోపమును పూర్వస్వరమునకు దీర్ఘాదేశమును రాఁగా ఆకు అను పదమువచ్చినది. లోపించిన డకారస్థానమునందు అర్ధానుస్వార ముండవలయు.

ఈ విషయమును సవిస్తరముగా అర్ధానుస్వారతత్త్వము అను గ్రంథమునందు చూడుము.

13. రేఫములు రెండువిధములు; లఘువు (ర), అలఘువు (ఱ) అని. అలఘురేఫమునకు శకటరేఫమనియు పేరు.

శకటరేఫము ద్రావిడభాషయందేగాని సంస్కృతమందు రాదు. ఇది తఱుచుగా ఏ ద్రవిడపదంబులందుండునో ఆపదంబులందే తెలుఁగునను వచ్చును.

అక్షరప్రకరణము.

తె.	అ.	తె.	అ.
ఉ. వేఱు	,వేఱు.	మాఱు	మాఱు.
చిఱు	శిఱు.	కొఱ = కొఱ్ఱైను	కుఱై.
ఱెక్క, ఎఱక	ఇఱక్కై.	ఒఱ =	ఉఱై.
చెఱ	శిఱై.	మఱచు	మఱై.
ఎఱచి = మాంసము	ఇఱైచ్చి.	ఉఱిది = బిగి	ఉఱుది.
ఏఱు	ఆఱు.	ఆఱు	ఆఱు-సంఖ్య.
తెఱచు	తిఱ.	అఱచు	అఱై.

14. కొన్ని ద్రవిడపదంబులందలి సాధారణ రేఫమునకు మాఱుగాఁ దెనుఁగుపదంబులందు శకటరేఫమువచ్చును.

తె.		అ.	
ఉ. వఱ (చేయువఱకు)	...	వరై.	
తెఱవ	...	తెరివై.	స్త్రీ.
తీఱు	...	తీర్, ముగియు.	
ఎఱుపు	...	ఎరువై, రక్తము.	
తఱియు	...	తరి, అతిక్రమించు.	త్యా.
తేఱు	...	తేరు.	

15. హల్లుతోఁ జేరునపుడు శకటరేఫము లఘువగును.

ఉ. అఱుచు	...	ఆర్చు.
మాఱుచు	...	మార్చు.
కూఱుచు	...	కూర్చు
పాఱుచు	...	పార్చు
తేఱుచు	...	తేర్చు.

16. శకటరేఫము కొన్నిచోట్ల డకారమున కాదేశము గాను వచ్చును.

ఉ. పఱచు	...	పఱుచు, పదుధాతువునకు ప్రే. రూపము.
చెఱచు	...	చెఱుచు, చెదుధాతువునకు ప్రే. రూపము.
కఱచు	...	అ. కడి, అచు ప్రత్యయము పరము కాఁగా కడచు అనివచ్చి కఱచు అయినది.

17. శకటరేఫము రేఫలకారములకు ఆదేశముగను వచ్చును.

ఉ. చూపఱు	...	చూపు+వారలు=చూపరులు=చూపర్లు=చూపఱు.
పగఱు	అ.	పగైవర్+ఉలు=పగవర్లు=పగఱు.
విటకాఱు	తె.	విటకారులు = విటకార్లు= విటకాఱు.
అందఱు	అ.	అనైవర్ +ఉలు=అందర్లు=అందఱు.
ఇందఱు	,,	ఇనైవర్ + ఉలు=ఇందర్లు=ఇందఱు.
ఎందఱు	,,	ఎనైవర్+ ఉలు = ఎందర్లు=ఎందఱు.

ఈపదంబులందు ఱుకారము బహువచన ప్రత్యయమయిన రకార లకార స్థానమందు వచ్చుటచేత ఱుకారాంత బహువచనములకు తృతీయాదివిభక్తి ప్రత్యయములు పరంబగుచో అకారము ప్రత్యయముగా వచ్చునట్లు వీనికిని వచ్చును.

ఉ. అందఱచేతఁ, ఇందఱచేతఁ, ఎందఱచేతఁ.

18. లఘు రేఫమునకు ద్విత్వంబులేదు; శకటరేఫమునకుఁ గలదు.

ఉ. అఱ్ఱు, మిఱ్ఱు, కఱ్ఱు, కఱ్ఱ, గుఱ్ఱము.

19. టకారంబునకు ద్విత్వమువచ్చెడు కొన్ని పదంబులందు ఆ టకారద్వయమునకు ఱకారద్వయంబాదేశంబగును.

	తె.		అ.		సం.
ఉ.	కఱ్ఱ	...	కట్టె	...	కాష్ఠా.
	మిఱ్ఱు, మిట్ట		మేడు.		

20. చిఱు కుఱు మొదలయిన పదములలో ఱ కారము యొక్క ద్విత్వమునకు ట కారద్విత్వమగు.

	తె.	అ.
ఉ.	చిట్టెలుక, చిఱు+ఎలుక.	శిఱ్ఱెలి.
	కుట్టుసురు, కుఱు+ఉసురు.	కుఱ్ఱుయిర్.

21. లఘు శకటరేఫములచే పదములు వేఱయి అర్థభేదము నిచ్చును.

ఉ. అరు = నిండు.		అఱు = సంఖ్య.

అర = సగము.		అఱ = గది.

నీరు = జలము.	నీఱు = భస్మము. (అ. నీఱు)
పెరుగు = వర్ధిల్లు, దధి	పెఱుగు = ఉద్యమించు.
పెర = తేనెతెట్టె.	పెఱ = అన్యము.
తరి = మథనము.	తఱి = సమయము.
తేరు = రథము.	తేఱు = తేటయగు. (అ. లేఱు)
ఏరు = నాఁగలి.	ఏఱు = నది.
కర = గట్టు.	కఱ = మాలిన్యము.

22. ద డ లకుఁ గొన్ని పదంబులందు మార్పు అగును.

ఉ. దక్కు	డక్కు.	దిగు	డిగు.
దగ్గఱు	డగ్గఱు	దాఁగు	డాఁగు.
దెందము	డెందము.	దాపల	డాపల.

23. డ ణ లకుఁ గొన్ని పదములయందు మార్పు అగును.

ఉ. అడఁగు	అణఁగు.
పోఁడి, పోలినది, * పోనిది	పోణి.
తడగము	తణగము.
వడఁకు	వణఁకు.

24. అపదాద్యములయిన గ వ లకు వినిమయంబగును.

ఉ. వేవురు ... వేగురు.

పలువురు ... పలుగురు.

---

* పూఁబోఁడి చూడుము; పుట ౫౯.

ఇరువురు	...	ఇరుగురు.
తోవ	...	తోగ.
పవలు	...	పగలు.
మూవురు	...	మూగురు.
నలువురు	...	నలుగురు.
ఏవురు	...	ఏగురు.
ఆఱువురు	...	ఆఱుగురు.
పరుగు	...	పరువు.
పగడము	...	పవడము.
పగలుట	...	పవలుట.
నగుఁబాటు.	...	నవుఁబాటు.
తగులాట	...	తవులాట.
త్రాగుట	...	త్రావుట.
ప్రేఁగులు	...	ప్రేవులు.
ప్రోఁగులు	...	ప్రోవులు.
సోగ	...	సోవ.
ఇగము	...	ఇవము, సం. హిమము.
అవు	...	అగు.
ఇగురాకు	...	ఇవురాకు.
ఈఁగి	...	ఈవి.
చేగ	...	చేవ.
తీఁగియ	...	తీవియ.
తిగుచు	...	తివుచు.

25. శకారము ఇప్పటిగ్రామ్య భాషలలోనుండినను లాక్షణిక భాషలోలేదు.

ఉ. చేశెను	చేశిన	శానా.
వేశెను	వేశిన	దిరిశెనము.
కోశెను	కోశిన	అగిశ.

లాక్షణిక భాషయందు శకారంబునకు సత్వంబగు.

ఉ. చేసిన, చేసెను, చేసిరి, గరిసె, దిరిసెనము.

ప్రాచీనకాలమున నాంధ్రభాషయందు శకారము ఉపయుక్తమయి యుండినను లాక్షణికులు దానిని గ్రహింపమిచేత నది గ్రామ్యంబునందే యున్నది.

26. శకారము జకారమగును.

తె.	అ.	తె.	అ.
జేన	శాణ్.	జుట్టనవ్రేలు	శుట్టువిరల్.
జీడి	శేరాన్.	జెఱ్ఱి	శారై ప్పాంబు.
జోలి	శోల్.	జెంద్రము	శిందల్.

27. ణకారము న్నకారమగును.

తె.	అ.	తె.	అ.
కన్ను	కణ్.	జేన	శాణ్, కొలంత.
కను	కాణ్.	గానిగ	కాణమ్.
మన్ను	మణ్.	ఎన్ను	ఎణ్.

మిన్ను	విణ్.	పూను	పూణ్.
గోనె	కోణి.	దోని	దోణి.

28. కకారము గకారమగును.

తె.	అ.	తె.	అ.
గనిమ	కణవాయ్.	గొయ్యి	కుఴి.
గిన్నె	కిణ్ణమ్.	గేదె	కిడా.
గిల్లు	కిళ్.	గుచ్చు	కో.
గీయు	కీఱు.	గోవణము	కోవణము.
గీటు	కీఱ్ఱు.	గొండ్లి	కునియల్.
గట్టు	కరై.	గుఴి	కుఴి.

29. పకారము బకారమగును.

తె.	అ.	తె.	అ.
బదుకు ...	పిఴై.	బీద ...	పేదై.
బుగ్గ ...	పోగ్గై.	బొక్క ...	పుఴై.
బోలు ...	పోళ్ళర్.	బొంతకాకి	పోత్తు.

30. తకారము దకారమగును.

తె.	అ.	తె.	అ.
దప్పము ...	తడిప్పమ్.	దూయు ...	తూవు.
దబ్బర ..	తబు, తప్పు.	దోవ, త్రోవ	తుఱై.
దాఁక ...	తనైక్కుమ్.	దారువు ...	తురవు.
దాఁటు ...	తాణ్డు.	దక్కు ...	తంగు.
దిద్దు. ...	తిరుత్తు.	దోఁటి ...	తురడు.

31. తకారము టకారమగును.

తె.		అ.	తె.		అ.
టేకు	...	తేకు.	టెంకాయ	...	తేంగాయ్.

32. ళకారము లకారమగును.

తె.		అ.	త.		అ.
పిల్ల	...	పిళ్ళై.	కల్లు	...	కళ్.
కొల్ల	...	కొళ్ళై.	పులుఁగులు	...	పుళ్గళ్.
పల్లము	...	పళ్ళమ్.	ఉల్లము	...	ఉళ్ళమ్.
వెలి, వెండి	...	వెళ్.	కల్ల	...	కళ్ళము.

33. ఴకారము యకారమగును.

పొయ్యి	...	పుఴై.
గొయ్యి	...	కుఴి.
నూయి	...	నుఴై.

రకారమగును.

తె.		అ.	తె.		అ.
పురుగు	...	పుఴు.	మోకాలు	...	ముఴంకాల్
క్రిఁదొడ	...	కీఴ్ తొడై.	పరఁగు	...	పఴంగు.
ప్రాఁగెంపు	...	పఴంగెంపు.	మ్రోఁగు	...	ముఴంగు.

డకారమగును.

తె.		అ.	తె.		అ.
కడుగు	...	కఴువు.	అడుగు	...	అఴై, పిలు.

తె.		అ.	తె.		అ.
పిండు	...	పిటి.	పగడము	...	పవటమ్.
పాదు	...	పాట్.	కూడు	...	కూల్.

* 34. ్యకారము కొన్నిపదములమధ్యమున సకార మగును.

తె.		అ.
ఉసురు	...	ఉయిర్.
పసిండి పయిండి పైండి	...	అ. పైం=పైన్+ఇ=పైండి=పయిండి. అనుస్వారమునకు న-కారాదేశము, ఇకారము అంత ప్రత్యయము, అనుస్వారమునకును ఇ ప్రత్యయమునకును నడుమ డ కారాగమము. ఐకారస్థానములో అయి వచ్చినది.

35. కొన్నిపదములయంతమున నకారమునకు ఇ ఉ ప్రత్యయము పరమగుచో డకార మాగమముగ వచ్చును.

వాఁడు	అ.	అవన్. అవన్ + ఉ = అవన్ + డ్ + ఉ = అవండు = వాఁడు. ఇట్లు
వీఁడు	అ.	ఇవన్ ఇవండు
ఎవండు వేఁడు	,,	ఎవన్ వేండు.
ఆతండు	,,	అవన్.
ఈతండు	,,	ఇవన్.

వేఁడి	అ.	వెం, వెన్+ఇ, వెన్+డ్+ఇ = వెండి = వేఁడి. వెండిలోని ఎత్వమునకు దీర్ఘము రాఁగా అర్ధానుస్వారము పూర్ణానుస్వారమునకు వచ్చెను.
మామిడి	,,	మావిన్ ఁ. మావిన, మావిన్+ఇ = మామిన్+డ్+ఇ = మామిడి, మావిడి. వేఁడిశబ్దమువలెనె వచ్చినది. మావిన్ అనుదాని వకారమునకు పాటికముగ మత్వము.
పైఁడి పయిఁడి	అ.	పైం; 36-వ విధిఁజూడుము.

36. పదాంతమున మకారపూర్వక మయిన బకారము లోపించును.

తె.		అ.
నోము	...	నోమ్బు.
పాము	...	పామ్బు.
ప్రేము	...	పెరమ్బు.
తూము	...	తూమ్బు.
వేము	...	వెమ్బు.
నుసుము(సూక్ష్మమశకము)	...	నుళమ్బు.

37. కొన్నిపదములలో దకారమునకు జకారము అగును. ౧౩-౨.

ఉ. జూదము	...	చూజము.
అవుదు	...	అవుజు.

జవాది ... జవాది
బొద్దు ... బొజ్జు.
విరవాది ... విరవాజి.

38. కలిక్యాదుల మధ్యాచ్చునకు లోపము పాక్షికముగ నగును. ౧౩౧.

ఉ. కలికి ... కల్కి.
ములికి ... ముల్కి
పొలఁతి ... పొల్తి.
బుడిపి ... బుడ్పి.
ఉనికి ... ఉన్కి.

39. ఆంధ్రపదంబుల మధ్యంబుననుండు న, డ, ర, ల, లయుత్వంబునకు లోపంబు బహుళంబు. ౧౩౧.

ఉ. కినుక ... కిన్క.
కానుక ... కాన్క.
గాడుపు ... గాడ్పు.
చేరుచు ... చేర్చు.
తూలుచు ... తూల్చు.

40. అబ్బురాదులయందు ఉత్వలోపంబు బహుళంబు.

ఉ. అబ్బురము ... అబ్రము.
కప్పురము ... కప్రము.
అప్పుడు ... అప్డు.
ఇప్పుడు ... ఇప్డు.

ఎప్పుడు ... ఎప్డు.
చప్పుడు ... చప్డు.
నెత్తురు ... నెత్రు.
అటులు ... అట్లు.
ఇటులు ... ఇట్లు.
ఎటులు ... ఎట్లు.

41 కొన్ని పదంబులందు ద్వితీయాక్షర దీర్ఘంబునకు హ్రస్వంబు విభాషనగు.

ఉ. ఆరాటము ... ఆరటము.
అంకాపాంకములు ... అంకపాంకములు.
కొమారుఁడు ... కొమరుఁడు.

42. నామాంతంబునందలి ఇయకు ఎకారాదేశంబగు.

ఉ. కన్నియ ... కన్నె.
జన్నియ ... జన్నె.
వన్నియ ... వన్నె.
కొంచియము ... కొంచెము.
కొండియము ... కొండెము

సందియము, కాటియ మొదలయిన శబ్దంబులయందు లేదు. ముత్తియము మొదలగువానికి పాక్షికంబుగ ఇకార లోపంబు.

ఉ. ముత్తియము ముత్తెము ముత్యము.
పల్లియము పల్లెము పళ్యము.
వీడియము వీడెము వీడ్యము.

43. కొన్ని పదములందు యకారమునకు దకారాదేశంబగు.

ఉ. బల్లిదుండు / బలియుఁడు	...	అ. వలియన్.
బెట్టిదుండు	...	బెట్టియుండు, బెట్టు గౌరవము, ఉద్ధతి.
బెడిదుండు	...	బెడియుండు, బెడి, బెడిదము.

బల్లిదుఁడు అను శబ్దమునకు అ. వల్లవన్ అనుదానిని మూలపదముగా పెట్టుకొని వకారమునకు బకారాదేశము వచ్చినదని యుఁ జెప్పవచ్చును.

44. కొన్ని పదములందు వకారమునకు తకారాదేశంబగు.

తె.		అ.
పగతుండు	...	పగైవన్, పగవుండు.
కమ్మవిల్తుండు	...	కరుంబువిల్లవన్, విల్లువుండు.
మార్తుండు	...	మారువన్, మారువుండు.

45. కొన్ని పదంబులందు ఛకారమునకు కకారమగు.

తె.		అ.
ఉ. కెందామర	...	శెందామరై
కినియు	...	శిన.

46. కొన్ని పదంబులందు క్రకారమునకు చకారమగు.

ఉ. చులక	...	కుఱు.
చెడు	...	కెడు.

చినుగు ... కిటి.

చీలు ... కీళ్.

47. ణకార లకారములకును ణకార రేఫములకును నకార రేఫములకును మధ్యమున డకారము పుట్టును.

		తె.		అ.
ఉ.		తాండ్ర	...	తాణ్రి
	(ణ+ల)	గొండ్లి	...	కన్న. కుణియల్. కునియల్ = కున్లి = కుండ్లి = గొండ్లి.
	(ణ+ల)	గాండ్లవారు	...	గాణముల వారు = గాణాల వారు. గాండ్లవారు = కాకు గత్వము.
	(ణ+ల)	పెండ్లి	...	పెణ్ణిల్ = పెణ్ 'పడుచు' ఇల్ 'ఇల్లు'.
		పెండ్లాము	...	పెణ్ణిలమ్, పెణ్, 'పడుచు' ఇల్లమ్ 'ఇల్లు'.
	(ణ+ర)	జేండ్రవారు	...	శేణియరవరు = శేణ్రువారు = జేండ్రవారు సం. శ్రేణి, శిల్పులపంక్తి.
	(న+ర)	వాండ్రు	...	వారలు = వాన్రు = వాండ్రు, రేఫమునకు నత్వము లకారమునకు రేఫము.
	(న+ర)	పండ్రెండు	...	పది + రెండు = పన్ + రెండు = పండ్రెండు. పదియొక్క ఇకారమునకు లోపము దకారమునకు నత్వము..

48. అంటారు పదముయొక్క వికృతియయిన అంట అనుపదమునందును, అటు, ఇటు, ఎటు అను సర్వనామవిశేషణమందును గ్రామ్యభాషలో టకారమునకు షత్వము అగును.

ఉ. వచ్చినారష, పోయినారష, అషువంటి, ఇషువంటి, ఎషువంటి.

49. రేఫము పరముగాఁగల పదాది వకారమునకు లోపంబు బహుళంబుగ నగు.

ఉ.	రా - వ్రా	అ. వర్ + ఆ
	రమ్ము - వ్రమ్ము	అ. వారుమ్ + ఉ.
	రాక - వ్రాక	అ. వరుకై.
	ఱాయి	అ. వఱై (పర్వతము); దీనికి ఇ ప్రత్యయముచేరగా, వ్రాయి అనివచ్చును. వకారలోపముచేత రాయి అని సిద్ధించును. లఘురేఫమునకు ఱాదేశంబు.
	రేపల్లె	వ్రేపల్లె.

50. ఞ య ళ ఈ వర్ణములును యకారమును ఉ ఊ ఒ ఓ ఔ ఈ అచ్చులతోఁజేరిన వకారమును దేశ్య తద్భవ పదంబులందు మొదట రావు.

———:0:———

వర్ణసమీకరణము.

51. పదంబులయందుండెడి ఒకయక్షరము మఱియొకదాని స్వరూపమునుగాని సమాన రూపమునుగాని, పొందుట.

ఉ. అడుగు+ఇ = అడిగి. అడుగుధాతునకు భూతార్థక క్రియా విశేషణ ప్రత్యయమయిన ఇ

చేర్పఁగా డుకారమునకుముందు ఉత్తునకు ఇకారము.

కలిమి + ఉలు = కలుములు. కలిమి శబ్దమునకు బహువచన ప్రత్యయమైన ఉలు చేర్పఁగా మకారమునకు ముందుండు ఇకారమునకు ఉకారము.

పదుగురు = పది + వారు = పదువురు } పది శబ్దముయొక్క తుది ఇకారమును వారుప్రత్యయము నందుండు ఆకారమును అంతోకారమును బట్టి ఉత్వంబుఁ బొందెను.

చేసితివి = చేసిన + ఈవు = చేసినీవు = చేసినివి = చేసితివి. ఈవు ప్రత్యయముయొక్క ఉకారము ముందఱనుండెడు ఇకారమును బట్టి ఇత్వమును బొందెను. నకారమునకు తకారము. క్రియాప్రకరణమున ౩౬ వ పుట చూడుము.

చేసితిరి = చేసిన + ఈరు = చేసినీరు = చేసినిరు = చేసితిరి. ఈరు ప్రత్యయము యొక్క ఉత్తునకిత్వము.

చేసితిమి = చేసిన + ఏము = చేసితేము = చేసితిము = చేసితిమి. ఏము ప్రత్యయముయొక్క ఉత్తునకిత్వంబు.

చేయుదును = చేయువ + ఏను = చేయుదేను = చేయుదును. ఏను ప్రత్యయముయొక్క ఉకారమును బట్టి ఏకారమునకు ఉత్వము.

చేయుదుము = చేయువ + ఏము = చేయుదెము = చేయుదుము. పై దానిని చూడుము. ఈప్రక్రియ

తెనుఁగునందు నామములయం
దును, క్రియలయందును మెండు
గా వచ్చును.

భూతార్థకమయినది ఇత్ ఆగమము. దీని తకారమునకు చేసిన, చేసినాడు అనుక్రియలలో నత్వము. చేసితివి మొదలయిన మధ్యమోత్తమపురుషంబులలోని నాల్గురూపముల యందు ఇతాగమముయొక్క తకారము మాఱకయుండును.

—:0:—

వర్ణవిభేదనము.

52. ఒకవర్ణము ఒకపదంబునందు రెండుసార్లువచ్చిన యెడల నొకదానిని మార్చుట.

ఉ. బాలు + ఉలు = బాలురు.

ఉలు ప్రత్యయముయొక్క లకారము రేఫమయ్యెను.

అర్థించు + ఇంచు = అర్థింపించు.
వచించు + ఇంచు = వచింపించు.

రెండు ఇంచుప్రత్యయములు వచ్చుటచేత చకారద్వయము ఒకపదమునందు ప్రాప్తముకాఁగా మొదటి యించుప్రత్యయము యొక్క చకారము పకారముగా మార్పఁబడినది.

—:0:—

పదప్రకరణము.

53. తెలుఁగు పదములు అజంతములుగానే యుండును. పదాంతములందు హల్లులు వచ్చినయెడల వానికి అచ్చులు చేర్పఁబడును.

	తె.	అ.	తె.	అ.
ఉ.	తేరు	తేర్.	ఎవరు	ఎవర్.
	వేరు	వేర్.	నేను	నాన్.
	నీరు	నీర్.	తాను	తాన్.
	కొను	కొళ్.	రోలు	ఉరల్
	కను	కాణ్.	చెవులు	శెవల్.
	తిను	తిన్.	ఎదురు	ఎదిర్.
	చెల్లు	శెల్.	విల్లు	విల్.
	వారు	అవర్.	కల్లు	కళ్.
	వీరు	ఇవర్.	నార	నార్.

కావ్యములయందు పాదాంతంబునందును సంధియందును అసంయుక్తనకారలకార రేఫములకు పరమయిన ఉకారమునకు పాక్షికముగా లోపము.

ఉ. కురుల్ విరిసి. చదువుల్ పడసెన్. ప్రానుపడె. వత్తురువారు.
కురులువిరిసి. చదువులు పడసెన్. ప్రాన్పడె. వత్తుర్వారు.

54. యకారాంత నామపదమునకు అంతమందు అకారేకారములు వచ్చును.

త.	అ.
ఉ. క్షాయ	కాయ్.
వాయి	వాయ్.
నేయి / నెయ్యి	నెయ్.

55. పదాంతమునందుండు ప్రత్యయములకు సముచ్చయార్థకమయిన ఉన్, ఇన్ ప్రత్యయములును అవధారణార్థకమయిన అకారమును నిరర్థకముగా వచ్చును.

ఉ. రామునకున్ / రామునకు	కు + ఉన్ = కున్.
రామునికిన్ / రామునికి	కి + ఇన్ = కిన్.
చేయక	చేయచు + అ.

చేయుచు అను వర్తమానార్థక క్రియావిశేషణమునకు ఎదురయిన వ్యతిరేక క్రియావిశేషణము చేయచు అనియుండవలయు. దానికితుదిని అప్రత్యయము చేరఁగా చేయచ అని మాఱును. చకారమునకు కత్వమురాగా చేయక అనురూపము సిద్ధించును. అరవమునందు శెయ్దు అనుదానికి వ్యతిరేకరూపము శెయ్యాదు అని ఉకారాంతముగానుండును. చేయచు అనుశబ్దమునకు అంతమున అకారమువచ్చినట్లు కన్నడమునందు గెయ్యదుశబ్దమునకు ఎకారము అంతప్రత్యయమురాఁగా గెయ్యదె అని అగును.

చేయక, శెయ్యాదు, గెయ్యదె.

56. 53-వ విధినిబట్టి ధాతువులన్నియు ఉకారాంతము లగును. అట్లు ఉకారము నంతమందు చేర్పఁగా సంధివలన అనేకవర్ణవికారములుగలుగును. వానిని క్రియాప్రకరణములోఁ జూడవచ్చును. కొన్ని యుదాహరణములు ఇక్కడ నియ్యఁబడును.

	తె.	అ.	తె.	అ.
ఉ.	వచ్చు	వా.	మఱచు	మఱి.
	తెచ్చు	తా.	ఈడ్చు	ఇఱు.
	ఇచ్చు	ఈ.	ఏడ్చు	అఱు.
	నొచ్చు	నో.	వుచ్చు	పెఱు.
	నడచు	నడ.	చినుఁగు	కిఱి.
	తెఱచు	తెఱ.	వ్రయ్యు	విరి.
	కడచు	కడ.	గ్రొయ్యు(పల్లమగు)	కుఱి.
	కరఁగు	కరై.	వ్రాయు	వరై.— క్రియా
	మఱఁగు	మఱై.		ప్రకరణము చూడుము.

57. సామాన్యంబుగ ప్రత్యయాంతమునందలి నకారము ద్రుతమని చెప్పఁబడును. (ద్రుతము=కరఁగినది). లోహమువలె కరఁగి వేఱు హల్లులతో సులభముగాఁ జేరుటచేత నా పేరు దానికివచ్చినది. ఈవిషయము సంధిప్రకరణమందుఁ దెలియవచ్చును. ఆ నకారము దానితోఁ జేర్పఁబడెడు అచ్చులతోఁగూడి యుండినను పలుమాఱు లోపించియుండును. పద్యంబులయందు సంధివిధులను అనుసరించి లోపించియు లోపింపకయునుండును. లౌకికవ్యవహారమునందు పలుమాఱు లుప్తమగును.

ఉ. చేత - వలన - చేయఁగా - వలె.

58. నకారము అంతమునఁ గలిగిన పదములు ద్రుత ప్రకృతికములు అనఁబడును.

ఉ. ౧. నామవిభక్తిప్రత్యయములలో

ద్వితీయ.	అన్	లతన్.
	ఇన్	హరిన్.
	ఉన్	శంభున్.
తృతీయ. }	అన్	కంటన్.
సప్తమి. }	అన్	ఇంటన్.

౨. దేశకాలవాచకములయిన యనేక క్రియావిశేషణములు ఈ అన్ ప్రత్యయము అంతమందుఁగలిగిననామములు.

ఉ. చేతన్, చేన్.	చేయి+అన్	ఈ పదము తృతీయా విభక్త్యర్థమునందుఁ బ్రయోగింపఁబడును.
తోడన్, తోన్	తోడు+అన్.	
అంతటన్	అంత.	
ఇంతటన్	ఇంత.	
ఎంతటన్	ఎంత.	
అచ్చోటన్,అచ్చోన్	అచ్చోటు.	
ఇచ్చోటన్,ఇచ్చోన్	ఇచ్చోటు.	
ఎచ్చోటన్,ఎచ్చోన్	ఎచ్చోటు.	
లోనన్,లోన్.	అ. ఉల్లినాల్, ఉల్లాల్.	

ఆవలన్*	ఆవలు.	
ఈవలన్	ఈవలు.	
ఏవలన్	ఏవలు.	
క్రేవలన్	క్రేవలు.	అ. కీట్ పుఱమ్.
వెలుపలన్	వెలుపలు.	
లోపలన్	లోపలు.	
దాపలన్	దాపలు.	
వలపలన్	వలపలు.	
పక్కన్	పక్క	
ముందరన్	ముందరు.	అ. మున్నర్.
ఎదుటన్	ఎదురు.	
కతనన్, కతమునన్	కతము = కారణము.	
ఒద్దన్, వద్దన్	అ. ఉఱియాల్, ఉఱి=సమీపము.	తె. ఒద్ద.
వలనన్	వలను.	
వల్లన్	వలనన్ = వల్నన్, వల్లన్. నలోపము లకారమునకు ద్విత్వము.	
పిమ్మటన్	అ. పిన్బు.	
దెసన్	దెస.	సం. దిశా.
క్రిందన్	క్రిందు.	
మీఁదన్	మీఁదు	
పైనన్	పై+ఇన్+అన్	అ. మేల్, మేలినాల్.

* ఆవలు ఈవలు, ఏవలు క్రేవలు, లోపలు వలుపలు, దాపలు ఈ పదములు, అప్పాల్ ఇప్పాల్, ఎప్పాల్ కీట్ ప్పాల్, ఉళ్ పాల్ వలప్పాల్ ఇడప్పాల్ అను అరవపదములనుండి వచ్చియుండవచ్చును. అట్లు లేని యెడల పాల్ శబ్దస్థానములో పుఱమ్ అనుపదముకలిగిన అప్పుఱము ఇప్పుఱము మొదలయిన పదములనుండి వచ్చియుండవచ్చును.

పైఁ	పైనన్ శబ్దములోని నకారలోపము	
బయలఁ బయటఁ	బయలు.	
తుదఁ	తుద.	
కొనఁ	కొన.	
చివరఁ	చివర.	
కడఁ	కడ.	అ. కడై.
ఎడఁ	ఎడ.	
ఎడలఁ	ఎడను.	
	ఎడను + అన్ = ఎడనఁ. మొదటి నకారమునకు లత్వము. (అందులకు = అందునకు. చూ.)	
ఒకటఁ ఒక్కటఁ	వీనికిఁ బ్రాతిపదికము తెలియలేదు. అన్ ప్రత్యయము వచ్చియుండుట స్పష్టము.	
కుఱఁగేటఁ కుఱంగటఁ	కుఱంగలి.	అ. కుఱుంగల్.
వెంటఁ	వెన్ను + అఁ.	
వెనుకఁ	అ. వెన్. తె. వెన్ను. కుకారముతోఁ జేరిన వెనుశబ్దము ప్రాతిపదికమయి యుండవలెను.	

౩. సముచ్చయార్థకములయిన ఉన్, ఇన్ అవ్యయములు అర్థవిశేషము లేక కు, కి అను చతుర్థీవిభక్తిప్రత్యయములతో పాక్షికముగాఁ జేరును.

ఉ. కు + ఉన్ = కుఁ, కును.
కి + ఇఁ = కిఁ, కిని.

కుఁ రామునకు, రామునకుఁ.

కిఁ హరికి, హరికిఁ.

౪. చతుర్థ్యంతమయిన కొఱ అనుశబ్దము ప్రయోజనార్థమునందు చతుర్థీవిభక్తి ప్రత్యయముగా వచ్చును. దానికిఁ బైఁజెప్పిన విధిచే కొఱకు, కొఱకుఁ అని రెండురూపములు గలవు.

౫. అందు అను సప్తమీవిభక్తిప్రతిరూపక ప్రత్యయమునకు సముచ్చయార్థకమయిన ఉన్ప్రత్యయము పాక్షికముగఁ జేర్పఁబడును.

ఉ. అందు రామునియందు

అందుఁ రామునియందుఁ

౬. ఎల్లఁ. ఎల్ల + అఁ - అ. ఎల్ల + ఉమ్=ఎల్లామ్. ఎల్లశబ్దమునకుఁ బరముగాసముచ్చయార్థకమయిన అన్ అను అవ్యయము రాఁగా ఎల్లఁ అని అయినది, సకలమును అనియర్థము.

క్రియారూపములలో నకారాంతములు.

౭. భూతార్థక ప్రథమోత్తమపురుషముల ఏకవచనము. ... చేసెఁ, చేసితిని, వచ్చెఁ, వచ్చితిని

౮. భవిష్యదర్థక ప్రథమోత్తమపురుషముల ఏకవచనములు. ... వచ్చుఁ, వచ్చెదిఁ

వచ్చెదున్
వత్తును
చేసెదను
చేయుదును.

౯. వర్తమానార్థక నామ విశేషణము. ... వచ్చెడున్
వచ్చెడిన్
చేసెడున్
చేసెడిన్

౧౦. వర్తమానార్థక క్రియావిశేషణము. ... వచ్చుచున్
చేయుచున్

ఉన్ ప్రత్యయము అంతమందు రానియెడల, చేయుచు. వచ్చుచు.

౧౧. ఆనంతర్యార్థక క్రియావిశేషణము. చేయుడున్, అ. శెయ్వాదుమ్. చేయుడు, అ. శెయ్వాదు. 'చేయుట' ఉమ్ అప్యర్థకావ్యయము. చేయుటతోన్ చేసినవెనుక అని యర్థము. (క్రియాప్రకరణము చూడుము.)

౧౨. ఆశీరర్థకము

చేసెడున్	}	అ. శెయ్వాదు
చేసెడిన్	}	
కావుతన్	}	అ. ఆగుదల్
కాతన్	}	

౧౩. తుమున్నర్థక క్రియావిశేషణము...చేయన్ రాన్.

ఇది మొట్టమొదట భావనామము.

రాన్ + తగును = రాఁదగును. వచ్చుటతగును అనియర్థము.

(క్రియా. ౧౦౭ పు. చూ.)

క్రిందవచ్చుపదములు అన్నంతమయిన వర్తమానార్థక క్రియావిశేషణములు.

ఉ. క్రమ్మరన్	క్రమ్మరు+అన్
క్రచ్చరన్	క్రచ్చరు, నిష్కల్మషముగా. శీఘ్రముగా.
మిగులన్	మిగులు
మరలన్	మరలు
వలెన్	పోలెన్ — అనుధాని వికారము.
పోలెన్	పోలన్ = పోలు+అన్. (కోలెన్-చూ.)
తక్కన్	తక్కు
నిండన్	నిండు
చాలన్	చాలు
కాన్	
కన్	అగు+అన్. వర్ణప్లుతిచేఁ కాన్, గాన్
గాన్	అగును. (క్రియా. ౧౧౧-విధి. చూ.)
గన్	
కోలెన్	(కొలన్-కొనన్)

ఉ. 'భూపాలుఁడా రామక్షోణికిఁ జన్న నాఁటఁగోలె'.

౧౮. చేదర్థక క్రియావిశేషణము అన్.

ఉ. అన్. అ. అన్ = ఆయినాల్, అయినన్.

౧౯. అనుధాతువుయొక్క సంభావనార్థక క్రియావిశేషణము ఏన్

ఉ. వినన్ వలతే వినుము వలతు+ఏన్.

కంటెన్=కి+అంటెన్;

అంటెన్=అంటవి+ఎన్.

-. కావునన్ కానన్	}	= అగును + అన్, కావును + అన్ (క్రియా. ౧3౦ విధి. చూ.)
౧౭. కనుకన్		అ. కాఙుంగాల్ = చూచునట్టికాలము నందు. అనఁగాఁ జూచిన పక్షమున. (క్రియా.౧3౦-విధి.చూ.)

59. అజంతమయిన పదమునకు కళయని పేరు. ద్రుతప్రకృతికము, కళ ఈ రెండుసంజ్ఞలకు సంధివిధానమందు ప్రయోజనము.

ఉ. ఒత్తిలి = ఒత్తిలు + ఇ.
మిక్కిలి = మిగులు + ఇ.
మరలి = మరలు + ఇ.
తిరిగి = తిరుగు + ఇ.
వెంబడి = వెన్ను + పడు + ఇ.
కాఁబట్టి = కాన్ + పట్టు + ఇ.

ఇవన్నియును, వీనివంటియితరశబ్దములును ఇ ప్రత్యయము అంతమందుఁ గలిగినభూతార్థక క్రియావిశేషణములగుటచే ద్రుతప్రకృతికములుగావు.

-కి - అను చతుర్థీ విభక్తి ప్రత్యయముతో వచ్చెడు అయి అను భూతక్రియావిశేషణము ఇ ప్రత్యయాంతమగుటచే నకారాంతము కాదు. అట్లేపంచమ్యర్థమునందు వచ్చు పట్టి అనుపదమును క్త్వార్థకము.

ఉ. యొక్క. అ ఉద్దైయ అను అకారాంత విశేషణ పదముయొక్క వికృతి. ఉద్దైయ= ఉద్య; ఐకారలోపము. ఉద్గ;

యకారమునకి ము. ఒద్ద;
ఉత్వమునకు ఒక్క;
డకార గకారకత్వము.
(షష్ఠీవిభక్తి చూడి

వర్ణప్లుతి.

(అక్షరములు తమచోటనుండి వేఱొకచోటికి ఎగసివచ్చు

60. కొన్ని పదములలో ఆదియయిన అచ్చు షకు పరముగాదుమికి అక్కడనుండు అచ్చునకు ఆదేశము. అట్టి అ ఇ ఉ లు క్రమముగా ఆ ఏ ఓ అగును.

అ. ఉరల్. తె. రోలు.

ఉరలు. = ఉర్+అ+ఉ+లు.
= ర్+ఉ+లు.
= ర్+ఓ+లు.
= రోలు.

ఉకారము రేఫమునకు వెనక దుమికివచ్చినది. అకారమునకు లోపము. ఉకారము ఓకారమయినది.

అ. విరల్. తె. విరలు.

విరలు వ్ ఇర్ అ+ఇ+లు.
వ్ర్+ఇ+లు.
వ్ర్+ఏ+లు.
వ్రేలు.

ఉ. రెండు.	అ. ఇరండు.	
రేవు.	,, ఇరవు.	
రేయి.	,, ఇరా.	
లేడి.	,, ఇరలై.	లకారమునకు డత్వము.
ఱెక్క.	,, ఇఱక్కై.	
డెబ్బది.	,, ఎఴుబదు.	తె. ఏడు+పది.
లో.	,, ఉళ్.	
లోన్.	..	
లోనన్.	,, ఉళ్ళినాల్.	
ఱేఁడు.	,, ఇఱైయన్.	
లే.	,, ఇళ్.	
లే.	,, ఇల్.	
లేదు.	,, ఇలదు.	
లేవు.	,, ఇల్లవై.	
లేఁడు.	,, ఇలన్.	
లేరు.	,, ఇలర్.	
కాన్, గాన్, కన్, గన్,	,, అగన్.	తె. అగన్.
కందు.		,, అగుందు
కమ్ము.		,, అగుము.
నాక్, అనన్	.. అనన్.	అనుధాతువుయొక్క భావనామ[ము.
వాఁడు.	,, అవన్.	తె. అవండు.
వీఁడు.	,, ఇవన్.	,, ఇవండు. ఇచ్చట ఇకారమునకు ఈకారాదేశం బైకాని ఏకారాదేశం బు లేదు.
రెప్ప.	,, ఇరప్పై.	

రోఁకలి. ,, ఉరోంగల్. సం. ఉలూఖలము.

డాపలు. ,, అ. ఇడప్పాల్ ఢాపలు అని వచ్చినది. ఢ కారమునకు దత్వము రాఁగా డాపలు. అని వచ్చినది. ఆపలు అను పదమును చూడుము.

గోరు. ,, ఉగిర్.

మ్రోఁగు. ,, ముఱంగు.

క్రొవ్వు. ,, కొఱుప్పు. [లింగరూపము.

క్రోఁతి, కోఁతి. క. కోడతి, కోడగితి. కోడగపదమునకు స్త్రీ

క్రోవి. అ. కుఴాయ్. క. కొళవి.

ప్రేవు. ,, పిరంబు.

ప్రా ,, పాటిలు = పట్టణము.

త్రోయు. ,, తుర, తొఱై.

ప్రొద్దు. ,, పొఴుదు.

త్రోలు. ,, తురైత్తల్, తుళైత్తల్. ప్రిదులు ప్రా లుపలె వచ్చినది.

ప్రోయాలు. పురవలి. పురవలను = రక్షకుఁడు. ఈ శబ్దమునకు స్త్రీలింగరూపము.

గ్రొయ్య. కుఱి.

గ్రుచ్చు. కో, కోర్.

ప్రా, ప్రాఁగెంపు. ,, పఴ, పఴంగెంపు.

క్రొ, క్రొంజాయ. ,, పుదుచ్చాయై.

మ్రాను. ,, మరన్.

మ్రాలు. ,, మరిత్తల్. తకారలోపము. క్రియాసామము ధాతువయినది.

61 అజంతపదంబులు తెలుఁగునకు వచ్చునపుడు వాని లోని అచ్చులను హల్లులనులోపించుటచే సంక్షిప్తములగును.

ఉ. గ్రుడ్డి. అ. కురుడు.
క్రంగు. ,, కరంగు.
మ్రింగు. ,, మిఱుంగు.
క్రీ. ,, కీఴ్.
క్రిందొడ. ,, కీఴ్ తొడై.
క్రే, క్రేఁగన్ను. ,, కడై, కడైక్కణ్.
క్రేఁగయి. ,, కడైక్కై.
క్రేవలు. ,, కడైప్పుఱమ్ = కడ పార్శ్వము.
క్రుంగు. ,, కురుంగు.
త్రిప్పు. ,, తిరుప్పు.
ప్రిదులు. ,, పిరిదల్. క్రియానామము ధాతువైనది.
ప్రబ్బ, పర్వు, ప్రాము, ప్రోవు. ,, పరవు. కన్ను. పర్బు.
ప్రయ్యు. పిరి.
గ్రచ్చు. కఱిచ్చు. సం. యక్షాక్షి.

ఈపదంబులందు మొదటియచ్చునకు లోపము.
క్రిందివచ్చు పదంబులయందు మధ్యాక్షరమునకు లోపము.

త.	అ.	త.	అ.
మందు.	మరుందు.	నిప్పు.	నెరుప్పు.
ఉద్దు.	ఉఴుందు.	విప్పు.	విరుప్పు.
దిద్దు.	తిరుందు.	వంగు.	వణంగు.
కప్పు.	కఱుప్పు.	ఒక్కఁడు.	అ. ఒరువఁడు.
ఎద్దు.	ఎరుదు.	పెక్కురు.	తె. పలుగురు.

దవ్వు.	తవ్వైవు.	పెక్కులు.	,, పలుగులు.
మబ్బు.	మవ్వైవు.	యొక్క.	అ. ఉడైయ.
తీవు.		ఇద్దఱు.	,, ఇరువరు.
వీఁపు	పిన్బు.	ఇక్కట్టు.	తె. ఇఱుకటము.
జబ్బు.	తాఱ్వు.	బెబ్బులి.	అ పెరుంబులి.
[illegible]	పరుప్పు.	కద్దు.	తె. కలదు.
[illegible]	వలదు	పిలన్.	పిలువన్.
చూవె	చూడవె.	నోన్.	నోవన్.
చుమీ / నుమీ	చూడుమీ.	పోన్.	పోవన్.
		ఒల్లక.	వలవక.
చుమ్ము / నుమ్ము	చూడుము	వద్దు.	వలవదు, వలదు
		కద్దు.	కలదు.
చుండు. / నుండు	చూడుండు.	పదము / పోదము	పోవుదము.
చేతురు.	చేయుదురు.	అంద్రు.	అనుదురు.
తెత్తురు.	తెచ్చుదురు.	కొంద్రు.	కొనుదురు.
నడతురు.	నడచుదురు.	పిలరు.	పిలువరు.
జాలు.	జాములు.	ఈరు.	ఈయరు.
ఆలు.	ఆవులు.	తేరు	తేరరు.
చేలు.	చేనులు.		తోడన్.
మీలు.	మీనులు.	చేన్.	చేతన్.
పేలు.	పేనులు.	చోన్.	చోటన్.
దినాలు.	దినములు.	తేన్.	తెరన్.
కతనన్.	కతమునన్.	కోన్.	కొనన్.

ఇట్టిహల్లోపములు తెలుఁగుపదములయందు మెండుగాఁగలవు. వానిని నేను రచియించుచుండెడు ఆంధ్రకోశమునందు వివరముగా జూడవచ్చును.

—:o:—

సంధి.

62. స మనఁగా రెండు అక్షరములను జేర్చి యుచ్చరించుట.

ఇది పదాస్సంధి. పదాంతస్సంధి అని ద్వివిధంబు.

63. పదములయొక్క అవయవములయిన అక్షరములకు వచ్చెడుసంధి పదాంతస్సంధి.

ఉ. చేతన్ = చేయి + అన్.

చేతన్ అనునది ఒకపదము. దానికి రెండు అవయవములు. చేయి + అన్. మొదటి యవయవము యొక్క తుదనుండు ఇకారమునకు లోపము రాఁగా యకారము తకారమయ్యె.

అంద్రు } అనుదురు.
అందురు }

అనుదురు అను క్రియాపదములోని నకార దకారములతోఁ జేరిన ఉకారములకు లోపము రాఁగా, నకార దకారములకును దకార రేఫములకును సంధివచ్చెను.

64. ఒకపదముయొక్క అంత్య వర్ణమునకును మఱి యొకపదముయొక్క ఆదివర్ణమునకును వచ్చెడుసంధి పదబహిస్సంధి.

ఉ. రాముఁడు + ఏగెను = రాముఁడేగెను.

పూర్వపదము యొక్క ఉకారమున
కు లోపము రాఁగా ఏకారము
ఏకారముతో సంధిఁబొందెను.

65. అక్షరస్వరూపమునుబట్టి సంధి రెండువిధములగు. స్వాభావికసంధి; వికారసంధి.

స్వాభావికసంధి.—అక్షరములు స్వరూపభేదము లేక ఉన్నట్టే చేరుట.

ఉ. వచ్చెను రాముఁడు.
సూర్యుఁడు విలసిల్లె.

వికారసంధి—అక్షరములు చేరునప్పుడు రూపభేదము కలుగుట. ఈసంధి మూడువిధములనుండును.

ఆగమసంధి—క్రొత్తవర్ణములు ఆగమముగా వచ్చెడు సంధి.

ఉ. రాముఁడు = రామన్ + ఉ.
రామన్ + ద్ + ఉ.
రామండు = రాముండు.

ప్రాతిపదికాంతమయిన నకారమునకును ప్రత్యయోకారమునకును నడుమ డకారము వచ్చినది. ప్రాతిపదికముయొక్క ఉపధమైన అకారమునకు ఉత్వము. క్రియా. 30 వ విధి చూ.

పసిఁడి = అ. పయిం + ఇ = పయిన్ + ఇ = పసిన్ + డ్ + ఇ = పసిండి. ఇప్రత్యయము చేరఁగా పయిం శబ్దముయొక్క అనుస్వారమునకు నత్వము. నకారేకారములకు మధ్యమున డకారము ఆగమము.

మామిడి = అ. మావిన్ (క. మావినె) + ఇ = మావిన్ + డ్ + ఇ = మావిండి = మామిండి, వకారము మకారమయ్యె. ఈపదమును ఖండబిందువులేకయే వ్రాయుచున్నారు.

చేయుండు = చేయుమ్ + ఉ = చేయున్ + డ్ + ఉ = చేయుండు. అ. శెయ్ + ఉమ్ = శెయ్యుమ్.

కండు = అ. ఆగుమ్ + ఉ. తె. అగుమ్ + ఉ = అగున్ + డ్ + ఉ = కాండు = కండు. అగుధాత్వకారము గకారమునకు వెనుకపోయి ఆకారమయ్యె. వర్ణప్లుతివిధులను చూడుము. కాండు అని యుండవలసినది సంశ్లేషముచేత కండు అయినది.

లోపసంధి—ఉండునట్టి యక్షరమునకు లోపము కలుగుట.

ఉ. కృష్ణుంపరిగెను = కృష్ణుండు + అరిగెను. ఉకారలోపము.
మఱేమి = మఱి + ఏమి. ఇకారమునకు లోపము.

ఆదేశసంధి — ఉండెడువర్ణమునకు మాఱుగా వేఱువర్ణము వచ్చుట.

ఉ. చేతక = చేయి + అక. ప్రాతిపదికాంతమునందుండు ఇకారము లోపింపఁగా యకారమునకు తత్వము.

సోటక్ = సోరు + అక్. రేఫమునకు టత్వము. టత్వము కానిచో సోరక్.

ఏటక్ = ఏఱు + అక్. శకటరేఫమునకు టత్వము.

ఎదుటక్ = ఎదురు + అక్. రేఫమునకు టత్వము. ఎదురక్ అనిటత్వము రాకయునుండును.

చేసి = చేయు + ఇ. ధాత్వంతోకారమునకు లోపము. యకారమునకు సత్వము.

66. అచ్చునకచ్చు పరంబగునపుడు న య ర అ వ లు బహుళంబుగా ఆగమంబులగు.

ఉ. వచ్చినవాఁడు వాఁడేనా

వాఁడేనా = వాఁడె + ఆ = వాఁడే వచ్చినాఁడాయని ప్రశ్నము. పూర్వపదముయొక్క తుదనుండు ఏకారము అవధారణార్థకము. ఆకారము ప్రశ్నార్థకమయిన యవ్యయము. ఏకారమునకును ఆకారమునకు నడుమ నకారము ఆగమమయ్యెను.

మాయత్త = మా+అత్త. యకారంబు ఆగమంబు.

వారు = అ. అవరు, అ+అరు. అ అనునది తచ్ఛబ్దార్థకమయిన సర్వనామము. అరు బహువచన ప్రత్యయము. వకారము ఆగమము.

తరువు = తరు + ఉ.
గోవు = గో + ఉ
క్రదువు = క్రదు + అ
} వకారము ఆగమము.

ధీరురాలు = ధీర + ఆలు.
గుణవంతురాలు = గుణవంత + ఆలు.
} రేఫము ఆగమము. పదాంతమైన అత్తునకు ఉత్వము.

పేదఱికము = పేద + ఇకము. శకట రేఫము ఆగమము.

67. అకారమునకు అచ్చు పరంబగునప్పుడు అకారమునకు లోపమును యకారాగమమును బహుళంబుగనగు.

ఉ. మేనల్లుఁడు = మేనయల్లుఁడు = మేన + అల్లుఁడు.

పుట్టినిల్లు = పుట్టినయిల్లు = పుట్టిన + ఇల్లు.

68. స్త్రీవాచకములయొక్కయు తత్సమ సంబోధనాంతంబులయొక్కయు అంత్యాకారంబునకు లోపము లేదు.

ఉ. అమ్మయిచ్చెను = అమ్మ + ఇచ్చెను.

మాతయితఁడు = మాత + ఇతఁడు.

ప్రియుండయేగుము = ప్రియుండ + ఏగుము.

69. వ్యతిరేక క్త్వార్థకముయొక్క అంత్యాకారమునకు అచ్చుపరంబగునపుడు అల్లోపము విభాషనగు.

ఉ. చూడకయరిగెను = చూడకరిగెను = చూడక + అరిగెను.

70. ఉము, ఉండు, ఉ, ఉరె, ఈప్రత్యయములకు పూర్వముప్రార్థనార్థక కప్రత్యయముయొక్క అకారమునకు లోపము నిత్యము.

ఉ. చేయకుము. చేయకుండు. చేయకు. చేయకురె.

చేయక—గ్రామ్యమునందు ప్రార్థనార్థక అ. చెయ్యక్క. దానికి మధ్యమపురుష నందు ఉము, ఉండు, ఉ, ఉరె ప్రత ములు అధికముగావచ్చినవి.

71. పేదాదిశబ్దములకు ఆలుశబ్దము పరముకాఁగా రేఫాగమంబు అగు.

ఉ. పేదరాలు = పేద+ఆలు. జవరాలు=జవ+ఆలు.
బీదరాలు = బీద+ఆలు. అయిదువరాలు= అయిదువ+ఆలు.
ముద్దరాలు = ముద్ద+ఆలు. మనుమరాలు=మనుమ+ఆలు.
బాలెంతరాలు = బాలెంత+ఆలు. గొడ్డురాలు=గొడ్డు+ఆలు.
కోమరాలు = కోమ+ఆలు.

పేద-బీద. అ. పైదె=దరిద్రుఁడు, అశక్తుఁడు.
ముద్ద. సం. ముగ్ధ=అందగత్తె, తెలియనిది.
బాలెంత. సం. బాలవంత్=బిడ్డగలిగినది=ప్రసవవించినది.
జవ. సం. యువ, యౌవనశబ్దతద్భవము; జవ్వని.

72. తత్సమాకారాంత శబ్దములకు తుదియుకారంబునకు ఆలుపరంబగుచో ఉత్వమును అగును.

ఉ. సమర్థురాలు=సమర్థ+ఉ+ఆలు.

బుద్ధిమంతురాలు=బుద్ధిమంత+ఉ+ఆలు.

పూర్వసూత్రముచే రేఫాగమము.

73. సంబంధార్థక ప్రత్యయములయిన అకారేకారములకు అచ్చుపరంబగునపుడు లోపములేదు యాగమము అగును.

ఉ. నా+ఇల్లు=నాయిల్లు.

నాయొక్కయిల్లు=నాయొక్క+ఇల్లు.

యొక్క అనునది షష్ఠీవిభక్తి ప్రత్యయము.—

అ. ఉద్దైయ అనుదానివలనఁ బుట్టినది. ఆ పదములో అకారము సంబంధార్థక ప్రత్యయము.

ఉ. వారియిల్లు=వారి+ఇల్లు.

తనయిల్లు=తన+ఇల్లు.

మన, మా, మీ, నీ, నా, వారి, వారల తన, తమ మొదలయినవి సంబంధార్థక ప్రత్యయాంతములు.

(సర్వనామప్రకరణము చూడుఁ.)

74. మధ్యమపురుషక్రియల అంతేకారమునకు లోపంబగు.

ఉ. వచ్చితివిచ్చటికి=వచ్చితివి+ఇచ్చటికి, వచ్చితిరిచ్చటికి= వచ్చితిరి+ఇచ్చటికి.

75. ప్రథమోత్తమపురుష క్రియల అంతేకారమునకు లోపము వైకల్పికము.

ఇత్తునకు వెనుక అచ్చురాఁగా ఇ లోపంబులేనియెడల యాగమము బహుళంబుగానగును.

అదియేమి అదేమి	= అది+ఏమి.
అవియేవి అవేవి	= అవి+ఏవి.
మఱియెప్పుడు మఱెప్పుడు	= మఱి+ఎప్పుడు.
చేయియిచ్చెను	= చేయి+ఇచ్చెను.
చేయనియెడల	= చేయని+ఎడల.

ఇచ్చట యకారము ఆగమముగా వచ్చుటకు కారణము ఇకారము తాలవ్యమగుటయె. ఇట్లె ఉత్తునకు పరముగా అచ్చువచ్చునపుడు దానికి లోపములేనియెడల వకారము ఆగమమగును. ఇట్లు సవర్ణాగమమువచ్చు నియమము అకారాకారములకు లేదు అచ్చులకు మధ్యమున సంధియందు య వ ర ఱ న లు ఆగమములగును. వీనిలో తఱుచుగావచ్చునవి యకారవకారములు. ఈవిధి ఇకారోకారములకువెనుక నిత్యము.

పదాంతస్సంధియందు అ. ఇవర్, తె. వీరు, అ. ఎవర్, తె. ఎవరు అనుపదములందు వకారము సూత్రవిరుద్ధముగా అఱవమునందు ముందువచ్చి తెనుఁగునందును కలిగియున్నది.

76. ఉత్తునకు అచ్చుపరంబగునపుడు లోపంబగును.

వాఁడేగెను	= వాఁడు + ఏగెను.
పుష్పంబలరెను	= పుష్పంబు + అలరెను.
చేయక	= చేయు + అ + క.

పదాంతస్సంధియందు ఉత్తున లోపములేనియెడ వకారము ఆగమమగును.

తరువు	= తరు + వ్ + ఉ.
విష్ణువు	= విష్ణు + వ్ + ఉ.
గోవు	= గో + వ్ + ఉ.

ఉకార వకారములు ఓష్ఠ్యములగుటచే సవర్ణములు. కాఁబట్టి ఉకారమునకు పరంబుగ వకారాగమము వచ్చునది.

౭౫ వవిధి చూడుము.

77. ప్రథమా విభక్త్యంతములకు పరమయిన పరుషములకు గ స డ ద వలు బహుళముగా నాదేశంబు లగును.

ఉ. రాజు + కొట్టెన్ = రాజుగొట్టెన్, రాజుకొట్టెన్.

కృష్ణుఁడు + చూచెన్ = కృష్ణుఁడుసూచెన్, కృష్ణుఁడుచూచెన్.

రావణుఁడు + టక్కరి = రావణుఁడుడక్కరి, రావణుఁడుటక్కరి.

భృత్యుఁడు + తెచ్చెన్ = భృత్యుఁడుదెచ్చెన్, భృత్యుఁడుతెచ్చెన్.

రాముఁడు + పలికెన్ = రాముఁడువలికెన్, రాముడుపలికెన్.

రారు + కదా = రారుగదా, రారుకదా.

కూడుదురు + పాయుదురు = కూడుదురు వాయుదురు.

అనియీకార్యము క్రియలకు వెనుకను వచ్చును.

78. తెనుఁగు పదములకంటెఁ బరమయిన సంస్కృతపదంబులయందుండు క చ ట త పలు గ స డ ద వలు గావు.

ఉ. మగఁడు + కరుణించె = మగఁడుకరుణించె.

తమ్ముఁడు + చతురుఁడు = తమ్ముఁడుచతురుఁడు.

కొడుకు + టంకాయుధుఁడు = కొడుకుటంకాయుధుఁడు.

తండ్రిమాట + తథ్యము = తండ్రిమాటతథ్యము.

ఈపని + పుణ్యము = ఈపనిపుణ్యము.

79. ద్వంద్వసమాసమునందు పూర్వపదాంతస్వరమునకు పరమయిన పరుషములకు గ స డ ద వలు ఆదేశంబు లగును.

ఉ. కూర + కాయ = కూరగాయలు.

కాలు + చేయి = కాలుసేతులు.

టక్కు + టెక్కు = టక్కుడెక్కులు.

అన్న + తమ్ముఁడు = అన్నదమ్ములు.

రాక + పోక = రాకపోకలు.

కండతుండెములు, అందచందములు. అప్పాచెల్లెండ్రు ఇత్యాది ప్రయోగములును గలవు. "కశ్యపునిభార్యలిరువు రప్పాచెల్లెండ్రనిమిషుల నసుర గణములఁగనిరి." నిర్వచనోత్తరరామాయణము. "అక్కాచెల్లెండ్రయ్యును." భాగ.

80. కర్మధారయ సమాసంబునందు చిఱు మొదలయిన వానికి అజాదిపదములు పరమగుచో పదాంతస్వరమునకు లోపమును లుప్తసర్వమునకు పూర్వమయిన హల్లునకు ట ద్విత్వమునగు.

ఉ. కుఱు + ఉసురు కుట్టుసురు. అ. కుఱ్ఱుయిర్.
చిఱు + ఎలుక చిట్టెలుక. ,, శిఱ్ఱెలి.
కడు + ఆణి కట్టాణి. ,, కట్టాణి.
నిడు + ఊరుపు = నిట్టూరుపు ,, నెట్టుయిర్పు.
నడు + ఏఱు = నట్టేఱు. ,, నట్టాఱు.

వీనిలో కుఱ్ఱుయిర్ శిఱ్ఱెలి అను అఱవపదంబులందు శకట రేఫద్విత్వమునకు టకారద్విత్వము ఆదేశము.

81 వేముప్రభృతులకును కనుము ప్రభృతులకును సంబంధార్థకమయిన అప్రత్యయము వచ్చును. వేముప్రభృతుల మకారమునకు బిందుపూర్వక పకారమును కనుము ప్రభృతుల మకారమునకు పకారమును ఆదేశంబులగు.

ఉ. వేము + అ + చెట్టు = వేఁపచెట్టు.
పాము + అ + ఱేఁడు = పాఁపఱేఁడు.
నాము + అ + చేను = నాఁపచేను.
అమ్ము + అ + ములికి = అంపములికి.
ఎమ్ము + అ + గూఁడు = ఎంపగూఁడు.
కనుము + అ + గడ్డి = కనుపగడ్డి.
ఇనుము + అ + దారి = ఇనుపదారి.
మినుము + అ + పప్పు = మినుపపప్పు.

ఎనుము + అ + దూడ = ఎనుపదూడ.

జనుము + అ + నార = జనుపనార.

వేము, నాము, పాము, ప్రేము, అమ్ము, ఎమ్ము, వేముప్రభృతులు. కనుము, ఇనుము, ఉడుము, ఎనుము, జనుము, మినుము - కనుము ప్రభృతులు.

ఈశబ్దములలో కొన్ని అజీవమునందు బకారాంతముగా నుండును. సంధియందువచ్చు పకారము ఆ బకారస్థానమందె వచ్చుచున్నది.

ఉ. వేమ్బు + అ + కొడె = వేప్పంకొడి.

82. అందు అను సప్తమీవిభక్తి ప్రత్యయము అంతమునందు కలిగినపదమునకు పరంబుగ సమాసమునందు షష్ఠ్యర్థకములయిన, అన్ ఇ ప్రత్యయములు వచ్చును.

ఉ. నాయందు+కరుణ=నాయందు+అన్ + ఇ+కరుణ= నాయందని కరుణ = నాయందలికరుణ. అన్ ప్రత్యయముయొక్క నకారమునకు లత్వము.

83. ద్రుతప్రకృతికముయొక్క అంత నకారమునకు పరముగవచ్చు పరుషములకు సరళంబులు ఆదేశంబులగు. ఆదేశములయిన సరళములకు ముందు నకారమునకు సంశ్లేషమును, అనుస్వారాదేశమును, స్వత్వంబును పాక్షికముగ నగును.

సంశ్లేషము నకారము పరమయినహల్లుతోఁ గూడుకొనుట. స్వత్వము నకారము ఉకారేకారములతోఁ గూడియుండుట.

ఉ. పూచెన్ + కలువలు = పూచెన్గలువలు, పూచెంగవలు, పూచెఁగలువలు, పూచెనుగలువలు.

కడపటి యుదాహరణంబున స్వత్వంబువచ్చినది. అనఁగా నకారము ఎల్లప్పుడుండునట్లు అచ్చుతోఁజేరియున్నది.

84. సరళస్థిరంబులు పరంబులగునపుడు లోపంబును సంశ్లేషంబును స్వత్వంబును అగును.

ఉ. వచ్చెన్ + గోవులు = వచ్చెగోవులు, వచ్చెన్గోవులు, వచ్చెనుగోవులు. ఉఱిమెన్ + ఘనము = ఉఱిమెఘనము, ఉఱిమెన్ఘనము, ఉఱిమెనుఘనము. వచ్చెంధాత్రీపతి, పాడెంగంధర్వుఁడు - అని కొన్నిచోట్ల నకారము పూర్ణానుస్వారము అగును.

85. సమాసంబునందు ద్రుతంబునకు పరంబయిన ఉకారములోపించును.

ఉ. చిగురుంగైదువు, చిగురుఁగైదువు, చిగురున్గైదువు.
చిగురునుగైదువు అనిరాదు.

చిగురుశబ్దమునకు పరముగ షష్ఠ్యర్థక మయిన ఇన్ ప్రత్యయము వచ్చినది. ఇకారలోపము రాఁగా నకారము మిగిలినది దానికి ద్రుతకార్యము.

తలన్ + ప్రాలు = తలంబ్రాలు, తలఁబ్రాలు, తలన్బ్రాలు. తలనుబ్రాలు అనిరాదు.

ఊరన్ + పిచ్చిక = ఊరఁబిచ్చిక, ఊరంబిచ్చిక ఊరన్బిచ్చిక. ఊరనుబిచ్చిక అనిరాదు.

తలన్ ఊరన్ శబ్దములకు అంతమునందుండు అన్ సప్తమీ విభక్తి ప్రత్యయము.

అట్లె కర్మణిప్రయోగంబునందు నకారాంతమైనభావనామంబు పూర్వపదంబయి ఉత్తరమయిన పడుధాతుజన్యక్రియలతో సమస్తమయి వచ్చుటచేత నకారమునకు స్వత్వసంధి లేదు.

ఉ. చేయన్ + పడెను = చేయన్బడెను, చేయంబడెను, చేయఁబడెను.

86. ఉదంతమునకు పరంబుగవచ్చు ఇనాగమము పోలికచేత ఋకారాంతమునకు పరంబుగను వచ్చును.

ఉ. ధాతృ + అనుమతి = ధాతృననుమతి.

సంస్కృత పదంబులందు ఋకారమును రుకారమువలెనే యుచ్చరించుట ఆంధ్రదేశస్థుల సంప్రదాయము. ఋకారాంత పదములెల్లను రుకారాంతమువలె నుచ్చరింపఁబడుచున్నవి. కాఁబట్టి ఋకారాంతములకు వెనుకను ఇనాగమము వచ్చుచున్నది.

పక్షాంతరమున; ధాతృశబ్దమునకు ఉండు ప్రత్యయము చేరఁగా ఉత్తునకు లోపము. ప్రత్యయాంతమందుండు డుకారమునకు ముందు అనుస్వారస్థానములో పూర్వముండిన నకారము రాఁగా. ధాతృన్ అనివచ్చును. రాముండు + ఆజ్ఞ = రామున్ + ఆజ్ఞ, 'రామునియాజ్ఞ'. ఇచ్చట రాముఁడు అను దానిస్థానములో రామున్ వచ్చినట్టు, ధాతృఁడు అను దాని స్థానములో ధాతృన్ అనివచ్చును.

87. క్రిందవచ్చు సంధులయందు వచ్చెడునకారము పూర్వపదాంతమందు అప్యర్థకమయిన ఉన్ అవ్యయముచేతను సిద్ధించునది.

ఉ. నాకొఱకు + ఇచ్చెను = నాకొఱకిచ్చెను.

నాకొఱకున్ + ఇచ్చెను = నాకొఱకునిచ్చెను.

నాకు + ఇచ్చెను = నాకిచ్చెను.

నాకున్ + ఇచ్చెను = నాకునిచ్చెను.

నాయందు + ఆదరము = నాయందాదరము

నాయందున్ + ఆదరము = నాయందునాదరము.

ఇందు + ఉన్నాఁడు = ఇందున్నాఁడు.

ఇందున్ + ఉన్నాఁడు = ఇందునున్నాఁడు.

ఎందు + అరిగెను = ఎందరిగెను.

ఎందున్ + అరిగెను = ఎందునరిగెను.

చేసెడిన్ + అతఁడు = చేసెడినతఁడు.

చేసెడున్ + అతఁడు = చేసెడునతఁడు.

చేయున్ + అతఁడు = చేయునతఁడు.

చేయున్—ఇది భవిష్యత్కాల క్రియాజన్య విశేషణము.

అఱవము శెయ్యుమ్. ఈ అఱవశబ్దము శెయ్యుందు అని మాఱును. అట్లే తెనుఁగునందు చేయున్ పదము చేసెడు అని వచ్చును. దీనికి సముచ్చయార్థకమయిన ఉన్ చేర్చి ఉన్ ప్రత్యయోకారమునకు ఇత్వమును పాక్షికముగాఁ జేయఁగా చేసెడిన్, చేసెడున్ అనురూపములు సిద్ధించును.

వర్తమానార్థక క్రియా విశేషణమునకు పాక్షికము
౯ సముచ్చయార్థకమయిన ఉన్ ప్రత్యయము చేర్పఁబడుటచేత అది పాక్షికముగా నకారాంత మగును.

ఉ. చేయుచు + ఉన్నాఁడు = చేయుచున్నాఁడు.

చేయుచున్ + ఉన్నాఁడు = చేయుచునున్నాఁడు.

88. క్రిందవచ్చు సంధులయందు పూర్వపదమునకు షష్ఠ్యర్థకమయిన ఇన్ ఉ ప్రత్యయములు చేర్పఁబడుచున్నవి.

సొగసు	+ తనము	= సొగసున్దనము.
చిగురు	+ కైదువు	= చిగురున్గయిదువు.
తళుకు	+ గజ్జెలు	= తళుగున్గజ్జెలు.
సింగంబు	+ కోదమ	= సింగ్గవున్గోదమ.
ఉన్నతంబు	+ గొడుగు	= ఉన్నతంవున్గొడుగు
గరువంబు	+ మరువు	= గరువవున్మరువు.
సరసంబు	+ తనము	= సరసవున్దనము.

ఈ సంధులయందు షష్ఠ్యర్థకమయిన ఇన్ ప్రత్యయము పూర్వపదంబులకు వెనుకవచ్చుచున్నది. ఇన్ ప్రత్యయముయొక్క ఇకారమునకు లోపము. సింగంబు మొదలయిన అంబు ప్రత్యయాంత నామముల బకారమునకు వకారాదేశము వచ్చుచున్నది. ఇన్ ప్రత్యయముయొక్క నకారమునకు పరమయినపదముయొక్క ఆదిపరుషస్థానములో వచ్చిన ఆదేశసరళముతో సంశ్లేషము. సంశ్లేషములేనిచో అనుస్వారాదేశము. గరువవున్మరువు మొదలయినవానిలో వుకారమునకు పూర్వమయిన అనుస్వారమునకు లోపమును అగును.

సరసంబు + మాట = సరసవుమాట, సరసంవుమాట.

ఈ సంధియందు పూర్వపదముయొక్క తుదిని షష్ఠ్యర్థమైన ఉ ప్రత్యయము వచ్చుచున్నది. పూర్వపదముయొక్క తుది నుండు అంబు ప్రత్యయముయొక్క బకారమునకు వకారము ఆదేశము. బకారమునకు పూర్వమయిన అనుస్వారమునకు వికల్పముగ లోపము.

ఇక్ ప్రత్యయముతోఁగూడిన సొగసు మొదలయిన పదములకు సొగసుయొక్క సొగసుకలిగిన ... అని అర్థము.

89. కర్మధారయ సమాసంబునందు ఉకారాంతంబునకు అచ్చు పరంబగునపుడు కొన్నిపదంబులందు ఇనాగమము అగును. ఇనాగమముయొక్క నకారమునకు టత్వమును ఇకారమునకు లోపమును వచ్చును.

ఉ. కఱకు + అమ్ము కఱకుటమ్ము. పేరు + ఉరము = పేరుటురము.
నిగ్గు + అద్దము = నిగ్గుటద్దము. చిగురు + ఆకు = చిగురుటాకు.
సరసంబు + అలుక = సరసపుటలుక. పొదరు + ఇల్లు = పొదరుటిల్లు.
ఇనాగమముయొక్క ఇకారమునకు లోపమురాఁగా నకారమునకు టత్వము.

90. గుణవచనములయిన నల్లనాదులకు పరంబుగ పరుషమువచ్చునప్పుడు అకారములోపించును. నకారమునకు బింద్వాదేశంబును సంశ్లేషంబును వైకల్పికముగనగు.

ఉ. నల్లన + కాక = నల్లంగాక, నల్లన్గాక.
నల్లని + తనము = నల్లందనము, నల్లన్దనము.

91. తాను నేను పదములనకారము ప్రత్యయాంత నకారముకాక పోయినను దానికి ద్రుతకార్యము కలుగును. సంశ్లేషము లేదు.

ఉ. తాను + చదివె = తానుజదివె, తాఁజదివె.
తాను + వినె = తానువినె, తావినె.

నేను + కంటిని = నేనుగంటిని, నేఁగంటిని,
నేను + వచ్చితి = నేనువచ్చితి, నేవచ్చితి.

నకారమునకు పూర్వము దీర్ఘముండుటచేత దానిచోటవచ్చిన అనుస్వారమునకు నిత్యముగ నర్ధబింద్వాదేశము వచ్చును. తాంజదివె అని రాదు.

92. కొన్నిసమస్త పదంబులందు అఱవమునందు వచ్చెడుసంధివిధులె అఱవ పదములనుండివచ్చిన తెనుఁగు పదముల సంధులకు **మూలము.**

అ.

ప్రాయిల్లు	పటి ఇల్.
లేఁగొమ్మ	ఇళంగొమ్బు.
ప్రాఁగెంపు	పటింగెంపు.
కెందామర	కెందామరై.
పూఁదోఁట	పూందోట్టమ్.
క్రొక్కారు	పుదుక్కార్.
క్రీఁగాలు	కీళ్ క్కాల్.
క్రీఁదాఁడ	కీళ్ త్తాడై.

పటిం ప్రాన్, పటి ప్రా, ఇళమ్ లేన్, కీళ్ క్రి అనియు వచ్చియున్నవి.

పుదు అనునది కుదు, క్దు, క్దొ, క్రొ అనిపరిణమించినది. వర్ణప్లుతి విధిచేతను ఉకారము దకారమునకు వెనుకఁబోయి ఒత్వమును బొందెను. పకార దకారములకు క్రమముగ కకార రేఫములు ఆదేశములు.

93. నిండు, నెఱ, నిఱు, సగము, వంక, పదములకు కొన్ని పదంబులు పరంబులగునపుడు ఆద్య వర్ణములు దప్ప మిగిలినవర్ణములకు లోపంబగు,

ఉ. నిండు + వెఱ = నివ్వెఱ.
నిండు + వెఱఁగు = నివ్వెఱఁగు.
నెఱ + తఱులు = నెత్తఱులు (పెద్దవళులు.)
నిఱు + పస్తు = నిప్పస్తు (శుష్కోపవాసము.)
సగము + కోరు = సంగోరు.
వంక + చెఱఁగు = వంజెఱఁగు.
సగము + పాలు = సాఁబాలు.

94. అచ్చునకామ్రేడితము పరమగునపుడు లోపము బహుళము.

ఔర + ఔర = ఔరౌర.
ఏమి + ఏమో = ఏమేమో, ఏమి యేమో.

95. ఆమ్రేడితము పరంబగునపుడు విభక్తిలోపము వైకల్పికముగ నగు.

ఉ. అప్పటికిన్ + అప్పటికిన్ = అప్పటప్పటికిన్,
అప్పటికప్పటికిన్.
ఇంటన్ + ఇంటన్ = ఇంటింటన్,
ఇంటనింటన్.
ఊరన్ + ఊరన్ = ఊరూరన్,
ఊరనూరన్.

ఇంచుక, నాఁడు మొదలగువానికి అంత్యవర్ణలోపము వైకల్పికము.

ఉ. ఇంచుక + ఇంచుక = ఇంచించుక.
నాఁడు + నాఁడు = నానాఁడు.

నాఁడు నాఁదు అని లోపంబులేని సంధియు ఇంచు కించుక అనుసంధియుఁగలవు. దీనియందు ఇంచుకపదముయొక్క అంతాకారమునకుమాత్రము లోపము

96. శబ్దపల్లవములో పడు క్రియకుముందు కేవల ధాత్వర్థవ్యాపార కర్తృపదముయొక్క 'ము' వర్ణమునకు లోపపూర్ణబిందువులు విభాషనగు.

ఉ. సంతోషము + పడెన్ = సంతోషపడెన్
సంతోషంపడెన్
సంతోషముపడెన్

కేవలధాతువు పడు అనునది. ధాత్వర్థ వ్యాపార కర్తయనఁగా — పడుధాతువుచేఁ జెప్పఁబడిన కార్యము కలుగుట (ఉద్భవించుట). కలుగునది సంతోషము. సంతోషము కలుగుటకు ఆధారమైన దేవదత్తాదులు. సంతోషపడెను అను శబ్దపల్లవక్రియకు కర్త.

అశ్వముపడెన్. పడుక్రియకును, ధాత్వర్థమయిన పడుటకును, అశ్వము కర్తయగుటచే అశ్వపదము కేవలధాత్వర్థవ్యాపారకర్త కాదు.

97. పదాంతస్సంధియందు అనేకవిధములయిన ఆగమాదేశములు కనఁబడుచున్నవి. వానిని క్రియాప్రకరణములందును మెండుగాఁ జూడవచ్చును. వానిలోఁ గొన్నింటినిమాత్రము ఇక్కడఁ జెప్పెదను.

98. ఎఁడు, ఇంచు ప్రత్యయములు పరమగుచో పూర్వపదాంత స్వరములకు లోపము.

వీనె + ఎఁడు = వీనెఁడు.

పఠించు + ఇంచు = పఠింపించు.

99. అను నాసికములకు స్పర్శము పరమగుచో బింద్వాదేశములగును.

కొన + అగు = కొనగు = కొంగు.

వణ + అగు = వణగు = వంగు.

కనుట = కంట.

కెంవు = అ. శెమ్బు.

తంవు = అ. తణ్ + వు = తమ్బు.

100. అజాది విభక్తి ప్రత్యయములు పరమగుచో ప్రాతిపదికాంతములయిన న ర ఱ ల యలకు టకార తకారములు ఆదేశంబులగును. యకారమునకు తకారము.

మన్ను	మంటి	మంటన్	మంటిన్.
కన్ను	కంటి	కంటన్	కంటిన్.
నోరు	నోటి	నోటన్	నోటిన్.
ఏఱు	ఏటి	ఏటన్	ఏటిన్.
చేయి	చేతి	చేతన్	చేతిన్.
వాయి	వాతి	వాతన్	వాతిన్.
పల్లు	పంటి	పంటన్	పంటి, లకారమునకు నకారాదేశము ఆదేశ నకారమునకు టత్వము.

101. కొన్ని పదంబులలో నకారమునకు పరమయిన తకారమునకు టత్వమును, దకారమునకు డత్వమును పాక్షికముగ నగు.

అనితిని = అంటిని.   వినితిని = వింటిని.

అనుతఁ = అంటఁ   వినుతఁ = వింటఁ

అనుదురు అందురు అండురు.

102. ధాత్వంత యకారములకు తాలవ్యాచ్చు పరమగుచో సకార మాదేశమగును.

చేయు + ఎఁ = చేసెఁ   చేయు + ఇ = చేసి.

103. ఇట్లు ఇతరమైన సంధివిధులు ఊహ్యంబులు.

—:0:—

నా మ ప్ర క ర ణ ము.

104. నామములు ఏడువిధములు; ౧. సామాన్యనామములు.
౨. సంజ్ఞానామములు.
౩. సముదాయనామములు.
౪. ధాతుజన్యపురుషనామములు.
౫. భావనామములు.
౬. సంఖ్యానామములు.
౭. సర్వనామములు.

౧. సామాన్యనామము, ఒకజాతికిఁజేరిన వ్యక్తులను సామాన్యముగా బోధించునది; ఉ. పశువు, పక్షి, గోవు, మనుష్యుఁడు, మొదలయినది.

౨. సంజ్ఞానామము. ఒకవ్యక్తిని అనఁగా వస్తువును మాత్రము బోధించేనది. రాముఁడు, కృష్ణుఁడు, బుక్కరాయఁడు, అశోకుఁడు, కాళిదాసుఁడు.

౩. సముదాయనామము, సమూహమును బోధించునది; ఉ. బ్రాహ్మణ్యము 'బ్రాహ్మణసమూహము.' లోకము 'జనులసమూహము.' మొ.

౪. ధాతుజన్యపురుషనామము, ధాతువువలనఁ బుట్టి కాలత్రయమునుజూపుచు వాఁడు వారు మొదలయిన విభక్తిప్రత్యయములను

బొందునది; ఉ. చేయువాఁడు, చేయుచున్నవాఁడు, చేసినవాఁడు. మొ.

౫. భావనామము, — భావమనఁగా శుద్ధమయిన ధాత్వర్థము. దానిని బోధించునది; ఉ. వచ్చుట, తెచ్చుట, పోవుట, ఆడుట; రాక, పోక, ఆట; రామి, తేమి, పోమి, ఆడమి. మొ.

౬. సంఖ్యానామము. — సంఖ్యను సంఖ్యేయమును బోధించునట్టిది. సంఖ్యేయమనఁగా సంఖ్యచేయఁబడినది; ఉ. (సంఖ్య) ఒకటి, రెండు, మూఁడు, నాల్గు. (సంఖ్యేయము) ఒకఁడు, ఇరుగురు, ముగ్గురు, నలుగురు. మొ.

౭. సర్వనామము. — వాక్యమునందు నామములకు బదులుగా వచ్చునది; ఉ. వాఁడు, వీఁడు, ఎవఁడు, నేను, నీవు. మొ.

105. నామములు పురుషభేదమును బట్టి మూఁడు విధములు.

౧. ప్రథమపురుషము.
౨. మధ్యమపురుషము.
౩. ఉత్తమపురుషము.

సర్వనామేతరములయిన యన్ని నామములును, వాఁడు వీఁడు మొదలయిన సర్వనామములును ప్రథమపురుషమనఁబడును.

౧. నీవు, మీరు. ఈవు, ఈరు మధ్యమపురుషమనఁబడును.

౨. నేను, ఏను; నేము, మేము, ఏము ఉత్తమపురుషమనఁబడును.

106. నామములకు లింగవచనవిభక్తులుగలవు.

పుంలింగము,	పురుషవాచకము.
స్త్రీలింగము.	స్త్రీవాచకము.
నపుంసకలింగము.	మనుష్యులు, దేవతలు వీరికంటె నితరమయిన జంతువులను నిర్జీవ వస్తువులను తెలుపునది.

ఈలింగములు మూఁడువిధములఁ దెలుపఁబడును.

౧. ప్రత్యయముచేత.

పుం.	స్త్రీ.
చిన్నవాఁడు.	చిన్నది.
పెద్దవాఁడు.	పెద్దది.
ఆటకాఁడు.	ఆటకత్తె.
సొగసుకాఁడు.	సొగసుకత్తె.
ఒకఁడు	ఒకతె.
బోయఁడు	బోయత.
బోయవాఁడు.	బోయది.
వ్రేఁడు.	వ్రేత.
బల్లిదుఁడు.	బల్లిదురాలు.
జెట్టిదుఁడు.	జెట్టిదురాలు.
రాజు.	రాణి.
దేవర.	దేవేరి.

పుం.	స్త్రీ.
పుత్రుఁడు	పుత్రి.
గుణవంతుఁడు.	గుణవతి, గుణవంతురాలు.
జ్ఞానవంతుఁడు.	జ్ఞానవతి, జ్ఞానవంతురాలు.
వగలాఁడు.	వగలాఁడి.
చెంచు.	చెంచెత.
చాకి	చాకిత.
మాతులుఁడు	మాతులాని
ఆచార్యుఁడు	ఆచార్యాని.

౨. ముందొకపదముచేర్చుటచేత,

మగబిడ్డ.	ఆఁడుబిడ్డ.
కోడెదూడ.	పెయ్యదూడ
కుఱ్ఱదూడ,	పడ్డదూడ.
పుంజుకోడి	పెట్టకోడి.

3. వేఱువేఱుమాటలు ఉపయోగించుటచేత,

తండ్రి	తల్లి.
తాత	అవ్వ.
మగఁడు.	పెండ్లము.
అన్న.	అక్క.
అల్లుఁడు	కోడలు.
పిత.	మాత.
వరుఁడు.	వధువు.
తమ్ముఁడు	చెల్లెలు.
కొడుకు.	కూఁతురు.

పుం.	స్త్రీ.
పుంజు.	పెట్ట.
ఎద్దు	ఆవు.
పోతు.	పెంటి.
గోదా.	గోడిగ.

వచనములు రెండు.—౧ ఏకవచనము.
౨ బహువచనము.

ఏకవచనము=ఒకవస్తువును బోధించునది; ఉ. రాముఁడు, కృష్ణుఁడు, వనము, ధనము, లత, నది, తరువు, మొ.

బహువచనము.=ఒకటికి అధికమయిన సంఖ్య గలిగిన వస్తువులను బోధించునది; ఉ. రాములు, కృష్ణులు, వనములు, ధనములు, లతలు, నదులు, తరువులు, మొ.

107. నామములకును ఇతరనామములకును, నామములకును ఆఖ్యాతములకును, అర్థమందుఁగలుగు సంబంధములను దెలుపునట్టి రూపభేదములు విభక్తులనఁబడును. ఈవిభక్తులు ప్రత్యయములచేఁ దెలుపఁబడును.

విభక్తిప్రత్యయములు:—

అండు, అఁడు, ఉండు, ఉఁడు, అది, ది, అము, అమ్ము, అంబు మొదలయినవి—ప్రథమైకవచనంబునందగు.

అలు, ఉలు, లు, అరు, ఉరు, రు, అవి, వి మొదలయినవి—ప్రథమా బహువచనంబునందగును.

అన్, ఇన్, ఉన్, గురించి. కూర్చి—ద్వితీయ.
అన్, చేతన్, చేన్, తోడన్, తోన్. చేసి—తృతీయ.
కి, కు, కయి. కొఱకు—చతుర్థి.
కంటెన్, వలనన్. పట్టి, ఉండి. తొట్టి, లెన్, చేసి—పంచమి.
కి, కు, అ, ఇ. ఉ, అన్. ఇన్—షష్ఠి.
అన్, ఇన్, ఉన్, అందు, లోన్, లోపలన్—సప్తమి.

108. వీనిలోఁ గొన్ని శుద్ధప్రత్యయములు. ఇతరములు పదములు. ప్రత్యయములకు పూర్వమయినస్వరమే యంతము నందు ఉచ్చారణార్థముగా వచ్చును. అకారాది ప్రత్యయము నకు ఎకారాది ప్రత్యయమునకును అంతమునందు ఉకారము వచ్చును. వీనికి నుదాహరణములం గ్రిందఁ జూడుము.

శుద్ధ విభక్తిప్రత్యయములకు ఉదాహరణములు.

ద్వి.	అన్	లతనుజూచెను.
	ఇన్	హరినిజూచెను.
	ఉన్	శంభువునువేఁడెను.
తృ.	అన్	పంటనుగొఱికెను.
చ.	కి	హరికిపంపనము.
	కు	శంభునకుమంగళము.
ష.	ఇ	రామునియాజ్ఞ, గురునియుపదేశము.
	అ	మనపుస్తకము, పాఁపఱేఁడు, ఇనుపదారి.
	ఉ	దేశంపుజనులు
స.	అన్	ఇంటనున్నాఁడు.
	ఇన్	మదినిదలఁచెను.

109. విభక్తిప్రతిరూపకములు పదాంతమునందు వచ్చి విభక్త్యర్థములనిచ్చు నామ క్రియాపదములు.

చేతన్, చేన్, తోడన్, తోన్, కొఱకు, వలనన్, కంటెన్ లోన్, లోపలన్—ఇవి విభక్త్యంతములైన నామములు.

పట్టి, ఉండి, తొట్టి, చేసి, కూర్చి, గుఱించి—క్త్వార్థకక్రియలు ఇవి పూర్వపదములతోఁ జేరి విభక్త్యర్థములనిచ్చును.

క. కు. కయి. కయియందు కె కు లకు అయి చేర్పఁబడియున్నది. అయి అగుధాతు క్త్వార్థకము.

చేతన్ మొదలయినవి షష్ఠ్యంతమయిన నామముతోఁ జేరి తృతీయాద్యర్థముల నిచ్చును.

ఉ. రామునిచేతన్ = చేయి + అన్. చేతన్ = 'హస్తమునందు' అనఁగా హస్తమును సాధనముగాఁ జేసికొని అనియర్థము.

తోడన్ = తోడు + అన్. తోడన్ = 'సహవాసమునందు'. తోడు. 'సహవాసము' 'సంగము' 'చేరిక'. రాముని తోడన్ 'రామునియొక్క సహవాసమునందు' అనియర్థము.

కొఱకు = కొఱ + కు. కొఱ 'ప్రయోజనము', రామునికొఱకు 'రామునియొక్క ప్రయోజనమునకు' అనియర్థము.

వలనన్ = వలను + అన్. వలను 'పక్షము' 'పార్శ్వము' వలనన్ 'పార్శ్వమునందు'.

ఉ. రామునివలనన్ = 'రామునియొక్క పార్శ్వమందు' అనఁగా రాముఁడు హేతువుకాఁగా నని యర్థము.

కోలెన్=కొలెన్=కొనన్. తుమున్నంతావ్యయము. 'కొనఁగా' అనియర్థము.

ఉ. నాటన్ గోలెన్=నాటన్+కోలెన్. నాటన్ 'నాటియందు' కోలెన్ 'కొని' 'ఆదినమందుకొని' అనఁగా 'ఆదినము మొదలుకొని' అనియర్థము. కొనన్‌పదముయొక్క నకారమునకు లత్వము. అకారమునకు ఎత్వము.

లోన్=లో+అన్. అ. ఉళ్లాల్. ఉళ్-లో, అల్-చేతన్

ఉ. ఇంటిలోన్ 'ఇంటియొక్క లోభాగమునందు'.

లోపలన్=లోపలు+అన్.

ఉ. ఇంటిలోపలన్='ఇంటియొక్క లోభాగమునందు'.

పట్టి=పట్టు+ఇ. క్త్వార్థకము ఇప్రత్యయము. పట్టి 'గ్రహించి'.

ఉ. చేయుటంబట్టి=చేయుటను+పట్టి. 'చేయుటవలన'.

ఉ. ఉండి=ఉండు+ఇ. 'నిలిచి'.

పర్వతమునుండి 'పర్వతమునందుండి' 'పర్వతమునువిడిచి'

ఉ. తొట్టి=తొట్టు+ఇ. 'ఆరంభించి' తొట్టు 'స్పృశించు' 'ఆరంభించు'.

'వనకేళీకౌతుకమునఁజనియెను శర్మిష్ఠఁదొట్టి సఖులెల్ల ముదంబునఁ గొలిచిరాఁగ'. భార. ఆ.—శర్మిష్ఠఁదొట్టి 'శర్మిష్ఠను మొదలుగాఁగొని' అనియర్థము.

ఉ. చేసి=చేయు+ఇ. చేయుధాతువుయొక్క క్త్వార్థకరూపము. వచ్చుటంజేసి 'వచ్చుటను కారణముగాఁజేసి' 'వచ్చుటచేతన్' అనియర్థము.

కూర్చి, గుఱిచి, అ. కుఱి 'గురుతుచేయు' అనుధాతువు వలనఁ బుట్టిన తె. గుఱుచు అనుధాతువునకు క్త్వార్థకరూపము.

కి - కు - ప్రత్యయములు ప్రయోగమునందు విభక్తి ప్రతిరూపకశబ్ద తుల్యంబులు కాఁబట్టి విభక్తి ప్రాతిపదికములతోఁ జేర్పఁబడును.

ఈ కికు ప్రత్యయములమూలరూపము పూర్ణశబ్దముగానుండ వలయు. అది చింత్యము.

ఉ. రామునికి, కృష్ణునికి, శంభునకు—రామునికయి, కృష్ణునికయి, శంభునకయి. అ. రామనుక్కాయి. క. రామనిగాగి.

యొక్క- అ. ఉడయ ఇదిమాత్రము నామవిశేషణము.

ఉ. రామునియొక్క. అ. రామనుడైయ.

విభక్తిప్రత్యయములు.

110. ఉండు. ఉఁడు ప్రత్యయములు తత్సమదేశ్య పదంబులకు వచ్చును.

ఉ. (తత్స.) కృష్ణుండు, కృష్ణుఁడు, గోవిందుండు, గోవిందుఁడు. దామోదరుండు, దామోదరుఁడు, శివుండు, శివుఁడు,

(తద్భ. దే.) అక్కజుండు, అక్కజుఁడు, కందుండు, కందుఁడు, కొమరుండు, కొమరుఁడు, చందరుండు, చందరుఁడు, జముండు, జముఁడు, మొక్కలుండు, మొక్కలుఁడు; కావలుండు, కావలుఁడు. బెట్టిదుండు, బెట్టిదుఁడు, బెడిదుండు, బెడిదుఁడు.

బెట్టిదుండు=బెట్టి+ఉండు. (బెట్టు=ఉద్ధతి.) బెట్టియుండు - బెట్టిదుండు. యాకు దాదేశము.

బెడిదుండు=బెడి+ఉండు. (బెడి=బెడిదము=క్రౌర్యము) దీనియందును యాకు దాదేశము.

వీనిలోఁ గొన్నింటికి స్త్రీలింగమునందు ఆలు ప్రత్యయమును నపుంసకలింగమునందు అము ప్రత్యయమును జేర్పఁబడును.

బల్లిదము, బల్లిదురాలు, కొమరురాలు.

111. అండు, అఁడు ప్రత్యయములు తద్భవదేశ్యములందు మాత్రము వచ్చును.

ఉ. గండఁడు.	క. గండను.
మిండఁడు.	,, మిండను.
మగఁడు.	అ. మగ౯.
మనమఁడు.	,, మఱుమగన్.
రాయఁడు.	సం. రాజ.
పాపఁడు.	
బాఁపఁడు.	అ. పార్పా౯. సం. బ్రాహ్మణ.
ముదుకఁడు.	ముదువన్.
ప్రేఁడు.	సం. పల్లవ. అ. పల్లవ౯.
కయిరఁడు =	'ఒకజాతిగుఱ్ఱము'
కత్తళఁడు =	'తెల్లనిగొరిజ తోఁక నెంద్రుకలు గలనల్లని గుఱ్ఱము'=కత్తలాని. సం. కర్తలాణః
జన్నఁడు =	'ఒకజాతిగుఱ్ఱము'.
నీలఁడు =	'నీలవర్ణముగలగుఱ్ఱము'.
పులియఁడు=	'పులివలెశౌర్యముగలకుక్క'

కయిరఁడు మొదలయినవి పుంలింగప్రత్యయాంతములయినను నపుంసకలింగమందుఁ బ్రయుక్తము లగును.

112. పగతుఁడు మార్తుఁడు విల్తుఁడు ఈశబ్దములలో ప్రత్యయవకారమునకు తాదేశము.

ఉ. పగరుఁడు = పగవుఁడు. అ. పగైవన్, 'శత్రువు'; పగై, తె. పగ, 'ద్వేషము' (గట్టు), విల్తుఁడు=విల్లవుఁడు. అ. విల్లవన్. విల్, తె. విల్లు.

మార్తుఁడు. అ. మాఱువాన్, మాఱు 'వేఱయి యుండుట'

113. కొన్ని పదంబులందు అందు, ఉందు ప్రత్యయముల యొక్క ఆద్యములయిన అచ్చులకు లోపము అగును.

కల్లరీఁడు = కల్లరి+వాఁడు=కల్లరియఁడు = కల్లరీఁడు. కల్లరి 'అసత్యము పలుకువాఁడు'. ఈశబ్దమునకు వాఁడు ప్రత్యయముచేరఁగా కల్లరివాఁడు అనినిలుచును. ఆకారమునకు హ్రస్వాదేశమురాఁగా కల్లరివఁడు అనియగును. వర్ణసమీకరణవిధిచే వకారమునకు యకారాదేశము వచ్చెను. ఇకార యకారములకు ఈకారాదేశము రాఁగా కల్లరీఁడు అని సిద్ధించెను.

మొక్కలీఁడు = మొక్కలి+వాఁడు; మొక్కలి=ముష్కరుఁడు.

అటమటీఁడు=అటమట+వాఁడు, 'అటమట కలిగినవాఁడు;' అటమట=వంచన. అటమటశబ్దము యొక్కతుదియకారము ఇకారము కాఁగా, వాఁడు ప్రత్యయము యొక్కఆకారమునకు హ్రస్వమును, వకారమునకు యకారాదేశమును, ఇకార యకారములకును ఈయాదేశమును పూర్వమువలె వచ్చినవి.

కమ్మతీఁడు = కమ్మతము+వాఁడు. ములోపము. మిగిలినవి పూర్వమువలె.

కొండీఁడు = కొండెము+వాఁడు. ములోపము. కొండెవాఁడు. ఎకారమునకు ఇత్వము. మిగిలినవి పూర్వమువలె.

ఎకిమీఁడు = యజమానుండు = ఎకిమానుండు = ఎకిమాండు = ఎకిమీఁడు. యకారమునకు ఎత్వము. జకారమునకు కిత్వము. నులోపము. ఆకారమున కీత్వము.

అట్టిఁడు = అట్టి + వాఁడు. "ఈవసుధాధినాథులజయించినయట్టిఁడ." భార. ఆది.

ఇట్టిఁడు = ఇట్టి + వాఁడు. "ఎఱుఁగమె మేపురమతం డిట్టిఁడగుట." భార. శా.

ఎట్టిఁడు = ఎట్టి + వాఁడు. "ఎట్టిఁడునాని జేతుఁడు." రా. సు.

ఱేఁడు = అ. ఇఱైవన్.

ఇఱైవఁడు. వన్ ప్రత్యయము వకారమునకు యత్వమయినది.

ఇఱైయఁడు = ఱేయఁడు = ఱేఁడు.

114. వృద్ధాదులకు ఉండు ప్రత్యయాంతరూపమును ఉకారాంతరూపమును గలవు.

వృద్ధుండు	మూర్ఖుండు	చార్వాకుండు	నీచుండు	గృహస్థుండు.
వృద్ధు	మూర్ఖు	చార్వాకు	నీచు	గృహస్థు.

వృద్ధు అని ఉకారాంతరూపమునకుఁగారణము—వృద్ధర్గళ్ అను అఱవబహువచనము సంశ్లేషముచే వృద్ధులుఅనిరూపమునుపొందెను. ఈ ఈసంశ్లేష రూపమునందు ఉలు అనుభాగము బహువచనప్రత్యయముగా గ్రహింపఁబడుటచే వృద్ధు అనురూపము ఏకవచనమునందు సిద్ధించెను. అఱవములో వృద్ధర్గళ్ అను బహువచనరూపము వృద్ధాళ్ అని గ్రామ్యభాషయందయి తెనుంగునందు వృద్ధులు అను రూపమువచ్చెను.

115. అసురశబ్దమునకు అసురుఁడు అసుర అని రెండు రూపములుగలవు.

అ. అసురర్గళ్ అసురాళ్ అనియాఱును. అసురాళ్ తెనుఁగున అసురలు అయ్యెను. అసురలుశబ్దమును అసుర + అలు అని విభజింపఁగా, అసురశబ్దము ఏకవచనమునకు సిద్ధించె.

116. అల్లె ధూతాదిశబ్దములకు అకారాంత రూపము పాక్షికముగఁ గలుగును.

దూతుండు, దూత; యోధుండు, యోధ; శుంఠుండు, శుంఠ.

117. మహద్వాచకములయిన ఉకారాంతశబ్దములకు ఉ ప్రత్యయము బహుళముగ నగు. దానికిని ప్రాతిపదికాంత్యోకారమునకును నడుమ వకారాగమంబగును.

ఉ. విష్ణువు = విష్ణు + వ్ + ఉ. పక్షమున విష్ణుఁడు.
శంభువు = శంభు + వ్ + ఉ. పక్షమున శంభుఁడు.
వసువు = వసు + వ్ + ఉ. పక్షమున వసుఁడు.

అమహద్వాచకములకు ఉప్రత్యయము నిత్యముగానగు.

ఉ. తరువు = తరు + వ్ + ఉ.
మధువు = మధు + వ్ + ఉ.
ధేనువు = ధేను + వ్ + ఉ.
గోవు = గో + వ్ + ఉ.

ఉప్రత్యయము నపుంసకలింగములకు నిత్యమగుటంజేసి తరువు మొదలయినవానికి వేఱురూపములు లేవు.

118. కద్రూశబ్దమునకు అప్రత్యయమును అంతోకారమునకు హ్రస్వమును అగును.

ఉ. కద్రువ=కద్రూ+వ్+అ. కద్రువ 'నాగమాత'

119. ఋకారాంతంబులందు సామాన్యముగా సంస్కృత ప్రథమైకవచనముయొక్క ఆకారమునకు హ్రస్వాదేశము చేయుటచేతనును, విధాత్రాదిశబ్దములందు పాక్షికముగా ప్రాతిపదికమునకు ఉండు ప్రత్యయము చేర్చి ఉలోపము చేయుటచేతనును ప్రథమైకవచనములు సిద్ధించును.

ఉ. భ్రాత	సం.	భ్రాతా.
జామాత	,,	జామాతా.
కర్త	,,	కర్తా.
భర్త	,,	భర్తా.
హర్త	,,	హర్తా.
పిత	,,	పితా.
మాత	,,	మాతా.
విధాత. / విధాతృఁడు	,,	విధాతా.
ధాత. / ధాతృఁడు	,,	ధాతా.
దాత / దాతృఁడు.	,,	దాతా.
సవిత / సవితృఁడు.	,,	సవితా
నేత / నేతృఁడు.	,,	నేతా

120. దీర్ఘాంతశబ్దంబుల యంతస్వరంబునకు హ్రస్వంబగు.

ఉ. రమ — రమా.
వనిత — వనితా.
లక్ష్మి — లక్ష్మీ.
గౌరి — గౌరీ.

ఏకాక్షరంబునకు హ్రస్వంబురాదు.

ఉ. క్ష్మా, భా, శ్రీ, స్త్రీ, భీ, ధీ.

అపవాదము; భ్రూ, గోశబ్దములకు ఉప్రత్యయంబగును.

ఉ. భ్రూవు = భ్రూ+వ్+ఉ. గోవు=గో+వ్+ఉ.

121. భూ నౌ శబ్దములకు ఇప్రత్యయమును ఊకారమునకు హ్రస్వమును ఔకారమునకు ఆవాదేశమును అగును.

ఉ. భువి. = భూ+వ్+ఇ.
నావి, నావ్ + ఇ; నావయనియుఁ గలదు.

122. కంధరాదిశబ్దములకుఅము ప్రత్యయంబు పాక్షికంబుగనగు.

ఉ. కంధరము, నాసికము, భిక్షము, దంష్ట్రము, గ్రీవము, ఉల్కము. అముప్రత్యయంబు లేనిపక్షమున—కంధర, నాసిక, భిక్ష, దంష్ట్ర, గ్రీవ, ఉల్క అను రూపములు సిద్ధించును.

123. చరిత్రాదుల అముప్రత్యయముయొక్క ముకారిమునకు పాక్షికముగ లోపంబగు.

ఉ. చరిత్రము—చరిత్ర, అలకము—అలక, మొ. చరిత్రము, అలకము, అభిలాషము, అక్షతము.

ఘోషము, తరంగము, భ్రమము, విజృంభణము, వధము, వేగము, స్ఫురణము, హంసము.

చరిత్రములు చరిత్రాలు అనివచ్చి చరిత్రలు అని కాం గా, అలుప్రత్యయము బహువచన ప్రత్యయముగా గ్రహించిన యెడల చరిత్ర అని ఏకవచనమునకు వచ్చును.

పక్షాంతరము;

కన్నడమున జ్ఞానము అనుపదము-మకారమునకు వకారాదేశము వచ్చుటచే జ్ఞానవు అనిమాఱును. పాక్షికముగ వుకారములోపించిన జ్ఞాన అనియు వచ్చును. అట్లే తెనుంగునను చరిత్రాదులకు ములోపము వచ్చును.

124. హలంతమునకు సామాన్యముగ మూఁడులింగములలోను ఉప్రత్యయము వచ్చును. ప్రత్యయ పూర్వమయిన హల్లునకు ద్విత్వంబు అగును.

ఉ. మరుత్తు, దిక్కు, కకుప్పు, రాట్టు, వాక్కు.

125. దీర్ఘమునకు పరమయిన హలునకు ద్విత్వంబు బహుళంబుగనగు.

ఉ. వాక్కు, వాకు; రాట్టు స్వరాట్టు, స్వరాటు,

126. మద్వద్వసంతములు (మత్ వత్ వస్ అంతములు) అయినవానికి తఱుచుగ సంస్కృతమునందు ప్రథమాద్వివచనాదులయందు వచ్చురూపములలో నొకటి ప్రాతిపదిక మగు, ఉండు. ఉఁడు ప్రత్యయములును ఆ ప్రాతిపదికముల కగు.

ఉ.	శ్రీమత్	శ్రీమంత్	శ్రీమంతుఁడు.
	గుణవత్	గుణవంత్	గుణవంతుఁడు.
	హనుమత్	హనుమంత్	హనుమంతుఁడు.
	విద్వస్	విద్వాంస్	విద్వాంసుఁడు
	భగవత్	భగవంత్	భగవంతుఁడు.

హనుమత్, భగవత్ శబ్దములకు హనుమానుండు హనుమఁడు, హనుమ భగవానుండు అనియు రూపములు గలవు.

పైఁజెప్పిన పదములలో స్త్రీలింగమునందు అంతముగా వచ్చెడి ఈకారమునకు తెనుంగునందు హ్రస్వమగును.

శ్రీమతి	శ్రీమతీ	శ్రీమత్.
గుణవతి	గుణవతీ	గుణవత్.
విదుషి	విదుషీ	విద్వత్.

వీనికి శ్రీమంతురాలు, గుణవంతురాలు, విద్వాంసురాలు అనియు రూపములు వచ్చును.

127. ముదాదులకు అము ప్రత్యయము వచ్చును.

ఉ.	ముదము	= ముద్	+ అము.
	ఉపానహము	= ఉపానహ్	+ అము.
	స్రజము	= స్రజ్	+ అము.
	నీవృతము	= నీవృత్	+ అము.

వెనుకటి రెంటికిని స్రక్కు, నీవృత్తు అని సామాన్యరూపమును గలదు.

128. నాంత పుంవాచక నామముయొక్క ప్రథమైకవచనమునందు అంత్యాచ్చునకు హ్రస్వమగు.

ఉ. విశ్వకర్మ	విశ్వకర్మా
కృష్ణవర్త్మ	కృష్ణవర్త్మా. 'అగ్ని'
అశ్వత్థామ	అశ్వత్థామా.
యువ	యువా. 'యౌవనము గలిగినవాఁడు.'
యజ్వ	యజ్వా. 'యజమానుఁడు.'
దేవశర్మ	దేవశర్మా.
బ్రహ్మ	బ్రహ్మా. 'బ్రహ్మదేవుఁడు,' 'బ్రాహ్మణుఁడు,' 'ఋత్విక్కు.'

దేవశర్ముండు అని నకారాంత మనుష్యనామమునకు వచ్చును.

129. ఇమనిచ్ప్రత్యయాంత శబ్దమునకు అంతనకారము లుప్తమగును. లుప్త నకారరూపమునకు అము ప్రత్యయము పాక్షికముగ నగు.

ఉ. మహిమ	మహిమము.
అణిమ	అణిమము.
గరిమ	గరిమము.
లఘిమ	లఘిమము.
ప్రథిమ	ప్రథిమము.
ప్రేమ	ప్రేమము.

130. నాంత నపుంసకశబ్దముయొక్క ప్రథమైకవచనమునకు తెనుంగున అముప్రత్యయము అగును.

ఉ. కర్మము	కర్మ.	వర్మము	వర్మ.
శర్మము	శర్మ.	మర్మము	మర్మ.
చర్మము	చర్మ.	పర్వము	పర్వ.
బ్రహ్మము	బ్రహ్మ 'వేదము' 'తత్త్వము' 'తపస్సు.'		

131. ఆత్మన్ శబ్దమునకు ఆత్మము, ఆత్మ, ఆత్ముండు అని మూఁడురూపములు వచ్చును.

132. జగత్ ఇంద్రజిత్ శబ్దములకు తకారలోపము పాక్షికంబుగ నగు.

లుప్తతకారమయిన జగత్ శబ్దమునకు అముప్రత్యయము వచ్చును.

ఉ. జగము జగత్తు.

ఇంద్రజి [illegible] ఇంద్రజిత్తుండు అని

[illegible] రూపంబు[illegible]

133. పుంలింగమయిన రాజన్ శబ్దముయొక్క అంతమునకు ఉకారాదేశం బగు.

ఉ. రాజు, మహారాజు, ఖగరాజు.

నపుంసకలింగమగుచో నకారలోపమును అముప్రత్యయమును అగును.

రాజము, పర్వతరాజము, వృక్షరాజము.

134. సకారాంతములయొక్క అంత సకారమునకు లోపంబు బహుళంబుగానగు. సలోపముకాఁగా మనసు మొదలగు వానికి అముప్రత్యయమును ధన్వాదులకు ఉప్రత్యయమును వచ్చును. అర్చి మొదలైనవానికి నారెండునురావు. సలోపము లేనిపక్షమున మనస్ మొదలయిన వానికి అంత సకారమునకు ద్విత్వము వికల్పంబుగ నగును.

ఉ. ఉరము ఉరస్సు.

వక్షము వక్షస్సు.

అర్చి రోచి		అర్చిస్సు.
తమము		తమస్సు.
ఆయువు		ఆయుస్సు.
మనము	మనస్సు	మనసు.
శిరము	శిరస్సు	శిరసు.
సదము	సదస్సు	సదసు.
సరము	సరస్సు	సరసు.

పయస్ వయస్ శబ్దములకు సలోపంబు కలుగదు. పయంబు అనియుఁగలదని కొందఱు చెప్పుచున్నారు. ప్రయోగములు ఉండినయెడల గ్రాహ్యము.

135. కొండొక పుల్లింగసాంతశబ్దంబుల అంత సకారమునకు లోపము విభాషనగును. లోపమయిననుగాకున్నను ఉండు ప్రత్యయము నిత్యముగ నగు.

ఉ. అంగిరుండు	అంగిరసుండు	అంగిరస్
ప్రచేతుండు	ప్రచేతసుండు	ప్రచేతస్
ఉగ్రశ్రవుండు	ఉగ్రశ్రవసుండు	ఉగ్రశ్రవస్.
ఊర్ధ్వరేతుండు	ఊర్ధ్వరేతసుండు	ఉర్ధ్వరేతస్.
విష్టరశ్రవుండు	విష్టరశ్రవసుండు	విష్టరశ్రవస్

136. వేధః పురోధశ్శబ్దములకు సలోపమును పురోధశ్శబ్దమున సలోపములేనిపక్షమున ఉండుప్రత్యయమును అగును.

ఉ. వేధ వేధస 'బ్రహ్మ'
పురోధ పురోధసుఁడు 'పురోహితుఁడు'.

137. ద్యుహృచ్ఛబ్దములకు దివి హృదియగు.

ఉ. దివి　ద్యుస్　'స్వర్గము,　'ఆకాశము'
హృది　హృత్　'మనస్సు'

138. కలన్వాదులకు ఏకవచనమునందు కుప్రత్యయంబు స్వార్థంబునందు వికల్పముగనగు. *

ఉ. కలను, కలంకు, కలఁకు;

కలను, కెలను, కొఱను, కొలను, గవను, నెఱను, ప్రాను, వరను, వలను, ఇవి కలన్వాదులు.

(వీనిబహువచనములను చూడుము.)

139. రేన్వాదులకు గు ప్రత్యయంబు వైకల్పికంబు.

ఉ. రేను, రేఁగు; గోను, గోఁగు.

140. ఏకవచనమునందు అడుగ్వాదులకు గుప్రత్యయమును నిష్కాదులకు కప్రత్యయమును వెలఁగాదులకు గప్రత్యయమును నిత్యముగను అగును.

ఉ. అడుగు = అ. అడి + గు. అడి శబ్దముయొక్క తుది ఇకారమునకు వర్ణసమీకరణ విధిచే ఉత్వము.

మడుగు = అ. మడి + గు. ఇదియు పైయట్లగు.

కొంగు = అ. కొనై + గు = కొన్ + గు. ఐకారలోపము; నకారమునకు అనుస్వారాదేశము.

* క్రియాప్రకరణములో ౧౬-వ పుట చూడుము.

ఏనుఁగు	అ.	యానై + గు. ఇచ్చటనర్థానుస్వారమునకు కారణము లేదు.
పీనుఁగు	,,	పిణమ్ + గు.
నిప్పుక		నిప్పు. అ. నెరుప్పు.
ఎమ్ముక		ఎమ్ము. అ. ఎలుంబు.
చిలుక	అ.	కిళి.
ఎలుక	,,	ఎలి.
మంచుక		మంచు.
వెలఁగ	అ.	విళ.
గానుఁగ	,,	కాణమ్.

ప్రథమా బహువచనములు.

141. అరు, రు ప్రత్యయములు వారు, వీరు, మీరు, ఎవరు, దాసరి, దేవర శబ్దంబులందు వచ్చును.

దాసరిశబ్దంబున ఇకారమును దేవరశబ్దంబున అకారమును అంత ప్రత్యయములుగా వచ్చెను, అయినను అవిస్వరూపప్రత్యయములు గావు.

ఉ. అ. దాసరవర్ = దాసరివారు.
దేవరవర్ = దేవరవారు.

అంతమందు వారు ప్రత్యయము లుప్తము కాఁగా దేవర దాసరి శబ్దంబులు సిద్ధంబులయ్యె. ఇట్లేయేకవచనమున దాసన్ శబ్దమువలన సాతనిశబ్దము వచ్చెను.
(క్రియా. ౧౦-వ పుట - చూ.)

దేవేరి— ఇది దేవరశబ్దమునకు స్త్రీలింగమున వచ్చురూపము.

142. అకారాంతంబులకు అలుప్రత్యయము.

ఉ. లతలు, రమలు, కద్రువలు, పితలు.

అఱవములో సురర్ గళ్ అనునది సురాళ్ అని మాఱి సురలు అని తెనుంగునవచ్చినట్లు, లతైగళ్-లతాళ్-లతలు అని వచ్చెను.

143. ఇతరశబ్దములకు ఉలుప్రత్యయంబు.

ఉ. రాములు, వృద్ధులు, బల్లిదులు, హరులు, మనువులు, వనములు, రాజులు, రాసులు.

రామర్ గళ్, రామాళ్-రామలు అని వికారమును బొంది వర్ణసమీకరణవిధిచే లకారమునకు పూర్వమయిన అకారమునకు ఉత్వము రాఁగా రాములు.

144. ఆకారపూర్వక లకారాంతశబ్దములకు ఉలుప్రత్యయము చేర్పఁగా పదాంత లకారమునకు రేఫాదేశము.

ఉ. బాలురు = బాల + ఉరు. లకారమునకు రేఫాదేశము వర్ణవిభేదన విధిచేత వచ్చుచున్నది. 52వ-విధి చూడుము.

145. పగతుండు, అల్లుండు, నెయ్యుండు, బలియుండు ఈ శబ్దములకును బహువచనమునందు ఉరుప్రత్యయము చేర్పఁబడును.

ఉ. పగతురు, బలియురు, అల్లురు, నెయ్యురు.

పగశబ్దమునకు వరుప్రత్యయమురాఁగా పగవరు అని వచ్చును. అ. పగైవర్ రేఫమునకు పూర్వమయిన

అకారమునకు వర్ణసమీపకరణ విధిచే ఉత్వము. వ
కారమునకు తత్త్వము.

146. అందు ప్రత్యయాంత శబ్దములకు బహువచన
మందు రుప్రత్యయ మగును.

ఉ. గండందు—గండంద్రు, మిండందు—మిండంద్రు.

అ. గండఁ—గండరు. అనియుండఁగాఁ దెనుంగున—
గండఁడు—గండరు అని అరుప్రత్యయముతో రా
వలయు. అజవమునందువలె తెనుంగునందును అరు
అను బహువచన ప్రత్యయమును గండశబ్దమునకుఁ
జేర్పవలయునే కాని గండఁడు అను ఏకవచన రూప
మునకు జేర్చుట అశాస్త్రీయము. అట్లుచేయుట
వాడుకను బట్టియే. కన్నడమునందు గండందిరు అను
బహువచనమును చూడుము.

147. కాఁడు, గాఁడు ప్రత్యయాంత శబ్దములకు బహువ
చనమందు వికల్పముగ రుప్రత్యయమగు. రు ప్రత్యయము రా
నియెడ ఉలు ప్రత్యయమును, ఉలు ప్రత్యయముయొక్క ఆద్యో
కారమునకు లోపమును, రలలకు ఱత్వమునగు.

ఉ. విలుకాఁడు	విలుకాంద్రు.
వేఁడుకకాఁడు	వేఁడుకకాంద్రు.
వేఁటకాఁడు	వేఁటకాంద్రు.
చెలికాఁడు	చెలికాంద్రు.
అందగాఁడు	అందగాంద్రు.
బేరగాఁడు	బేరగాంద్రు.
విలుకారులు	విలుకాఱు.

వేఁటకారులు వేఁటకాఱు.
వేఁడుకకారులు వేఁడుకకాఱు.

148. తేఁడుప్రభృతులకు బహువచనమున ఉలుప్రత్యయము. ప్రత్యయాద్యుకారమునకు పాక్షికముగ లోపము.

ఉ. కోఁడులు, కోండ్లు. కమ్మతీఁడులు-కమ్మతీండ్లు.
ఎకిమీఁడులు, ఎకిమీండ్లు. కల్లరీఁడులు కల్లరీండ్లు.
అటమటీఁడులు, అటమటీండ్లు.

149. అట్టిఁడ్వాదులకు బహువచనమందు ండు లోపమును రు ప్రత్యయమును అగును.

ఉ. అట్టిఁడు—అట్టిరు, ఇట్టిఁడు—ఇట్టిరు, ఎట్టిఁడు—ఎట్టిరు.
అట్టివాఁడు అట్టిఁడు అని వచ్చినట్లు అట్టివారు అట్టిరు అని వచ్చినది.

150. కలన్వాదుల బహువచనము నందు కులు ప్రత్యయమును రేన్వాదులకు గులు ప్రత్యయమును గాన్వాదులకు గలు ప్రత్యయమును నిత్యముగను అగును.

ఉ. కలను	కలంకులు	అ. కలంగళ్
కెలను	కెలంకులు.	
కొఱను	కొఱంకులు.	
కొలను	కొలంకులు.	అ. కుళంగళ్
గవను	గవంకులు.	
నెఱను	నెఱంకులు.	అ. నిఱంగళ్, నిఱమ్. 'వక్షస్థలము.'
మ్రాను	మ్రాఁకులు.	అ. మరంగళ్

వీనియందు కులుప్రత్యయము.

రేను	రేఁగులు.		
గోను	గోఁగులు.		
ఏనుఁగు	ఏనుఁగులు.	అ.	య్యానైగళ్.
పీనుఁగు	పీనుఁగులు.	,,	పిణంగళ్.
అడుగు	అడుగులు.	,,	అడిగళ్.
మడుగు	మడుగులు.	,,	మడిగళ్.
కొంగు	కొంగులు.	,,	కునెగళ్.

ఈపదములయందు గులుప్రత్యయము.

ఎముక	ఎముకలు	అ.	ఎన్బుగళ్.
ఎమ్ముక	ఎమ్ముకలు		
ఎలుక	ఎలుకలు.	,,	ఎలిగళ్.
చిలుక	చిలుకలు	,,	కిళిగళ్.
మడక	మడకలు	,,	మడిగళ్.
నిప్పుక	నిప్పుకలు	,,	నెఱుప్పుగళ్.

ఈపదంబులయందు కలుప్రత్యయము.

గానుఁగ	గానుఁగలు	అ.	కాణంగళ్.
వెలఁగ	వెలఁగలు	,,	విళగళ్.

వీనియందు గలు ప్రత్యయము.

ఇట్లు కలు, కులు, గలు, గులు ప్రత్యయములచే సిద్ధించిన రూపములలో క కార గ కారములను ఏకవచనప్రాతిపదికముతోఁ జేర్చిమిగిలిన అలు ఉలులను బహువచనప్రత్యయములుగా వైయాకరణులు గ్రహించుటచేత ఏకవచనమునందులేని రూపములు సిద్ధించినవి.

పైఁజెప్పినపదముల ఏకవచనరూపములను జూడుము.

151. ల్లుకార లికారాంత నామములకు లుప్రత్యయము చేరఁగా మొదటి లకారములకు వైకల్పికము నత్వము అగును.

ఉ. ఇల్లు + లు = ఇన్లు = ఇండ్లు; నలలకు నడుమ డకారాగమము.

కొడవలి + లు = కొడవన్లు = కొడవండ్లు; పైఁజెప్పినది. డకారమునకును నకారమునకును నడుమ ఉకారము రాఁగా ఇండులు కొడవండులు అను రూపములువచ్చును.

పైశబ్దములకు ఉలుప్రత్యయము చేరఁగా ఇల్లులు, కొడవలులు, కొడవళులు, కొడవళ్లు ఇల్లులు అను రూపములు వచ్చును.

ఇట్లు కళ్లు, పల్లు, ముల్లు, విల్లులకు రూపం బెఱుంగునది.

152. రాశి, పేశి, పరదేశి, రాజి, వాజి, రోచి, వీచి మొదలగు వానికి ఉలు ప్రత్యయము పరమగునపుడు వానియందలి తాలవ్య హల్లులకు దంత్యములాదేశములగును.

ఉ. రాసులు, పేసులు, పరదేసులు, రాజులు, వాజులు, రోచులు, వీచులు, ఇత్యాదులు.

153. కూఁతుశబ్దమునకు రువర్ణంబం తాగమంబుగనగు.

ఉ. కూఁతురు -ఈశబ్దము అరుప్రత్యయము చేరిన బహువచనము. ఏకవచనముగాఁ గ్రహింపఁబడుట చేత దానికి బహువచన ప్రత్యయము తిరిగి చేర్పఁబడెను.

154. కొన్నిపదములందు బహువచనప్రత్యయములయం దుండెడు రులులకు అకారాదేశ మగును.

ఉ. పగవరులు = పగఱు. ఇంపతులు = ఇందఱు.
వేటకారులు = వేటకాఱు ఎంపరులు = ఎందఱు.
అందరులు = అందఱు. కొందరులు = కొందఱు.

155. చెయ్యులు అనుపదమునకు ఉలుప్రత్యయమురాఁగా లకారములకు లోపమును రెండులకారములకును అకారంబును ఆదేశంబగు.

ఉ. చెయ్యఱు = చెయ్యులు + ఉలు చెయ్యులు అనునది ఉలుప్రత్యయాంతమయినబహువచన రూపము. దానితో ఉలు ప్రత్యయము తిరిగిచేర్పఁబడినది.

156. కొన్నిపదంబులందు రులుప్రత్యయముల రేఫలకారములకు సంయోగము రాఁగా ఆరేఫలకారములకు నకార రేఫములు క్రమముగా ఆదేశము లగును. ఆనకార రేఫములకు నడుమ డకార మాగమమయి వచ్చును.

ఉ. వారు = వాండ్రు + వారు + ఉలు = వార్ + లు = వారు. రకారమునకును నకారము. వాన్ + రు = వాన్ + డ్ + రు = వాండ్రు. ఉలుప్రత్యయము యొక్క ఆద్యోకారమునకును వారు శబ్దము యొక్క అంత్యోకారమునకును లోపము

వాఁడు శబ్దమునకు రుప్రత్యయము రాఁగా వాంఁడ్రు అనివచ్చినది అని చెప్పినను తగును. కన్నడమునందు అవందిర్ అనుబహువచనమును జూడుము.

157. ఆల్వాదులకు ఉరుప్రత్యయంబు బహువచనమునం దగును. పదాంత ప్రత్యయాద్యుకారములకు లోపమును పూర్వ లకారమునకు నకారాదేశంబును అగును. నకారలకారములకు రెంటికి నడుమ డకార మాగమ మగును.

ఉ. ఆంఁడ్రు = ఆలు + ఉరు = ఆల్ + రు = ఆన్ + డ్ + రు. ఇట్లు చెలియలు - చెలియండ్రు, చెల్లెలు - చెల్లెండ్రు, కోడలు - కోడండ్రు, మఱఁదలు - మఱఁదండ్రు, జవరాండ్రు, మనుమరాండ్రు, కొమరాండ్రు, ఇవి ఆల్వాదులు.

చెల్లెలు మొదలయినవి అలు ప్రత్యయాంతమయిన బహువచనము ఏకవచనముగా గ్రహింపఁబడుటచేత తిరిగి బహువచనప్రత్యయము చేర్పఁబడును.

158. బహువచనంబుపరంబగునపుడు పదాంతములయిన ట డ ర ల ఉయక్షరములయుత్వంబునకులోపంబు వైకల్పికంబు.

ఉ. గోఁటులు,	గోంట్లు.	గోరులు,	గోర్లు.
తుంటులు,	తుంట్లు.	నీవిరులు,	నీవిర్లు.
చీటులు,	చీట్లు.	కాలులు,	కాళ్లు.
గుండులు,	గుండ్లు.	మొసలులు,	మొసళ్లు.
తూఁడులు,	తూండ్లు.	పాలులు,	పాళ్లు.

158. ఏకపదంబునందు సంయుక్తపరమయిన ఖండబిందువునకు పూర్ణాదేశంబు నిత్యముగ నగును.

ఉ. వాండ్రు, కోండ్లు, ఏండ్లు, తూండ్లు, తేంట్లు, తూంట్లు, కండ్లు, ముండ్లు, ఫుండ్లు.

159. బహువచనము పరం బగునపుడు అసంయుక్తమయిన డలరఱలు అంతమందు గలిగిన శబ్దములయొక్క ఉపధలయిన డలరఱలకు అలఘు ళకారంబు బహుళంబుగ నగు.

ఉ. త్రాడులు, త్రాళులు, గుమ్మడులు, గుమ్మళులు, మొగిలులు, మొగిళులు, గోరులు, గోళులు, ఏఱులు, ఏళులు.

160. ఉలుప్రత్యయోకారము లోపింపఁగా లకారము ళత్వమును బొందును.

ఉ. త్రాళ్లు, గుమ్మళ్లు, మొగిళ్లు, గోళ్లు, ఏళ్లు.

161. చేను, మీను, పేను, రేయి, వ్రాయి, వేయి, ఱాయి, ఈశబ్దముల యంత్యవర్ణములకును ఉలు ప్రత్యయముయొక్క మొదటి ఉకారమునకును లోపమగును.

ఉ. చేను + ఉలు = చేలు. వ్రాయి + ఉలు = వ్రాలు.
మీను + ఉలు = మీలు. వేయి + ఉలు = వేలు.
పేను + ఉలు = పేలు. ఱాయి + ఉలు = ఱాలు.
రేయి + ఉలు = రేలు. ఱాయిశబ్దమునకు ఱాళ్లు అనియు రూపము కలదు.

162. ఆవు, జాము, మీసము, చుట్టము, ఈశబ్దములకు పై జెప్పిన లోపము వికల్పముగానగు.

ఉ. ఆవు + ఉలు = ఆలు, ఆవులు.
జాము + ఉలు = జాలు, జాములు.
మీసము + ఉలు = మీసలు, మీసములు.
చుట్టము + ఉలు = చుట్టలు, చుట్టములు.

163. నపుంసకైక వచనమయిన అము ప్రత్యయమునకు ఇన్ ప్రత్యయ నకారమును ఉలు ప్రత్యయమును పరములగునపుడు ముకారమునకు లోపమును దానికి పూర్వమయిన అచ్చునకు దీర్ఘమును పాక్షికంబుగ నగును.

ఉ. దినమునన్ దినానన్ వజ్రములన్ వజ్రాలన్.
దినములు దినాలు పగడమునన్ పగడానన్.
దినములన్ దినాలన్ పగడములు పగడాలు.
వజ్రమునన్ వజ్రానన్ పగడములన్ పగడాలన్.
వజ్రములు వజ్రాలు కతమునన్ కతనన్
దీనికి దీర్ఘంబులేదు.

ఇన్ప్రత్యయము యొక్క ఇకారమునకును ఉలు ప్రత్యయముయొక్క ఉకారమునకు లోపము.

ఇన్ప్రత్యయము షష్ఠీవిభక్తి ప్రత్యయముగా వచ్చుచున్నది. అఱవమునందును దినమునన్ అనురూపమునకు సరియయి 'దినత్తినాల్' అనునది వచ్చుచున్నది. దినత్తినాల్ = దినత్తు + ఇన్ + ఆల్. అట్లేదినమునన్ = దినము + ఇన్ + అన్ = దినమునన్.

ఈసూత్రముచే మీసము చుట్టము శబ్దముల ముకారమునకు లోపమును దానిపూర్వాచ్చునకు దీర్ఘమును పాక్షికముగ నగు.

ఉ. చుట్టములు = చుట్టాలు.

మీసములు = మీసాలు. పైసూత్రముచే మీసలు చుట్టలు అనియు రూపములు గలవు.

164. గోయి మొదలగువానికి ఉలుప్రత్యయము పరము కాఁగా యకారమునకు తత్వము.

ఉ. గోయి + ఉలు = గోతులు. చేసి అనుపదనమునందు ఇ ప్రత్యయము చేరఁగా, యకారమున కు సత్వమువచ్చినదానిని చూడుము.

గోయి, చేయి, దాయి, నూయి, వాయి, నేయి, రోయి ఇవి గోయిప్రభృతులు.

ప్రాలు తౌలు వేలు వీనియందు ఈకార్యము లేనిదానిని చూడుము.

165. విభక్తి ప్రతిరూపక పదములు నామములతోఁజేరి విభక్త్యర్థములందు వచ్చు పదములు. దానికి పూర్వమైన పద స్వరూపము విభక్తి ప్రాతిపదిక మనఁబడును.

రామునిచేతన్ అనుదానియందు చేతఁ అనునది విభక్తి ప్రతిరూపక పదము తృతీయార్థము నిచ్చి రామునియను విభక్తిప్రాతిపదికమునకు పరముగా వచ్చినది. 'రామునిచేతఁ' అనునది యౌగికార్థముచేత రామునియొక్క చేతియందు చేతిచేతఁ అని అర్థమిచ్చి నప్పటికిని రామశబ్దమునకు తృతీయా

విభక్తి రూపముగా గ్రహింపఁబడి(రామేణ) అనియర్థము నిచ్చుచున్నది.

166. ఏకవచనమునందు అందు ఉందు ప్రత్యయము అంతమందుఁగలిగిన నామములు విభక్తి ప్రాతిపదికమునందు ఇకారాంతముగనుండును. ఉందు ప్రత్యయమునకు పరంబుగను కు ప్రత్యయమునకు పూర్వముగను, ఈ ఇ ప్రత్యయమునకు అత్వము వైకల్పికము.

బహువచనమందు అలు ఉలు అంతమందుఁ గలిగిన శబ్దములు అకారాంతములుగను, అరు ప్రత్యయమును తజ్జన్యమయిన వురు గురు మొదలయిన ప్రత్యయములును అంతమందుఁ గలిగినవి అకారాంతముగను ఇకారాంతముగను నుండును.

ఈ విభక్తి ప్రాతిపదికములన్నియు షష్ఠ్యంత నామములు. అంతమందుండు అకార ఇకారములు షష్ఠీవిభక్తి ప్రత్యయములు. అకారము కన్నడమందును అరవమునందును వచ్చును.

	క.	తె.
ఉ.	రామన	రాముని.
	రామర	రాముల.
	అవన	వాని.
	అవర	వారి.
	ఆతన	ఆతని.

ఏకవచనము.		బహువచనము.
రామునిచేతన్	రాముచేతన్	రాములచేతన్
రామునికి		రాములకు
రామునకు		

రామునియొక్క	రాముయొక్క	రాములయొక్క
బల్లిదునిచేతన్	బల్లిదుచేతన్	బల్లిదులచేతన్
బల్లిదునికి బల్లిదునకు		బల్లిదులకు
బల్లిదునియొక్క	బల్లిదుయొక్క	బల్లిదులయొక్క
మగనిచేతన్		మగలచేతన్
మగనికి		మగలకు
మగనియొక్క		మగలయొక్క
బాలునిచేతన్	బాలుచేతన్	బాలురచేతన్
బాలునికి బాలునకు		బాలురకు
బాలునియొక్క	బాలుయొక్క	బాలురయొక్క
పగతునిచేతన్	పగతుచేతన్	పగతురచేతన్
పగతునికి పగతునకు		పగతురకు
పగతునియొక్క	పగతుయొక్క	పగతురయొక్క
గురువుచేతన్		గురువులచేతన్
గురునిచేతన్	గురుచేతన్	గురులచేతన్
గురువునకు గురునకు		గురువులకు
గురునికి		గురులకు
గురువుయొక్క		గురువులయొక్క
గురునియొక్క	గురుయొక్క	గురులయొక్క
		పలువురచేతన్
		పలువురకు
		పలువురయొక్క

రాముచేతన్ మొదలయినపదములలో ఇప్రత్యయమునకును తత్పూర్వమయిన నకారమునకును లోపము.

మగనకు అని కుప్రత్యయమునకు పూర్వము అకారము రాదు.

167. అ, ఇ, ఈ అంతమందుఁ గలిగిన నామములకు ఏక వచనమునందు విభక్తి ప్రాతిపదికములయొక్క తుదిని అ, ఇ ప్రత్యయములు లోపించియుండును.

పిత,	పితచేతన్,	పితయొక్క.
లత,	లతచేతన్,	లతయొక్క.
అన్న,	అన్నచేతన్,	అన్నయొక్క.
అమ్మ,	అమ్మచేతన్,	అమ్మయొక్క.
శ్రీ,	శ్రీచేతన్,	శ్రీయొక్క.
స్త్రీ,	స్త్రీచేతన్,	స్త్రీయొక్క.
గౌరి,	గౌరిచేతన్,	గౌరియొక్క.
హరి,	హరిచేతన్,	హరియొక్క.
రవి,	రవిచేతన్,	రవియొక్క.
లక్ష్మి,	లక్ష్మిచేతన్,	లక్ష్మియొక్క.

168. నపుంసకోకారాంతనామంబుల ఏకవచనమునకు అందు అన్ కి ప్రత్యయముతప్ప మిగిలిన విభక్తిప్రతిరూపక ప్రత్యయములు పరంబగునపుడు విభక్తి ప్రాతిపదికముయొక్క అంతప్రత్యయమయిన.ఇన్ ఇప్రత్యయమునకు లోపము.

ఉ. తరువుచేతన్ తరువుయొక్క
తరువువలనన్ తరువుకంటెన్
తరువునకు తరువునందు
తరువునన్.

ఈకార్యంబు పుంలింగోకారాంత పదంబులందు అన్ని విభక్తులయందు పాక్షికము.

విష్ణువుచేతఁ	విష్ణునిచేతఁ *
విష్ణువందు	విష్ణునందు
	విష్ణునియందు.

169. సర్వనామంబులలో విభక్తిప్రాతిపదికములు ఏకవచనమునందు ఇకారాంతముగను, బహువచనమునందు అకారాంతముగను ఇకారాంతముగను ఉండును.

వాఁడు,	వానిచేతఁ,	వానికి,	వానియొక్క.
వీఁడు,	వీనిచేతఁ,	వీనికి,	వీనియొక్క.
ఎవఁడు,	ఎవనిచేతఁ,	ఎవనికి,	ఎవనియొక్క.
అది,	దానిచేతఁ,	దానికి,	దానియొక్క.
ఇది,	దీనిచేతఁ,	దీనికి,	దీనియొక్క.
ఎది,	దేనిచేతఁ,	దేనికి,	దేనియొక్క.
వారు,	వారిచేతఁ,	వారికి,	వారియొక్క.

* విష్ణుని మొదలయిన రూపంబులందు ఉండు నకారము రాముని కృష్ణుని మొదలయినవానియందు ఉండెడి ప్రత్యయములోని అనుస్వార సంబంధమయినట్లు (రాముండు + ఇ = రాముం + ఇ = రామున్ + ఇ; డులోపము), విష్ణుఁడు అని దాని ఉండుప్రత్యయమునకు సంబంధించినది (అనఁగా విష్ణుఁడు + ఇ = విష్ణుని; డులోపము.) అని ఆక్షేపింపఁగూడదు. విష్ణుండు శబ్దమునందుండు ఉండుప్రత్యయము తరువు మొదలయిన అమహదర్థ కోకారాంత నామములకును మహదర్థక మను శబ్దంబునకును రాకుండుటచేతను, సామాన్యముగా అఱవము కన్నడము ఈభాషలలోను ఉకారాంతశబ్దంబులకు ఉండుప్రత్యయమునకు ప్రకృతియయిన అన్ అనుప్రత్యయము రామిచేతను, అఱవమునందును కన్నడమునందును సమస్తోకారాంతములకు ఇనాగమము వచ్చుటచేత, విష్ణుని, గురుని మనువునకు తరువునకు మొదలయిన పదంబులందలి నకారము ఇనాగమసంబంధమయినది యని తెలియవలసినది.

వారలు,	వారలచేతన్,	వారలకు,	వారలయొక్క.
	వాండ్రచేతన్,	వాండ్రకు,	వాండ్రయొక్క.
వీరు,	వీరిచేతన్,	వీరికి,	వీరియొక్క.
వీరలు,	వీరలచేతన్,		వీరలయొక్క.
ఎవరు,	ఎవరిచేతన్,	ఎవరికి,	ఎవరియొక్క.
ఏవారు,	ఏవారిచేతన్,	ఏవారికి,	ఏవారియొక్క.
ఏవారలు,	ఏవారలచేతన్,	ఏవారలకు,	ఏవారలయొక్క.
అందఱు,	అందఱచేతన్,	అందఱకు,	అందఱయొక్క.
	అందఱిచేతన్,	అందఱికి,	అదఱియొక్క.
ఇందఱు,	ఇందఱచేతన్,	ఇందఱకు,	ఇందఱయొక్క.
	ఇందఱిచేతన్		ఇందఱియొక్క
ఎందఱు,	ఎందఱచేతన్,	ఎందఱకు,	ఎందఱయొక్క.
	ఎందఱిచేతన్,	ఎందఱికి,	ఎందఱియొక్క.

దాని, దీని, దేని అనుపదంబులందు ఏకవచనంబున అన్ ఇప్రత్యయములు రెండును చేరి వచ్చినవి.

దాని = అ. అదన్ + ఇ

= దాని. క. అదర

దీని = అ. ఇదన్ + ఇ

= దీని. క. ఇదర

దేని = అ. ఎదన్ + ఇ

= దేని. క. ఎదర

తెనుంగుపదంబులందు ఇప్రత్యయము అధికముగా వచ్చినది.

170. కొన్ని విభక్తిప్రాతిపదికములందు ఏకవచనమునందు పైఁజెప్పిన ఇ ప్రత్యయమురాఁగా పదాంతహల్లులు మాఱును.

త్రాడు,	త్రాటిచేతన్.	త్రాటియొక్క.
కాడు,	కాటిచేతన్,	కాటియొక్క.

నూరు,	నూటిచేతన్,	నూటియొక్క.
నీరు,	నీటిచేతన్,	నీటియొక్క.
నూఱు,	నూటిచేతన్,	నూటియొక్క.
కన్ను,	కంటిచేతన్,	కంటియొక్క.
మిన్ను,	మింటిచేతన్,	మింటియొక్క.
విల్లు,	వింటిచేతన్,	వింటియొక్క.
పల్లు,	పంటిచేతన్,	పంటియొక్క.
వాయి,	వాతిచేతన్,	వాతియొక్క.
నూయి,	నూతిచేతన్,	నూతియొక్క.
మన్ను,	మంటిచేతన్,	మంటియొక్క.
గోరు,	గోటిచేతన్,	గోటియొక్క.
ఏఁడు,	ఏఁటిచేతన్,	ఏఁటియొక్క.
ఏఱు,	ఏటిచేతన్,	ఏటియొక్క.
పగలు,	పగటిచేతన్,	పగటియొక్క.
ఇల్లు,	ఇంటిచేతన్,	ఇంటియొక్క.
ఊయి,	ఊతిచేతన్,	ఊతియొక్క.

ఇట్లు కూడు, నాడు, పూఁడు, కాడు, గోయి, చేయి, దాయి నేయి, రోలు, మొదలయినవి.

171. కొన్ని విభక్తి ప్రాతిపదికములందు ఏకవచనము నందు ఇప్రత్యయమునకు ముందు ప్రాతిపదికమునకు పరంబుగ ఇన్ ప్రత్యయము వచ్చును. ఇదియు షష్ఠీవిభక్తి ప్రత్యయము. కన్నడమునందు ఈ ఇన్ ప్రత్యయమునకు పరముగ అప్రత్యయము వచ్చును.

తె.	అ.	క.
గురుని	గురువిన్	గురువిన
విష్ణుని	విష్ణువిన్	విష్ణువిన

172. కొన్ని విభక్తిప్రాతిపదికములకు ఇన్—ఇ ప్రత్యయములు రెండును వచ్చునపుడు ఇ ప్రత్యయమునకు మునుపు నకారమునకు ద్విత్వమును, రెండవ నకారమునకు టాదేశమును, టకారమునకు మునుపుండెడు నకారమునకు బింద్వాదేశమును అగును. ఆదేశబిందువునకును పాక్షికముగ లోపము.

పేరు	—పేరిటిచేతన్	పేరిటియొక్క	పేరిటియందు
	పేరిచేతన్	పేరియొక్క	పేరియందు
	పేరింటిచేతన్	పేరింటియొక్క	పేరింటియందు
పగలు	—పగలిటిచేతన్	పగలిటియొక్క	పగలిటియందు
	పగటిచేతన్	పగటియొక్క	పగటియందు
	పగలింటిచేతన్	పగలింటియొక్క	పగలింటియందు
అన్ని	—అన్నిటిచేతన్	అన్నిటియొక్క	అన్నిటియందు
	అన్నింటిచేతన్	అన్నింటియొక్క	అన్నింటియందు
రెండు	—రెండిటిచేతన్	రెండిటియొక్క	రెండిటియందు
	రెండింటిచేతన్	రెండింటియొక్క	రెండింటియందు
ఏమి	—ఏమిటిచేతన్	ఏమిటియొక్క	ఏమిటియందు
నూఱు	—నూఱిటిచేతన్	నూఱిటియొక్క	నూఱిటియందు

నూటి పగటి అను రూపమునందు రేఫలకారములకు టకారాదేశమువచ్చినది 170-వ విధి చూడుము. నూఱిటి పగలిటి అను రూపములందు ఇన్ ఇ ప్రత్యయములు వచ్చినవి.

ఇట్లు మొదలు, అన్ని, కొన్ని, ఇన్ని, ఎన్ని; మూఁడు, నాల్గు, మొదలయిన సంఖ్యాశబ్దములు వీని విభక్తిప్రాతిపదికములు వచ్చును.

173. క్రిందు, మీఁదు, ముందు, వెనుకు, మాపు, మొదలయిన శబ్దములకు విభక్తిప్రాతిపదిక రూపమునకు అన్ ఇ ప్రత్యయములు చేరును. నకారమునకు టత్వము.

క్రింద	క్రిందటిచేతఁ	క్రిందటియొక్క	క్రిందటియందు.
మీఁద	మీఁదటిచేతఁ	మీఁదటియొక్క	మీఁదటియందు.

174. అఱ్ఱు, కొఱ్ఱు, గొఱ్ఱు, మిఱ్ఱు, ఈశబ్దములకు ఇన్ ఇ ప్రత్యయములు చేర్పఁబడును. ఇనాగమముయొక్క నకారమునకు తకారము ఆదేశము. తృతీయాసప్తమీ ప్రత్యయము అన్ పరమగునపుడు ఇనాగమముయొక్క ఇకారమునకు లోపము.

అఱ్ఱు అఱితిచేతఁ అఱితియొక్క అఱితియందు అఱుతఁ.

ఇట్లు గుఱించి, చేతఁ, తోడఁ, వలనఁ, యొక్క, అందు అనువిభక్తి ప్రతిరూపకపదములు అ ఇ ప్రత్యయాంతములైన నామములతోవచ్చి విభక్త్యర్థములను బోధించును.

175. కి కు ప్రత్యయములు పదములు కానివి యయినప్పటికిని అవి విభక్తిప్రతిరూపక పదతుల్యములు. మిగిలినవి శుద్ధ ప్రత్యయములు.

176. సప్తమీ ద్వితీయా ప్రత్యయము అన్ చేరునపుడును కొన్ని పదంబులందు షష్ఠీప్రత్యయము ఇన్ వచ్చుచున్నది. కారణము మృగ్యము.

హరి	హరినిన్	తరువు	తరునన్.
గురు	గురునిన్	అది	దానన్. / దానిన్.
వనము	వనమునన్		

177. అ, ఆ, ఇ, ఈ, అంతమందు గలిగినవి, అమహదర్థకోకారాంతములు వీనికి ద్వితీయయందు అన్ ఇన్ ఉన్ ప్రత్యయములు క్రమముగాఁ జేర్పఁబడును.

లతన్, వనితన్ రమన్, పితన్, అంతన్ ఇంతన్ ఎంతన్; అంత ప్రత్యయము ఆకారము.

హరిన్ గిరిన్, నదిన్ మదిన్, తుదిన్ రాశిన్ రాజిన్; అంత ప్రత్యయము ఇకారము.

శ్రీన్, స్త్రీన్, హ్రీన్, ధీన్, తరువున్, బాహువున్.

ఆవున్, మావున్, భావున్, అంతప్రత్యయము ఉకారము.

178. ఉండు ఉఁడు, అండు అఁడు, ప్రత్యయములంతమందు గలిగిన నామంబులకు ఇన్ ప్రత్యయము ద్వితీయయందువచ్చును. డు లోపముకాఁగా ఉండు ఉఁడు ప్రత్యయముల అనుస్వార స్థానములోనుండెడు నకారమునకును ఇన్ ప్రత్యయముయొక్క ఇకారమునకును పాక్షికముగ లోపము.

రాముండు } + ఇన్ = రామున్ + ఇన్ = రామునిన్, రామున్.
రాముఁడు }

అల్లుండు } + ఇన్ = అల్లున్ + ఇన్ = అల్లునిన్, అల్లున్.
అల్లుఁడు }

గండండు } + ఇన్ = గండన్ + ఇన్ = గండనిన్.
గండఁడు }

మగండు } + ఇ = మగన్ + ఇన్ = మగనిన్.
మగఁడు }

అంతప్రత్యయము ఇకారము.

179. ఉండు ఉఁడు ప్రత్యయములు పాక్షికముగఁ జేర్పఁబడు పుంలింగనామములకు పైఁజెప్పిన రూపములతో వేఱురూపములును గలవు.

దయాళుండు / దయాళుఁడు	దయాళునిన్	సవితృండు	సవితృనిన్.
దయాళువు	దయాళువున్	సవితృఁడు	సవితృన్.
	దయాళున్	సవిత	సవితన్.
గురుండు / గురుఁడు	గురునిన్.		
	గురున్.		
గురువు	గురువున్.		

180. ఉకారము అంతప్రత్యయముగాఁ గలిగిన ఉకారాంత తత్సమశబ్దములకు ద్వితీయయందు ఉన్ ప్రత్యయము పరముకాఁగా, ఆ అంతప్రత్యయమునకును తత్పూర్వమయిన వకారమునకును పాక్షికముగా లోపము.

తరువు	తరువున్
	తరున్
బాహువు	బాహువున్
	బాహున్
బిందువు	బిందువున్
	బిందున్

దయాళున్ గురున్ మొదలయినవి వులోపముచేత సిద్ధించుచున్నవి. పై సూత్రముచేత దయాళునిన్ గురునిన్ అను రూపములందు నికారలోపముచేతను రావచ్చును.

181. ఇన్ ఇ షష్ఠీవిభక్తి ప్రత్యయములు చేరునపుడు, ఆదేశంబు బొందునట్టి గోయి, వాయి, నోరు, నీరు, మొదలగు నామంబులకు ద్వితీయావిభక్తి ప్రత్యయము వచ్చునపుడు పైఁ జెప్పిన ఆదేశమ్మువచ్చును.

గోయి	గ్గోతి	గోతిన్
వాయి	వాతి	వాతిన్
నోరు	నోటి	నోటిన్ నోరిన్
నీరు	నీటి	నీటిన్
త్రాడు	త్రాటి	త్రాటిన్

182. ప్రథమైక వచనమునందు కుప్రత్యయము పాక్షికముగఁ గలిగిన కలన్వాదులకు ప్రథమైకవచనమునందువలె రెండు రూపములు ద్వితీయాదులందును ఏకవచనంబునందు గలవు.

కలను
కలంకు } కలనిన్ కలంకున్.

కెలంకు
కెలను } కెలనిన్ కెలంకున్.

183. సంబంధార్థక మయిన ఇప్రత్యయము రాఁగా అన్ ఇనాగమములును, ఇనాగముయొక్క నకారమునకు టత్వము మొదలయిన కార్యములును కలిగిన నామములకు ద్వితీయా విభక్తిప్రత్యయము పరమగునపుడు ఇనాగమము మొదలయిన కార్యములు వచ్చును.

వేయి	వేయిటి	వేయిటిన్
పేరు	పేరిటి	
	పేరి	పేరిన్

పగలు	పగలిటి	పగలిటన్
	పగటి	పగటన్
రెండు	రెండిటి	రెండిటన్
	రెంటి	రెంటన్
నూఱు	నూఱిటి	నూఱిటన్
	నూటి	నూటన్
క్రిందు	క్రిందటి	క్రిందటన్.
మీఁదు	మీఁదటి	మీఁదటన్.
అఱ్ఱు	అఱుతి	అఱుతన్.
కొఱ్ఱు	కొఱుతి	కొఱుతన్.

184. సప్తమీ విభక్తియందు అన్ ప్రత్యయము, ఉకారాంతము, అము ప్రత్యయాంతము, ఇకారాంతము అయిన నపుంసకలింగ పదములకు పాక్షికముగాఁ జేర్పఁబడును. కలన్వాదులయందు కు ప్రత్యయాంతరూపములకు ఈ అన్ ప్రత్యయము చేర్పఁబడదు. కు ప్రత్యయము లేని రూపములకు అన్ ప్రత్యయము పాక్షికముగ వచ్చును.

తరువు	తరువునన్	తరునన్	— దీనియందు అన్ షష్ఠీవిభక్తిప్రత్యయము ఇన్ ప్రత్యయముతోఁ జేరి వచ్చెను. ఉ. తరువినాల్.
వనంబు	వనంబునన్		దీనియందును ఇన్ ప్రత్యయముతోఁ జేరివచ్చెను. ఉ. వనమునాల్.

మది	మదిన్.	అన్ ప్రత్యయము యొక్క అకారమునకు లోపము.
తుది	తుదిన్.	

త్రాఁడు	త్రాఁటన్,	తృ.	స.	త్రాఁటిన్	ద్వి.
కన్ను	కంటన్	,,	,,	కంటిన్	,,
విలు	వింటన్	,,	,,	వింటిన్	,,
చేయి	చేతన్	,,	,,	చేతిన్	,,
కొడవలి	కొడవటన్	,,	,,	కొడవటిన్	,,
వేయి	వేయిటన్	,,	,,	వేయిటిన్	,,
ఱాయి	ఱాతన్	,,	,,	ఱాతిన్	,,
మేను	మేనన్	,,	,,	మేనిన్	,,
చేను	చేనన్	,,	,,	చేనిన్	,,
కలను	కలనన్	,,	,,	కలనిన్	,,
ఏఁడు	ఏఁటన్	,,	,,	ఏఁటిన్	,,
గోరు	గోటన్	,,	,,	గోటిన్	,,
ఊరు.	ఊరన్	,,	,,	ఊరిన్	,,
పేరు	పేరిటన్	,,	,,	పేరిటిన్	,,
	పేరన్	,,	,,	పేరిన్	,,
కాడు	కాటన్	,,	,,	కాటిన్	,,
పగలు	పగలిటన్	,,	,,	పగలిటిన్	,,
	పగటన్			పగటిన్	,,
క్రిందు	క్రిందన్	,,	,,	క్రిందిన్	,,
	క్రిందటన్	,,	,,	క్రిందటిన్	,,
మీఁదు	మీఁదన్	,,	,,	మీఁదిన్	,,
	మీఁదటన్	,,	,,	మీఁదిటిన్	,,
అన్ని	అన్నిటన్	,,	,,	అన్నిటిన్	,,
పెక్కు	పెక్కిటన్	,,	,,	పెక్కిటిన్	,,

రెండు	రెండింటన్	తృ.	స.	రెండిటిన్	ద్వి
	రెంటన్	,,	,,	రెంటిన్	,,
మూఁడు	మూఁడిటన్	,,	,,	మూఁడిటిన్	,,
	మూటన్	,,	,,	మూటిన్	,,

త్రాటిమొదలయిన ఉదాహరణములందు సప్తమీప్రత్యయము అన్ తృతీయార్థమునందును వచ్చును: అన్ ప్రత్యయము చేర్చునపుడు వచ్చునట్టి కార్యములు ద్వితీయా ప్రత్యయము అన్ చేర్చునప్పుడును వచ్చు చున్నవి.

185.	అది	దానన్	దానిన్	క.	అదనన్ను
	ఇది	దీనన్	దీనిన్	,,	ఇదనన్ను
	ఎది	దేనన్	దేనిన్	,,	ఎదనన్ను

వీనిలో సప్తమీ ప్రత్యయము అన్, ద్వితయా ప్రత్యయము ఇన్. ఇవి షష్ఠీ ప్రత్యయమయిన అన్ప్రత్యయముతోఁ జేరి వచ్చుచున్నవి సర్వనామ ప్రకరణమును చూడుము.

—:0:—

సర్వనామప్రకరణము.

186. అ-ఆ, ఇ-ఈ, ఎ-ఏ సర్వనామ విశేషణములు.

వాఁడు, వీఁడు, ఎవఁడు, ఏఁడు.

వారు, వీరు, ఎవరు, ఏరు.

అది, ఇది, ఎది.

అవి, ఇవి, ఎవి.

ఈవు, నీవు.

మీరు, మీరలు, ఈరు, ఈరలు.

నేను, ఏను.

ఏము, మేము, నేము, మనము.

అన్ని, ఇన్ని, కొన్ని, అందఱు, ఇందఱు, ఎందఱు, కొందఱు, పెక్కు, పెక్కులు, పలుగురు, పెక్కురు, పెక్కండ్రు, అట్టి, ఇట్టి, ఎట్టి, అట్టిఁడు, అట్టిరు, ఇట్టిఁడు, ఇట్టిరు, ఎట్టిఁడు, ఎట్టిరు, అట్టిది, అట్టివి, ఇట్టిది, ఇట్టివి, ఎట్టిది, ఎట్టివి, అంత, ఇంత, ఎంత, కొంత.

187. వాఁడు = అ - అవన్. అవన్ + ఉ = అవన్ + డ్ + ఉ = అవండు = వాండు = వాఁడు. డకారాగమమును నకారమునకు అనుస్వారాదేశమును వెనుక ఖండాదేశమును వచ్చినవి.

ఇట్లు, వీఁడు = అ. ఇవన్ + డ్ + ఉ. ఇ + అన్ = ఇయన్ అని యకార ముండవలసినది. దానిస్థానములో అవన్ అనుశబ్దముయొక్క సామ్యముచేత ఇయన్ ఇవన్ అని వచ్చెను.

ఎవఁడు = అ. ఎవన్ + డ్ + ఉ.

ఎ + అన్ = ఎయన్ అని ఉండవలసినది. ఎవన్ అని వైకల్పి
ముగ వెలె వకారముతో వచ్చినది.

అది - అ. అవన్ + ఇ = అవ్ + ఇ + అది. అన్లోపమును
వకారమునకు దకారాదేశమును వచ్చినవి. క్రియాప్రకర
ణములోను అది ప్రత్యయమును చూడుము-

ఇట్లు - ఇది = అ. ఇవన్ + ఇ = ఇవి = ఇది.
ఎది = అ. ఎవన్ + ఇ = ఎవి = ఎది.

ఈ అది ఇది ఎది, అను పదములు స్త్రీలింగమునందు వచ్చెడు ఇ ప్రత్యయమును అవన్ మొదలయిన పదములకు చేర్చుటచేత వచ్చినవి. ఇవి వేఱు. నపుంసకలింగమునందు వచ్చెడు అది మొదలయిన శబ్దములు వేఱు.

వారు = అ - అవర్ + ఉ.
అది = అ. అదు. అదు యొక్క ఉకారమునకు ఇత్వము.
అవి = అ. అవై. అవై యొక్క ఐకారమునకు ఇత్వము.

188. నీవు } ప్రాంతక-ఈన్ + ఉ = ఈను. ప్రా. క. ఈన్ ఏకవచన
ఈవు } బహువచనములకును వచ్చును. దీనికి నకారాగమము
ఆదియందు రాఁగా నీమ్ అనివచ్చును.

ఈ నీమ్ అనునది అఱవములో మీరు అను అర్థము
లోవచ్చును. ఇది అఱవములో చింతామణి అను
ప్రాచీన గ్రంథములో ప్రయోగింపఁబడి యున్నది.

ప్రాచీనకన్నడమందు నీమ్ అను సర్వనామము, మ
కారము నకారమగుటచేతను నీను అని వచ్చినది.
తెనుంగునందు ఆ మకారమునకు వకారాదేశంబు

రాఁగా నీవు అని వచ్చినది. నీమ్ శబ్దమునకు ఈమ్ అనునది రూపాంతరము. ఈ నీమ్, ఈమ్ శబ్దములకు ఉ ప్రత్యయమును అంతమందు చేర్చి మ కారమునకు వకారాదేశమును ఉంచినయెడల ఈవు నీవు శబ్దములు ఏకవచనమునందు సిద్ధించును.

ఈరు
ఈరలు
మీరు
మీరలు

— ఈవుశబ్దమునకు ఉరు అనుబహువచన ప్రత్యయము రాఁగా ఈవురు అని వచ్చినది. ఉకారము లోపింప, ఈరు అనురూపము సిద్ధించును. ఈరు + అలు = ఈరలు ఈరుశబ్దమునకు బహువచనము అలుప్రత్యయము తిరిగి చేర్పఁబడినది.

ఈమ్ శబ్దమునకు, ఉరు ప్రత్యయమును జేర్ప, ఈము రు అని వచ్చును. వర్ణప్లుతి విధిచేత ఈకారము మకారమునకు వెనుక దుమికి ఉకారస్థానములో నిలిచినయెడల మీరు అనిరూపము వచ్చు చున్నది.

ఈమురు = మ్ + ఉ + ఈ + రు.
= మ్ + ఈ + రు.
= మీరు.

మీరుశబ్దమునకు అలు ప్రత్యయముచేర్పఁగా, మీరలు అనుశబ్దము వచ్చుచున్నది.

నీ — నీను అను కన్నడపదముయొక్క ఈకారమునకు హ్రస్వము రాఁగా నిన్ వచ్చును ద్వితీయావిభక్తి ప్రత్యయము ఉన్ రాఁగా, నినున్ అనియు, ఇందలి నకారమునకు ద్విత్వము రాఁగా నిన్నున్ అనియువచ్చును. అరవములో నిన్నై, నున్నై, నిన్నిల్, నున్నిల్, అనియు, కన్నడములో నిన్నం, నిన్నల్లి, అని నిన్ నున్ అను ప్రాతిపదికములు వచ్చును.

ఈ నిన్ అను ప్రాతిపదికము ద్వితీయయందు మాత్రము వచ్చును. నీవుయొక్క ప్రాచీనరూపమైన ఈక్ అను శబ్దమునకు షష్ఠీవిభక్తియందు ఇన అను రూపమువచ్చును. అఱవమునందు విభక్తిప్రతిరూపశబ్దములలో సంబంధార్థకమయిన అప్రత్యయములోపించును. అ. నిన్, క. నిన్న చూడుము. వర్ణవ్యత్యయముచే ఇకారము నకారమునకు వెనుకరాఁగా నీ అనివచ్చును.

ఇన = న్ + అ + ఈ = న్ + ఈ = నీ.

నిన్నుక్, నీది, నీయది, నీదు, నీదుపలక. నీదు = అ. ఉనదు, మూలరూపము ఇనదు, షష్ఠ్యేకవచనము.

మీ—మీరుశబ్దముయొక్క ప్రాచీనరూపమయిన ఈమ్ అనుదాని వలనఁబుట్టిన ఇమ్ అనునది షష్ఠ్యర్థకమయిన అప్రత్యయముతో రాఁగా ఇమ అని వచ్చును. అ. నుమ్, ఉమ్, క. నిమ్మ చూడుము. ఈకారము వర్ణవ్యత్యయవిధిచేత మకారమునకు వెనుకరాఁగా మీ అని వచ్చును. ఇమ = మ్ + అ + ఈ.

మిమ్—ఈన్‌శబ్దమునకు నకారము ఆద్యాగమము వచ్చుటచే నీన్ అని అయి నిన్ అను ప్రాతిపదికమువచ్చునట్లు, ఈమ్ అనుదానికి మకారము ఆద్యాగమమురాఁగా మీమ్ అనురూపమునుబొంది మిమ్ అనివచ్చినది.

మిమ్ముక్, మీది, మీయది, మీపుస్తకము.

189. నేను, ఏను — ప్రా. క. ఆమ్ అనునది మూలరూపము. దీని మకారమునకు నకారాదేశముచేసి నిరర్థకప్రత్యయమయిన ఉకారమునుచేర్పఁగా ఆను అను రూపమువచ్చును. ఆకారమునకు ఏత్వముచేసిన, ఏనువచ్చును. నీవునందు నకారము ఆద్యాగమమయినట్లు ఆను అనుదానికి మొదట నకారాగమమును ఆకారమునకు ఏకారాదేశమునురాఁగా నేనువచ్చును.

నన్ / నా } — ద్వితీయావిభక్తియందు నానుశబ్దముయొక్క ఆకారంబునకు హ్రస్వమురాఁగా నన్ అగును. పైఁజెప్పిన ఆనుశబ్దమువలనను అన్ అనునది పుట్టి షష్ఠ్యర్థకమయిన అప్రత్యయముతోఁ జేరఁగా అన అనునది వచ్చుచున్నది. అ. ఎన్, క. ఎన్న చూడుము. అకారవర్ణప్లుతివిధిచే నకారమునకు వెనుకను పోగా నా అని వచ్చును. నా = న్ + అ + అ.

ఉ. నన్నుఁ, నాపుస్తకము, నాది, నాయది, నాదుపలక, నాదు = అ. ఎనదు.

ఈ నాదు అనుపదము షష్ఠీవిభక్తిరూపము అ. ఎనదు, క. ననదు వలె వచ్చినది. అదు షష్ఠీప్రత్యయము. నాదు అనుదానికి మూలరూపము అనదు అని యుండవలయు.

ఏము / మేము / నేము } — ప్రాత క. ఆమ్. దీనికి ఉప్రత్యయమును ఆకారమునకు పాక్షికముగా ఏకారమునురాఁగా, ఆము, ఏము. నాను అనుపదమునందు నకారాగమము మొదటవచ్చినట్టు ఆము ఏము లకు మకారాగమము వచ్చిన మేము, మాము అనునవి సిద్ధించును. నామ్ అను అరవపదమునకు ఉకారమురాఁగా నాము వచ్చును, ఆకారమునకు ఏత్వమురాఁగా నేము వచ్చును.

మమ్ — మాముయొక్క ఆకారమునకు హ్రస్వమురాఁగా మమ్ అనివచ్చును.

మా — ఆమ్ ఆకారమునకు హ్రస్వమును అప్రత్యయమును రాఁగా అమ వచ్చును. అకారము మకారమునకు వెనుకవచ్చి దీర్ఘముకాఁగా మా. అమ = మ్ + అ + అ = మా.

మనము—నామ్‌శబ్దమునకు అము అను ఉత్తమపురుషబహువచనప్రత్యయముచేర్చి దీర్ఘమును హ్రస్వముచేయఁగా నమము అనివచ్చి వర్ణవ్యత్యయముచేత మనము అగును.

మన—నామ్‌శబ్దమునకు అ అను షష్ఠీవిభక్తి ప్రత్యయమును ఆకారమునకు హ్రస్వమును రాఁగా నమ అనివచ్చును. అ. నమ్, క. నమ్మ. వర్ణవ్యత్యయముచేత నమ మన అయినది.

మాపుస్తకము, మాది, మాయది, మనపుస్తకము, మనది.

190. అన్ని, ఇన్ని, ఎన్ని, కొన్ని.

ఇవి సర్వనామవిశేషణములు; సముదాయార్థకములు.

అ. అనై, క. అని.

,, ఇనై, ,, ఇని.

,, ఎనై, ,, ఎని.

ఇవి నిత్యబహువచనంబులు. మహదర్థకమునందు వరు ప్రత్యయముచేర్పఁగా, అనివరు, అ. అనైవర్, క. అనిఒరు, అనైవరు=అన్వరు. ఇలోపము. అందరు, వకారమునకు దకారము. నకారమునకనుస్వారము.

అందరు అనుదానికి లు ప్రత్యయముచేర్చి రల లకు ఱకారాగమమును చేయఁగా అందఱు. అందరు+లు=అందఱు.

ఱకారమునకు పూర్వమయిన అకారమునకు ఒత్వము పాక్షికముగా వచ్చినయెడల అందొఱు.

ఇట్లే ఇనివలన, ఇందఱు, ఇందొఱు; ఎనివలన ఎందఱు, ఎందొఱు.

కొందఱు. అ. శిల, క. కెల. వీనికి సంబంధమయినది తె. కొన్ని. క. కెల అనునది అని, ఇని, ఎని పదముల సా

వ్యముచేత కెని అని మాఱి కొని అయినది. కొనివరు—కొన్వరు—కొందరు. లు ప్రత్యయము చేరఁగా కొందఱు. అకారమునకు ఒత్వము రాఁగా కొందొఱు.

పలుగ్వురు } పలువురు } — పలశబ్దమునకు వరుప్రత్యయముచేర్పఁగా పలవరు. వర్ణసమీకరణవిధిచేత లవలతోఁ చేరిన అకారములకు ఉత్వము. వకారమునకు పాక్షికముగ గత్వము.

పలుగుండ్రు—పలుగురు అనుశబ్దమునకు లు ప్రత్యయముచేర్చి రలలకు నరాదేశముచేయఁగా పలుగున్రు. నకార రేఫములకు నడుమ డాదేశమురాఁగా పలుగుండ్రు.

పెక్కురు—పలుగురు—పల్గురు. లకారముతోఁ చేరిన ఉత్తునకు లోపము.

—పల్క్కురు. లగలకు కద్వయాదేశము. అత్తున కెత్వమును రాఁగా

—పెక్కురు.

పెక్కుండ్రు—అ. పలవర్—పలవరు. ఉకారము అంతప్రత్యయము.

—పల్వరు. లకారముతోఁ జేరిన అకారమునకు లోపము.

—పల్గరు. వకారమునకు గకారము.

—పక్కరు. లగలకు కద్వయాదేశము.

—పెక్కరు. పకారముతోఁ జేరిన అకారమునకు ఎత్వము.

—పెక్కురు.

లు ప్రత్యయమునుచేర్చి రలలకు నరాదేశమును చేయఁగా

పెక్కండ్రు. నకార రేఫములకు నడుమ దకారాదేశము రాఁగా పెక్కండ్రు.

పెక్కు, పెక్కులు — అ. పలశబ్దమునకు ఉలు ప్రత్యయముచేర పలవులు. లకారముతోఁజేరిన అకారమునకు ఉత్వము రాఁగా, పలువులు, పల్గులు, పక్కులు, కడపటను పెక్కులు పైశబ్దము వలెవచ్చినది.

ఈశబ్దంబునందు కులు అనునది బహువచనప్రత్యయము. వైయాకరణులు ఉలు అనుభాగమును బహువచనప్రత్యయముగాఁగ్రహించుటచే, పెక్కు అనిభాషలో లేనిరూపము ఏకవచనమునకు సిద్ధించెను. కలఁకు, గవఁకు మొదలయినశబ్దములను చూడుము.

అంత — అ. అనై అను సర్వనామ విశేషణమునకు నపుంసక బహువచన ప్రత్యయమయిన అక్కారమును చేర్ప అనైయ అనునది వచ్చును. ఇది సంక్షేపముచేత అన్న అగును; దీనికి అజవములో అటువంటివి, అప్రమాణముకలిగినవి అని యర్థము. అన్న శబ్దముయొక్క రెండవనకారమునకు తాదేశమును మొదటినకారమునకు అనుస్వారాదేశమునురాఁగా అంత అయినది.

ఇంత — అ. ఇనైయ - ఇన్న, తె. ఇంత.

ఎంత — ,, ఎనైయ - ఎన్న, తె. ఎంత.

కొంత — కొన్ని శబ్దమువలన అంత ఇంత శబ్దముల సాదృశ్యముచేఁ బుట్టినది.

కొన్ని + అ = కొన్న = కొంత,

అట్టివాఁడు } — అట్టి. సర్వనామ విశేషణము. వాఁడు ప్రత్యయము. అట్టివాఁడు = అట్టివఁడు = అట్టియఁడు = అట్టిఁడు.
అట్టిఁడు }

ఇట్లు ఇట్టివాఁడు, ఇట్టిఁడు, ఇట్టివారు, ఇట్టిరు, ఎట్టివాఁడు, ఎట్టిఁడు, ఎట్టివారు, ఎట్టిరు, అట్టివారు, అట్టిరు.

అట్టిది } — అట్టి + అది = అట్టిది. అట్టి + అవి = అట్టివి.
అట్టివి }

ఇట్లు ఇట్టిది, ఎట్టిది, ఇట్టివి, ఎట్టివి.

అలవాఁడు — అ. అనైయ అనువిశేషణము అన్న అగును. దీనియందలి నకారద్వయమునకు లకారాదేశంబు రాఁగా అల అని వచ్చును. దానికి వాఁడుప్రత్యయము చేరగా అలవాఁడు.

అలది — అల + అది.

అలవారు — అల + వారు. ఎల్ల పదమును చూడుఁ.

తాను — ప్రా. క. తామ్ శబ్దము ఏకవచన బహువచనములకు సామాన్యము. ఉప్రత్యయమును మకారమునకు నకారాదేశమునురాఁగా, తాను అని సిద్ధించినది. నేను, నేము చూడుము.

తాము — ఉప్రత్యయము మాత్రము.

తమరు = తాము + అరు. = తాముదు, ఆకారమునకు హ్రస్వము.
తారు = తమరు.

తన్నుఁ } ద్వితీయాప్రత్యమునకును షష్ఠీ ప్రత్యయమయిన అకారమునకును మునుపు తాను తాము శబ్దముల ఆకారమునకు హ్రస్వాదేశము.
తమ్ముఁ }

తన =తాను + అ.

తమ=తాము + అ.

ఎల్లవారు
ఎల్లరు
ఎల్ల

అ. అనైవర్ (తె. అందఱు) అనుపదములో ప్రాతిపదికమయిన అనై అనుపదము అన్న, అల్ల, ఎల్ల అని వికృతమయి సమస్తము అనే అర్థములో నుపయోగింపఁబడుచున్నది. దానికి వారు ప్రత్యయము చేరఁగా ఎల్లవారు వచ్చుచున్నది.

అ. ఎల్లార్. ఎల్లరు శబ్దమునందు అరుప్రత్యయము చేర్పఁబడుచున్నది.

191. విభక్తిరూపములు.

వాఁడు	వారు	వారలు	వాండ్రు	ప్ర.
వానికి	వారికి	వారలకు	వాండ్రకు	ద్వి.
వాని	వారి	వారల	వాండ్ర	విభ. ప్రా
వీఁడు	వీరు	వీరలు	వీండ్రు	ప్ర.
వీనికి	వీరికి	వీరలకు	వీండ్రకు	ద్వి.
వీని	వీరి	వీరల	వీండ్ర	విభ. ప్రా
ఎవఁడు	ఎవరు		ఎవండ్రు	ప్ర.
ఏఁడు	ఏరు			
వేఁడు	వేరు	ఎవఁడుయొక్క వర్ణవ్యత్యయరూపములు.		
ఏవాఁడు	ఏవారు	ఎవారలు	ఏవాండ్రు.	
ఎవ్వాఁడు	ఎవ్వారు	ఎవ్వారలు	ఎవ్వాండ్రు.	
ఎవ్వఁడు	ఎవ్వరు	ఎవ్వండ్రు.		
ఏని	ఏరి.			
ఎవని	ఎవరి.			
వేని	వేరి.			
ఏవాని	ఏవారి	ఏవారల	ఏవాండ్ర	విభ. ప్రా

ఎవ్వాని ఎవ్వారి ఎవ్వారల ఎవ్వాండ్ర.
ఎవని ఎవరి ఎవ్వాండ్ర.

ఇట్లే ఇతర విభక్తులను ఊహించుకొనవలయు.

అది, స్త్రీలింగము.

దీనికి ఏకవచన రూపములు. ఒకతె (ఒరు + అది = ఒర్వది=ఒక్కతె) అను శబ్దమునుండి, ఒకతెని, ఒకతెయొక్క, ఒకతెచేతన్ మొదలయిన రూపములు వచ్చునట్లు అదిని, అదియొక్క అనిరూపములు రావలెను. అట్లురాక అరవ నపుంసకలింగమయిన అదు శబ్దమునుండివచ్చిన అది అనుదానికి వచ్చునట్లు దాని, దానికిన్, దానిచేత, దానియొక్క అని రూపములువచ్చును. ౧౬౯-వ విధిని చూడుము.

అది అవి
అద్ది అవ్వి
ఆయది ఆయవి } ప్ర.
ది అయ్యవి

దానికిన్,
ఆదానికిన్, } వానికిన్ ద్వి.
అద్దానికిన్

దాని
ఆదాని } వాని. విభక్తి ప్రా.
అద్దాని

ఇది శబ్దము.

ఇది ఇవి
ఇద్ది ఇవ్వి
ఈయది ఈయవి } ప్ర.
ఇయ్యది ఇయ్యవి

దీనికిన్, ఇద్దానికిన్, ఈదానికిన్ వీనికిన్ ద్వి.

దీని ఇద్దాని ఈదాని	వీని	విభ. ప్రా.

దీనన్ సప్తమీవిభక్తి ప్రత్యయము అన్

ఏది శబ్దము.

ఏది, ఎది, ఎద్ది ఏయది, ఎయ్యది	ఏవి, ఎవి, ఎవ్వి ఏయవి, ఎయ్యవి	ప్ర.
దేనిన్, ఏదానిన్, ఎద్దానిన్	వేనిన్ ఏవానిన్ ఎవ్వానిన్	ద్వి.
దేని ఏదాని ఎద్దాని	వేని ఏవాని ఎవ్వాని	విభ. ప్రా.

ఏదానన్, ఎద్దానన్ సప్తమీప్రత్యయము అన్.

నీవు శబ్దము.

ప్ర.	నీవు	మీరు, ఈరు.
	ఈవు	మీరలు, ఈరలు.
ద్వి.	నిన్నున్	మిమ్మున్.
	నినున్	మిమున్.
	నీ	మీ. విభ. ప్రా.

నకారద్వయములోను మకారద్వయములోను ఒకటికి లోపము.

నీ.	మీ. సమస్తషష్ఠి.

నేను శబ్దము.

ప్ర.	నేను	మేము.
	ఏను	ఏము.
		నేము, మనము.
ద్వి.	నన్నున్	మమ్మున్.
	ననున్	మమున్.
	నా	మా, మన.

అన్ని శబ్దము.

దీని విభక్తిప్రాతిపదికమునకువచ్చు ప్రత్యయములు ఇన్, ఇ. ఇన్ప్రత్యయ నకారమునకు ద్విత్వము. రెండవనకారమునకు టత్వమును మునుపటి నకారమునకు బిందాగమమును అగును. ఈబిందువునకు పాక్షికముగ లోపము.

అన్ని + ఇన్ + ఇ = అన్నిన్ని.
= అన్నింటి.
= అన్నిటి. బిందువునకు పాక్షిక లోపము.
అన్నింటిన్.
అన్నిటిన్.
అన్నింటన్.
అన్నిటన్.

ఇట్లు, ఇన్ని - ఇన్నింటి
ఇన్నిటి.
ఎన్ని - ఎన్నింటి
ఎన్నిటి.
కొన్ని - కొన్నింటి
కొన్నిటి. మొదలగునవి.

అంత - అంతన్ - అంతకు - అంతలోన్.
ఇంత - ఇంతన్ - ఇంతకు - ఇంతలోన్.
ఎంత - ఎంతన్ - ఎంతకు - ఎంతలోన్.
కొంత - కొతన్ - కొంతకు - కొంతలోన్.

తాను శబ్దము.

తాను - తాము. తమరు. తారు.
తాన్నున్ - తమ్మున్.
తనున్ - తమున్.
తన - తమ.

సంఖ్యానామప్రకరణము.

—:౦:—

192. ఒండు = అ. ఒన్ఱు, క. ఒందు. ఒందుయొక్క దకారము నకు డత్వము.

ఒకటి = ఒరువది - ఒరు - ఒకటి. అది నపుంసకప్రత్యయము.

= ఒర్వది. ఉల్లోపము.

= ఒక్కటి. రేఫవకారములకు కద్వయము. దకారమునకు టత్వము.

రెండు = అ. ఇరండు. వర్ణవ్యత్యయవిధిచేత ఇకారము రేఫమునకు పరముగావచ్చి ఎకారమయ్యె.

మూఁడు = అ. మూన్ఱు. ఱకారమునకు డత్వము. నకారమునకు ఖండబిందువు.

నాల్గు = అ. నాన్గు. దీనియందలి గకారమునకుపూర్వమయిన లకారము సహజము. అఱవమునందు మాత్రము దానికి నత్వము.

ఐదు / అయిదు = అ. ఐంధు. అనుస్వారమునకు లోపము. అనుస్వారస్థానములో నర్ధానుస్వార ముండవలసినది విడుపఁబడినది. ఐకారమునకు అయి ఆదేశము.

ఆఱు = అ. ఆఱు.

ఏడు = అ. ఏఱు. ఱకారమునకు డత్వము.

ఎనిమిది = అ. ఎణ్బదు. కడపటి ఉకారమునకు ఇకారాదేశము. దానినిబట్టి వర్ణసమీకరణవిధిచే అకారమున కిత్వము, ణకారమునకు నాదేశము, బకారమునకు మాదేశము,

నకారమునకు వెనుక ఇకారాగమము. ఎనుబది యనునర్థము కలిగిన యెనిమిదియను పదమునకు ఏడునొకటియను నర్థము ప్రయోగముచేత సిద్ధించెను.

తొమ్మిది = అ. తొన్బదు. ఒన్బదు యొక్క మూలరూపము. తొల్ అనఁగా పూర్వము. పదు పది. పదికి పూర్వమయినది.

పది = అ. పత్తు.

పదునొకటి = అ. పదినొన్ఱు. పత్తుశబ్దమునకు సరియయిన పదుశబ్దమునకు ఇక్ ప్రత్యయము వెనుక, తోడ అను నర్థమునందువచ్చినది. 'పదిసంఖ్యకుపైన నొకటి' అని యర్థము. ఇక్ప్రత్యయముయొక్క ఇకారమునకు లోపము. ఒన్ఱుస్థానములో నొకటి.

పంద్రెండు = అ. పన్నిరండు=పన్రెండు. అ. ఇరెండుకు బదులు తె. రెండు. పన్ + డ్ + రెండు. నకార రేఫములకు నడుమ డకారము. నకారమునకు బింద్వాదేశము. 47-వ విధిని జూడుము.

పదుమూఁడు = పది+మూఁడు. వర్ణసమీకరణవిధిచేత దకారముతోఁజేరిన ఇకారమునకు ఉత్వము.

పదునాల్గు = పది+నాల్గు. ఉత్వము పైఁజెప్పినట్లు. పన్రెండు మొదలయినవానిలో ఇక్ ప్రత్యయము లోపించినది.

పదునేను = అ. పదినైందు. పదిన్ + ఏను = పదినేను. ఉత్వము పైఁజెప్పినట్లు.

పదునాఱు = అ. పదినాఱు. ఇత్తునకుత్వము.

పదునేడు = అ. పదినేఱు.

పదునెనిమిది = అ. పదినెట్టు. ఎట్టుస్థానములో నెనిమిది.

పందొమ్మిది = పది + తొమ్మిది = పన్ తొమ్మిది = పందొమ్మిది. పదియొక్క ఇకారమునకు నత్వము. నకార మునకు పరమైన తకారమునకు దత్వము. నకారమునకు బింద్వాదేశము.

ఇరువది = ఇరు పది. అ. ఇరందునకు సమాసమునందు ఇరు అని రూపము. పకారమునకు వత్వము.

ఇరువదియొకటి = ఇరువది + ఒకటి.

ముప్పది = మూడుపది. సమాసమునందు మూఁడునకు అంత్యవర్ణలోపము రాఁగా మూ అని రూపము. మూ + పది = ముప్పది. ఊకారమునకు హ్రస్వము. పకారమునకు ద్విత్వము.

నలువది = నాల్గుపది. నాల్గుకు సమాసమునందు అంత్యవర్ణలోపము. ఆకారమునకు హ్రస్వము. పకారమునకు వత్వము.

ఏఁబది = ఐందుపది. ఐందుయొక్క అంత్యదుకారమునకు లోపమును, ఐకారమునకు ఏకారాదేశమును, పకారమునకు బత్వమును, అనుస్వారమునకు ఖండమును రాఁగా ఏఁబది.

అఱువది = ఆఱు పది. ఆఱుయొక్క ఆకారమునకు హ్రస్వము. పకారంబునకు వకారంబు.

డెబ్బది = ఏడుపది. వర్ణవ్యత్యయముచేత ఏకారము డకారమునకు వెనుకవచ్చి ఉకారమునకు

ఆదేశముకాఁగా డేబది అని వచ్చినది. ఏకారమునకు హ్రస్వమును, బకారమునకు ద్విత్వమునురాఁగా డెబ్బదియని వచ్చినది.

ఎనుబది = ఎణ్బదు. ఉత్తునకిత్వము. ణకారమునకు నాదేశము. నకారమునకును బకారమునకును నడుమ ఉకారాగమము.

తొంబది = తొన్పది. అ. తొల్పది. ఎనిమిదికి ఎనుబది సంబంధించి యున్నట్లు, తొమ్మిదికి తొంబది సంబంధించియున్నది. తొంబది అనునది తొమ్మిది పదికి వచ్చుట ప్రయోగము చేత సిద్ధించును. ఎనిమిది చూడుము.

ఇరువది మొదలయిన పదంబులయందు పదిశబ్దము గ్రామ్యమునందు చేస్తది, వస్తది, చేస్తయి, వస్తయి అని వచ్చినట్లు, పయి అని వికారమునుబొంది, పయి అనుదానికి ఐకారాదేశము వచ్చుటచేత పై అగును.

ఉ. ఇరువై, ముప్పై, నలుభై, యాభై, అఱువై, డెబ్భై, ఎనభై, తొంభై. పకారమునకు వకారమును భకారమును కొన్నిచోటుల నాదేశము.

నూఱు = అ. నూఱు.

వేయి = సం. సహస్రమ్, ప్రాత క. సాసిరం. ఈ కన్నడపదమునందు మొదటి సకారమునకు లోపమును రెండవదానికి యత్వమునురాఁగా, ఆయిరం. దీనికి అంత్యాక్షరలోపమును ఆదియందు వకారాగమమును, ఆకారమునకు ఏత్వమును రాఁగా, వేయి సిద్ధించును.

సంఖ్యేయనామప్రకరణము.

ఒక్కఁడు = అ. ఒరువన్ + ఉ = ఒరువన్ + డ్ + ఉ = ఒరువండు = ఒర్వండు = ఒక్కండు. రేఫవకారములకు కద్వయాదేశము. కకారమునకు లోపము పాక్షికము, ఒకఁడు.

ఓర్తి = అ. ఒరువన్ + ఇ = ఒరువ్ + ఇ = ఒర్వ్ + ఇ, ఓర్వి = ఓర్తి. అన్లోపము. రేఫముతోఁ జేరిన ఉత్తునకు లోపము. దానికి పూర్వమయిన ఒకారమునకు దీర్ఘము. వకారమునకు తకారము. (అ. ఒరుత్తి.)

ఒక్కతె, ఒక్కతి = ఒరువది,
= ఒర్వది,
= ఒక్కది, రేఫవకారములకు కద్వయము.
= ఒక్కతి, దకారమునకు తత్వము.
= ఒక్కతె. ఇత్తునకు ఎత్వము.

ఒక్కటి = ఒక్కదియందు దకారమునకు టత్వము.

ఇద్దఱు, ఇరువురు, ఇరుగురు = ఇరువరు = ఇరువురు. వర్ణసమీకరణవిధిచే తవకారముతోఁ జేరిన అత్తునకు ఉత్వము. వకారమునకు పాక్షిక గత్వము. రేఫముతోఁ జేరిన ఉకారమునకు లోపము.
= ఇరుగురు.
= ఇరువరు : ఇర్వరు : ఇవ్వరు

రేఫలోపము వకా
రద్విత్వము.

ఇద్దరు = ఇరువరు = ఇర్వరు వకారమునకు దా
= ఇవ్వరు = ఇద్దరు. దేశము.

మూగురు, ముగ్గురు, మూవురు, ముప్పురు = మూ + వరు = మూవరు = మూవురు. వకారముతోఁజేరిన అకారమునకు ఉత్వము. మూగురు; వకారమునకుగత్వము; ముప్వురు, ముగ్గురు; ఊకారమునకుహ్రాస్వము. దానికి వెనుకనుండు గవలకు పాక్షికద్విత్వము.

నలువురు, నలుగురు = నాలు + వరు = నలువరు. ఆకారమునకు హ్రాస్వము.
= నలుగురు. వకారముతోఁజేరిన అకారమునకు ఉత్వము.

అయిదుగురు, ఆఱుగురు, ఏడుగురు — పైఁజెప్పినట్లు.

తొమ్మండ్రు = తొంబది + వురు.
= తొంబన్ + రు; పదియొక్క ఇకారమునకు లోపము. దకారమునకు నాదేశము. వు లోపము.
= తొంబన్ + డ్ + రు. నరలకునడుమ డకారాగమము.
= తొంబండ్రు.

పదుగురు, పదువురు, పదురు = పది + వరు = పదువురు. అంత్యేకారమునుబట్టి వర్ణసమీకరణవిధిచే ఉకారమునకు పూర్వమయిన అకారేకారములకు ఉత్వము.

= పదుగురు; వకారమునకు గత్వము

= పదువురు = పదురు. వులోపము.

ఇరువండ్రు = ఇరు + పది + వరు = ఇరుపదువురు = ఇరువవరు = ఇరువనురు = ఇరువన్ద్రు. పది యికారమునకు ఉత్వము, పులోపము ఉలోపము. వకారమునకు నకారాదేశము నకారరేఫములకు నడుమ దకారాగమము

ఇట్లే

ముప్పండ్రు = మూడు + పది + వరు

నలువండ్రు = నలు + పది + వరు.

ఏఁబండ్రు = ఏను + పది + వరు.

అఱువండ్రు = ఆఱు + పది + వరు

డెబ్బండ్రు = ఏడు + పది + వరు.

ఎనుబండ్రు = ఎను + పది + వరు

తొమ్మండ్రు = తొంక + పది + వరు.

నూఱుగురు = నూఱు + వరు.

వేగురు = వేయి + వరు. యికారమునకు లోపము

ఇట్లు ఇతరశబ్దంబులకు వ్యుత్పత్తులు ఊహ్యంబులు.